https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ✍ ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 217 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 24
తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | మంగళవారం, ఏప్రిల్ 14, 2026

### ఓటు కోసం బయోమెట్రిక్ విధానం..

**కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు**

ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని పిటిషన్

ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకారం




02

# 'అమీన్పూర్'లో అక్రమార్కులదే హవా..!

## 'హైడ్రా' ఆదేశాలు బేఖాతార్..

- ఆక్రమణలపై 'శాఖ'ల నిర్లక్ష్యం
- 'అధికారుల' నోరు మూయిస్తున్న 'అవినీతి'
- గల్లంతవుతున్న సర్కారు భూములు..
- 'రియూల్టర్ల' చెరలో 'అసైన్ భూములు'..
- తెరవెనుక 'నాయకుల' జగన్నాటకం..
- 'హైడ్రా' ఆదేశాలకు చెదలు
- దేనికి వెరవని 'బిల్డర్లు'..





అమీన్పూర్ ప్రతినిధి, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ): కోట్ల విలువ చేసే ప్రభుత్వ, అసైన్డ్ భూములు పుష్కలంగా కలిగిన అమీన్పూర్ లో బిల్డర్ల అవతారం ఎత్తిన రాజకీయ నాయకుల ఆక్రమణలకు, అక్రమ నిర్మాణాలకు అడ్డూ, అదుపు లేకుండా పోతుంది. ఇక రెవెన్యూ, గ్రేటర్ బల్దియా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో ఇక సదరు నాయకులు కన్నేసిన భూములను దర్జాగా కబ్జాలకు పాల్పడుతూ మిగతా 2లో..

### 'మీ స్వరం శాశ్వతం'..

**ఆశా భోంస్లేకు సైకత శిల్పంతో శ్రద్ధాంజలి**

ఒడిశా పూరీ తీరంలో రూపొందించిన సుదర్శన్ పట్నాయక్

ఆశా జీ చిత్రంతో పాటు గ్రామఫోన్ రికార్డు ఆకృతి

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న శిల్పం ఫోటోలు



ఒడిశా, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ): ప్రముఖ గాయని ఆశా భోంస్లే మృతికి దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు నివాళు లర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా పేరొందిన మిగతా 2లో..

### మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్



**ఇందులో బీజేపీ రాజకీయ కుట్ర దాగి ఉంది**

పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ

జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు

ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి.. ఇప్పుడీ హడావిడి ఎందుకు?

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి

మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

02

### అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

**వికలాంగులకు ట్రై సైకిళ్లు**

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

ఫోన్‌ల కొనుగోళ్లలో అక్రమాలు లేవన్న తుమ్మల

02




### పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

**ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు**

ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన



వాషింగ్టన్, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ): అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం మిగతా 2లో..



### యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

**బస్సు, ట్రక్కు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి**

లక్నో, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ): ఉత్తరప్రదేశ్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హాపూర్ ప్రాంతంలో బస్సు, ట్రక్కు ఢీకొన్న ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పెళ్లి వేడుక నుంచి తిరిగి వస్తున్న ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ముందున్న ట్రక్కును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. ఘటన సమాచారం అందిన వెంటనే అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఎస్పీ మిగతా 2లో..

### వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

**15నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ**

తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ): రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం మిగతా 2లో..

## భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి



**చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి**

ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన

70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్

పాతసర్వే పద్ధతులకు స్వస్తి- రోవర్లతో సర్వే

ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ): ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత మిగతా 2లో..

### మరోమారు ఎదురు కాల్పులు

**మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి**

అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్



రాయ్‌పూర్, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ): ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను మిగతా 2లో..


### వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే

**మినరల్ రంగంలో ఆత్మనిర్భరత భారత్‌పై ప్రత్యేక దృష్టి**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ): ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఐసీసీలో మిగతా 2లో..



# 'అమీన్పూర్'లో అక్రమార్కులదే హవా..!

(మొదటిపేజీ తరువాయి)
అనుమతులకు విరుద్ధంగా విచ్చలవిడి నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా అమీన్పూర్ ప్రాంతం మారింది అనడంలో సందేహమే లేదు. చెరువులు, కుంటల ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో దర్జాగా నిర్మాణాలు సాగిస్తుంటే సదరు అధికారులు స్పందించకపోవడం లో మర్మమేమిటి..? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఇప్పటికే కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు అన్యక్రాంతమైనా ప్రశ్నించే వారిని పట్టించుకోకుండా అక్రమార్కులకు సద్ది కట్టడం ఇక్కడి అధికారులకు నిత్య కృత్యమైంది.



**అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ అమీన్పూర్**

నిర్మాణరంగ నిబంధనలను తుంగలో తొక్కి అమీన్పూర్ లో దర్జాగా అక్రమ నిర్మాణాల జోరు ఏదేచ్ఛగా సాగుతుంది. అమీన్పూర్ గ్రేటర్ బల్దియా పట్టణ ప్రాణాలిక అధికారులు మౌనం వహించడం వెనక బడా నాయకుల హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు సాగించే బిల్డర్లు సైతం అధికారులకు అంతస్తుకు ఇంత అంటూ పెద్ద ఎత్తున ముడుపులు ముట్ట చెబుతున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఇక అధికారులు మౌనంగా ఉండడంతో నిర్మాణదారులు నిబంధనలను గాలికి వదిలేసి సెట్ బ్యాక్ సైతం వదలకుండా నిర్మాణాలు సాగిస్తున్నారు. అంతేకాకుండా ఐదు, ఆరు అంతస్తుల నిర్మాణాలకు సేఫ్టీ నిబంధనలను అస్సలు పట్టించుకోవడం లేదు. ఈమధ్య నగరంలో అగ్ని ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి అందుకు ఆయా నిర్మాణాల్లో నిర్మాణ రంగ నిబంధనలను కనీసం పాటించకపోవడం. కొన్ని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం సైతం అక్రమ నిర్మాణాలనీ తేలితే కూల్చివేతలు తప్పవు అంటూ హెచ్చరికలు జారీ చేసినా నిర్మాణదారులు మాత్రం నిర్మాణ రంగ నిబంధనలను నిర్మాణాల్లో కనీస నిబంధనలు పాటించకపోవడం ఆశ్చర్యం వ్యక్తం చేస్తుంది. ఇకనైనా అమీన్పూర్ గ్రేటర్ బల్దియా అధికారులు, పట్టణ ప్రణాళిక అధికారులు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.





**"హైడ్రా"ఆదేశాలు బేఖతార్**

అక్రమ నిర్మాణాలపై 'హైడ్రా'లో ఫిర్యాదు నమోదు కావడంతో అమీన్పూర్ ప్రాంతాన్ని హైడ్రా అధికారులు సందర్శించి అక్రమ నిర్మాణాలను సైతం కూల్చివేశారు. ఈ సందర్భంలో రంగనాథ్ అమీన్పూర్ గ్రేటర్ బల్దియా, పట్టణ ప్రణాళిక అధికారులను, రెవెన్యూ అధికారులను సైతం అక్రమ నిర్మాణాలపై నిలదీసిన విషయం పాఠకులకు విధితమే. కాగా హైడ్రా ధికారులు అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలన్న సూచనలను సైతం స్థానిక అధికారులు పట్టించుకోకపోవడం ఇక్కడి అవినీతికి నిదర్శనంగా తెలుస్తుంది ఇప్పటికైనా రెవెన్యూ, అమీన్పూర్ గ్రేటర్ బల్దియా అధికారులు స్పందించి కఠినంగా వ్యవహరిస్తే ప్రభుత్వ భూముల అన్యక్రాంతం, అక్రమ నిర్మా ణాల కట్టడి సాధ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

(మొదటిపేజీ తరువాయి)
కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ పక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ పక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉ ంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియను పూర్తి చేయాల్సి ఉ ంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

## వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే

(మొదటిపేజీ తరువాయి)
భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్ / స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియోపాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్స్‌ల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌ఎ÷-లోరేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని.. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

**ఫోన్‌ల కొనుగోళ్లలో అక్రమాలు లేవన్న తుమ్మల**

**ఖమ్మం, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు.

## భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

(మొదటిపేజీ తరువాయి)
అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే



చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం.

తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.

## మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

**ఇందులో బీజేపీ రాజకీయ కుట్ర దాగి ఉంది**

**పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ**

**జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు**

**ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు?**

**పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి**

**2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి**

**జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి**

**దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు**

**50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు**

**మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం**




**హైదరాబాద్, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉ ంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉ ంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు.

## ఓటు కోసం బయోమెట్రిక్ విధానం..

**కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు**

**ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని పిటిషన్**

**ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకారం**

**ప్రస్తుత ఎన్నికలకు అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టీకరణ**

**రానున్న కాలంలో జరిగే ఎన్నికల కోసం పరిశీలించాల్సి ఉందన్న సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** భారతదేశ ఓటింగ్ ప్రక్రియలో ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్ అమలు చేసేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. ఇప్పటికే కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఎన్నికలు పూర్తయ్యాయి. తమిళనాడులో ఏప్రిల్ 23న... పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న రెండు విడతల్లో ఓటింగ్ జరగనుంది. ఈ క్రమంలో ప్రస్తుత ఎన్నికలకు ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. రానున్న కాలంలో జరగబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలకు బయోమెట్రిక్ విధానం అమలు చేయడాన్ని పరిశీలించాల్సి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ అంశంపై స్పందించాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

## 'మీ స్వరం శాశ్వతం'..

(మొదటిపేజీ తరువాయి)
సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ తన కళ ద్వారా ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. ఒడిశాలోని పూరీ సముద్ర తీరంలో ఆశా జీ సైకత శిల్పాన్ని రూపొందించి, ఆమె స్మృతికి నివాళులర్పించారు.

ఈ ఇసుక శిల్పంలో ఆశా భోంస్లే చిరునవ్వు చిందిస్తున్న ముఖాన్ని సుదర్శన్ అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆమె సుదీర్ఘ సంగీత ప్రస్థానానికి గుర్తుగా శిల్పం పక్కన ఒక పాతకాలపు గ్రామఫోన్ రికార్డును కూడా ఇసుకతో రూపొందించారు. 'శ్రద్ధాంజలి – మీ స్వరం మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుంది' అనే సందేశాన్ని శిల్పంపై రాసి తన భావోద్వేగాన్ని పంచుకున్నారు.

సుదర్శన్ పట్నాయక్ ఈ శిల్పానికి సంబంధించిన ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేయగా, అవి కొద్ది సమయంలోనే వైరల్ అయ్యాయి. 'ఒక దిగ్గజానికి సరైన నివాళి' అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. పూరీ తీరానికి వస్తున్న పర్యాటకులు సైతం ఈ సైకత శిల్పాన్ని చూసి ఆశా భోంస్లేకు నివాళులర్పిస్తున్నారు.


## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

(మొదటిపేజీ తరువాయి)
ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్-ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు.

## మరోమారు ఎదురు కాల్పులు

(మొదటిపేజీ తరువాయి)
స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి. మావోయిస్టులు ఉద్యమం ప్రభావం ఈ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతోండటంతో భద్రతా సవాళ్లు నెలకొన్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన మరికొంతమంది మావోయిస్టులను పట్టుకోవడానికి డ్రోన్ సర్వైలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలు ఉ పయోగిస్తున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ మరికొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందడం, పలువురు తప్పించుకోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం



(మొదటిపేజీ తరువాయి)
జ్ఞానంజయ్ సింగ్ వివరాల ప్రకారం, ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గురైన ట్రక్కును రహదారి నుంచి తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. మృతుల కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని విషాదంలో మునిగిపోయారు. బస్సులో ప్రయాణిస్తున్న 12 మందిని గుర్తించగా, ఒక వ్యక్తి ఆచూకీ ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

ప్రజా ప్రతిభ
https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
మంగళవారం
14 ఏప్రిల్ 2026

# ఇంటర్ ఫలితాలలో 'సివి రామన్ ప్రభంజనం'

**- రాష్ట్రస్థాయి ర్యాంకుల్లో వనపర్తి సివి రామన్ ముందంజ..**

**- ఫలితం ఏదైనా ప్రాధాన్యత ముఖ్యం**











మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)

ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వనపర్తి జిల్లా కేంద్రంలోని సివి రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు సివి రామన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు మేనేజింగ్ డైరెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరానికి జరిగిన పరీక్ష ఫలితాల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని సివి రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించిన ఫలితాలు అసాధ్యం కాదు సుసాధ్యంగా చేశారని పేర్కొన్నారు. 2026 మొదటి సంవత్సరం తృతీయ సంవత్సరం ఫలితాల్లో సివి రామన్ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడమే కాక అన్ని గ్రూపుల్లో విజయకేతనం ఎగరవేసినట్లు యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు గుర్తు చేశారు. అంతేకాక ఈ ఫలితాల్లో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం లో 993 మార్కులతో వి మేఘన అత్యధిక మార్పులు సాధిస్తూ మరో పక్క 992 మార్కులతో కే అక్షయ, 992 మార్కులతో హన్సిక, తో పాటు తొమ్మిది వందల తొంబై రెండు మార్కులతో సానియా, 992 మార్కులతో ఏం స్వాతి, 991 మార్కులతో ఈ, శ్రావణి, 989 మార్కులతో శ్రీ హర్ష రెడ్డి, 98 మార్కులతో పీజీ తనుశ్రీ, తోపాటు 988 మార్కులతో కే కార్తీక్, 988 మార్కులతో హెచ్, సాగర్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో విజయం సాధించగా, రెండో సంవత్సరం బైపీసీలో 991 మార్కులతో, శ్రీ లక్ష్మీనారాయణ, 986 మార్కులతో, పి సూర్య వర్షిని, తో పాటు 979 మార్కులతో జి మధుమోహన్ రెడ్డి, 979 మార్కులతో జి, కావ్య అద్భుత ఫలితాలు సాధిస్తూ కళాశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చారని అంతేకాక సివి రామన్ కళాశాల వనపర్తి లో ఎం ఈ సి రెండో సంవత్సరం ఫలితాలలో 983 మార్కులు సాధిస్తూ వి, నందిని కళాశాలకు పేరు ప్రతిష్టలు తేవడమే కాకుండా మరో విద్యార్థి 967 మార్కులతో సి,జ్ఞానేశ్వరి విజయం సాధించినట్లు యాజమాన్యం ప్రకటించింది. అంతేకాక సీఈసీలో రెండవ సంవత్సరం ఫలితాల్లో 884 మార్కులు ఆర్, వైష్ణవి, 828 మార్కులతో రామాంజనేయులు ప్రతిభ చూపిస్తూ సివి రామన్ కళాశాల వనపర్తికి ఈ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ప్రత్యేక పేరు ప్రతిష్టలు ఉపాధ్యాయ బృందానికి అధ్యాపకులకు పేరు తీసుకు రావడం పట్ల సివి రామన్ వనపర్తి జూనియర్ కళాశాల యాజమాన్యం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల యజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ప్రతినిత్యం తరగతి గదిలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్. వీరయ్య తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎ న్ ఎ న్ . ప్రకాష్ తోపాటు సీనియర్ అధ్యాపకులు ఎస్. వెంకటరమణ, జమీర్ ఖాన్, మల్లికార్జున్, వెంకటేశ్వర రెడ్డి, లింగస్వామి, శ్రీధర్, చంద్రశేఖర్, హనుమంతరావు, మనీ వర్ధన్, మహేందర్, రమేష్, రవి, శేఖర్ గౌడ్, మహేష్ తదితర ఉపాధ్యాయులకు వనపర్తి సివి రామన్ జూనియర్ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సివి రామన్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వీరయ్యతో పాటు డైరెక్టర్స్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, ప్రిన్సిపాల్ ప్రకాష్ తో పాటు, మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో గత 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన సివి రామన్ జూనియర్ కళాశాలలో వరుసగా ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఏకైక జూనియర్ కళాశాలలో సివి రామన్ కళాశాల రాష్ట్రంలో మొట్టమొదటి కళాశాలగా పేరు ప్రతిష్టలు పొందిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. యజమాన్యం నిరంతరం విద్యార్థుల సంక్షేమం కోసం బడుగు బలహీనవర్గాల విద్యార్థుల కోసం పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం వర్గాలు లేకుండా వర్గ విభేదాలు లేకుండా విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాలగా వనపర్తి సివి రామన్ కళాశాల రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని చెప్పడంలో సందేశం లేదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందిస్తూ తక్కువ ఫీజులతో ఎక్కువ చదువు చెప్పిన ఘనత సివి రామన్ జూనియర్ కళాశాలకు దక్కిందని కళాశాల యజమాన్యం సంచలమైన విషయాన్ని బయట పెట్టారు. ఇప్పటికైనా వనపర్తి జిల్లాలో అనేక ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఏకైక కళాశాలగా సివి రామన్ జూనియర్ కళాశాల వనపర్తిలో ఉంది అన్న సంగతి గుర్తు పెట్టుకొని తమ తమ పిల్లలను 10వ తరగతి ఫలితాల తర్వాత హైదరాబాద్ ఇతర నగరాల్లో వసతులు లేని కళాశాలలో లక్షల రూపాయల ఫీజులు చెల్లించి నష్టపోకుండా బాధపడకుండా వనపర్తి లోనే నాణ్యమైన విద్య అందిస్తున్న సివి రామన్ జూనియర్ కళాశాలలో మీ విద్యార్థుల భవిష్యత్తు కోసం చేర్పించాలని యాజమాన్యం తల్లిదండ్రులతో పాటు విద్యార్థులకు గుర్తు చేస్తున్నారు. నాణ్యత నమ్మకం హాస్టల్ వసతి, ప్రత్యేక వసతులతో కూడిన అన్ని అంగులాలతో కూడిన విద్యా బోధన అందిస్తున్న వనపర్తి సివి రామన్ జూనియర్ కళాశాలలో మీ భవిష్యత్తును గుర్తుపెట్టుకుని మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కళాశాలలో తక్కువ ఫీజులతో ఎక్కువ విద్యా బోధన అందిస్తున్న కళాశాలను మీరు ఎంపిక చేసుకోవాలని ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విజ్ఞప్తి చేస్తున్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ

-మండల వ్యవసాయ అధికారి కే.రాజు





బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 13.

బయ్యారం మండలంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి కే. రాజు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా రైతులకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరపై అవగాహన కల్పించారు.రైతులు తమ పంటను మధ్యవర్తులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,మధ్యవర్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించవద్దని సూచించారు.ఈ సందర్భంగా అగ్రి-ఎంఎస్ పి పోర్టల్‌లో రైతు నమోదు ప్రక్రియపై ఒక రైతుతో ప్రత్యక్ష ప్రదర్శన చేశారు. నమోదు విధానం,అవసరమైన వివరాలు,ప్రక్రియపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. బయ్యారం సోసైటీలో నిర్వహిస్తున్న అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందితో బయోమెట్రిక్ ధృవీకరణ విధానం గురించి చర్చించారు.రైతుల బయోమెట్రిక్ వివరాలు అగ్రి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయబడతాయని,ప్రతి రైతుకు రెండు దఫాలుగా ధృవీకరణ జరుగుతుందని తెలిపారు.మొదటిది నమోదు సమయంలో,రెండవది పంట లోడ్ చేసేముందు నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.ఇప్పటి వరకు బయ్యారం మండలంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో మొత్తం 10,451 క్వింటాళ్లు 150 మంది రైతులకు సంబందించిన మొక్కజొన్న కొనుగోళ్లు జరిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ విస్తరణ అధికారులు సోసైటీ సీఈఓ,కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కాచనపల్లిలో మొక్కజొన్న పంట నష్టంపై వ్యవసాయ అధికారుల పరిశీలన





బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 13.

బయ్యారం మండలం కాచనపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటనపై మండల వ్యవసాయ అధికారి కే. రాజు ఆధ్వర్యంలో అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ యాల రేవతి, వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల్,గ్రామ రైతులు పాల్గొన్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు,అగ్ని ప్రమాదం వల్ల సుమారు 6 ఎకరాల మేరకు మొక్కజొన్న పంట నష్టపోయినట్లు గుర్తించారు.ఈ ప్రమాదంలో పాయం శేఖర్,ముడిగ వజ్జయ్య,భూతం వెంకన్న,పాయం సారయ్య,కిన్నెర ఆదెమ్మ,వేప శ్రీను లకు చెందిన మొక్కజొన్న పంట దగ్ధమయ్యాయి.ఈ సందర్భంగా నష్టపోయిన రైతులను పరామర్శించి,వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుండి అందుబాటులో ఉన్న పరిహారం,ఇతర సహాయక చర్యలపై వారికి అవగాహన కల్పించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని రైతులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వ్యవసాయ శాఖ రైతులకు ఇలాంటి ప్రమాదాల నివారణ కోసం విద్యుత్ లైన్ల సమీపంలో జాగ్రత్తలు పాటించాలని సూచించింది.

## సింగారంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంపై అవగాహన



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 13.

బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రమాదాల నివారణకు గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, బయ్యారం మండల సిఐ,ఎస్ఐ ఆదేశానుసారం గ్రామ సర్పంచ్,గ్రామ పోలీస్,స్పెషల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొనగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి వివరిస్తూ ప్రజల తమ ప్రాణాల భద్రతకు,మన కుటుంబాల భవిష్యత్తు గురించి వాహనదారులు హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించకుండా జాగ్రత్తగా గమ్యం చేరాలని సూచించారు.గ్రామంలో రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుంచు మమతా సాయికిరణ్,వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్, చెరుకుపల్లి మనీషా,బాధవత్ లల్యా నాయక్,గుగులోత్ అనూష,బానోత్ సరితా,సపవత్ అనిత,గంగావత్ పద్మ,చుంచు సుగుణ,సపవత్ గోపి,చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి, గుగులోత్ మహేష్,గుగులోత్ రెడ్యా,గుగులోత్ స్వరూపరాణి,చుంచు బాలరాజు,సంతోష్,బాబురావు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో

# భాగంగా చేపట్టే ప్రతీ కార్యక్రమన్ని విజయవంతం చెయ్యాలి

**ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలి,**

**జిల్లాలో (టిబి) నివారణ కోసం ప్రత్యేక కార్యచరణ అమలు.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

మహబూబాబాద్ ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కింద ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు నిర్వహించనున్న కార్యక్రమాల అమలుకు సంబంధించి జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించగా,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయవ్యాధి (టీబీ) కేసులను గుర్తించడం, వారికి తక్షణ చికిత్స అందించడం, అలాగే డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల నివారణ నియంత్రణకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు తెలియజేయాలని, ఆరోగ్య శానిటేషన్ కమిటీ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ నెల 23 నుండి ఎడ్యుకేషనల కేంద్రాలు వేసవి సెలవుల దృష్ట్యా ఆ కేంద్రాల లోని వాటర్ ట్యాంక్ లను ఖాళీ చేసి కడిగి ఎండ పెట్టాలని సూచించారు.అలాగే వేసవి తీవ్రత దృష్ట్యా హీట్ స్ట్రోక్ కేసులను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని,మహబూబాబాద్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జిల్లా హాస్పిటల్)లో ప్రత్యేక హీట్ స్ట్రోక్ వార్డులను ఏర్పాటు చేసి అవసరమైన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.జిల్లాలో ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామ పంచాయతీ, వార్డుల వారిగా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఐకెపి, సిబ్బంది అన్ని వర్గాల వారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, రోడ్డు భద్రత, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ నివారణ, హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై నిర్వహించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు,నూతనంగా గ్రామ స్థాయిలో హెల్త్ శానిటేషన్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని, దోమల నివారణ నిల్వ ఉన్న నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని,ఫ్లెక్సీలు, పోస్టర్స్ కరపత్రాలు ముద్రించి పట్టణాలు, గ్రామాలలో ఏర్పాటు చేయాలన్నారు,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టే ప్రతీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను ప్రజలకు ముందస్తు సమాచారం అందించి కార్యక్రమాల విజయవంతానికి చర్యలు తీసుకోవాలని సూచించారు,వైద్య సమస్యలు అధికంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఆర్డీఓలు కృష్ణవేణి, గణేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్, సీఈఓ పురుషోత్తం, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, డిప్యూటీ డెమో ప్రసాద్, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికుల దీక్ష 19వ రోజుకు..

- ఎండలో ఎగిసిపడుతున్న ఆగ్రహం
- రోజురోజుకు పెరుగుతున్న మద్దతు... దీక్ష శిబిరం వద్దకు బీఆర్ఎస్ నేతలు
- యాజమాన్యం వెంటనే చర్చలు జరపాలి.. లేదంటే సమ్మె తప్పదని హెచ్చరిక




సారపాక, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో ఐటీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష 19వ రోజుకు చేరుకుంది. మండుతున్న ఎండను తట్టుకుని కార్మికులు తమ హక్కుల సాధన కోసం నిరంతరం దీక్ష కొనసాగిస్తుండగా, వారికి వివిధ వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, బీఆర్ఎస్ స్టేట్ యూత్ నాయకులు పురుషోత్తం యాదవ్, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు.




### న్యాయమైన డిమాండ్లపై స్పందించాలి

కార్మికులు 19 రోజులుగా ఎండలో నిరాహార దీక్షలు చేస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడం సరికాదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవేనని, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### చర్చలు లేకపోతే సమ్మె..

కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీతో యాజమాన్యం తక్షణమే చర్చలు జరపాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ కార్మికులతో కలిసి సమ్మెకు దిగుతుందని స్పష్టం చేశారు.

నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ

అనంతరం సోమవారం దీక్షలో పాల్గొన్న కార్మికులకు నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఆకినీ సర్వేశ్వరరావు, సభ్యులు మర్రి వెంకట్ రెడ్డి, సారపాక టౌన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, బీఆర్టీయూ నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గోపాల్, సాయి తదితరులు, బీఆర్ఎస్ మండల నాయకులు, ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

### ముఖ్యాంశం:

19 రోజులుగా కొనసాగుతున్న ఈ దీక్షతో కార్మిక ఉద్యమం కీలక దశకు చేరుకుంది. యాజమాన్యం స్పందనపై ఇప్పుడు పరిస్థితి ఆధారపడి ఉంది.

# గ్రామాల్లో రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

హరిపిరాల సర్పంచ్ చెంచర్ల స్వాతి గ్రామ పంచాయతీ పరిధిలో ఘనంగా 'విలేజ్ రోడ్ సేఫ్టీ' అవగాహన కార్యక్రమం

ప్రజా పాలనలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో 'విలేజ్ రోడ్ సేఫ్టీ' (గ్రామ రహదారి భద్రత) కార్యక్రమాన్ని నిర్వహించారు

ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ చెంచర్ల స్వాతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు



తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ):

ఈ సందర్భంగా సర్పంచ్ చెంచర్ల స్వాతి, హరిపిరాల మాజీ ఉపసర్పంచ్ చెంచర్ల రాజు మాట్లాడుతూ... రహదారి నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలమని పేర్కొన్నారు. వారు ప్రధానంగా ఈ క్రింది అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, ఇది ప్రమాద సమయంలో రక్షణ కవచంలా పనిచేస్తుందని కోరారు. మైనర్ డ్రైవింగ్ నివారణ 18 సంవత్సరాలు నిండని పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను ఇవ్వకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి



వాహనం నడపరాదు మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల డ్రైవర్ తో పాటు ఎదుటివారి ప్రాణాలకు కూడా ముప్పు ఉంటుందని హెచ్చరించారు. వేసవిలో జాగ్రత్తలు ఎండాకాలంలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 108 లేదా 112 అత్యవసర నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూన వెంకన్న, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి (పీసీ), ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, ఆటో యూనియన్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు
## భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్





జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ న్యూస్:

రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య, శాఖల అధికారులతో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, అధిక వేగాన్ని నియంత్రించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం వంటి చర్యలు ప్రమాదాల తగ్గింపుకు కీలకమని తెలిపారు. ముఖ్యంగా యువత రహదారి నియమాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మైనర్లుకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారులపై సైనేజీలు ఏర్పాటు చేయడం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించాలని తెలిపారు..ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి వారం రోజుల పాటు నిర్వహించనున్న అరైవ్-అలైవ్ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రహదారి ప్రమాదం సంభవించినప్పుడు బాధితులను గంటలోపు ఆసుపత్రికి తరలించడం అత్యంత ముఖ్యమని, అలా సహాయం చేసిన వారికి "రహావీర్ అవార్డు"తో పాటు రూ. 25,000 నగదు ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన రహదారి భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఎస్పీ నరేష్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్టిఓ సంధాని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి వ్యాఖ్యలు
# రాజకీయ పతనానికి నిదర్శనం
### టీడీపీ నేత ప్రేమ్ చంద్ వ్యాస్ తీవ్ర ఆగ్రహం.

మహబూబాబాద్ ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)



మహబూబాబాద్ టిడిపి నాయకులు (ప్రేమ్ చంద్ వ్యాస్ తాటిపర్తి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, అవి రాజకీయ విలువలు, సంస్కృతి పూర్తిగా కోల్పోయిన వ్యక్తి మాట్లాడే మాటలని మండిపడ్డారు. ఒకప్పుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాజకీయంగా ఎదిగి, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన అవకాశాలతో ప్రజల్లో గుర్తింపు పొందిన జీవన్ రెడ్డి, ఈరోజు అదే నాయకుడిపై విమర్శలు చేయడం కృతఘ్నతకు పరాకాష్ట అని తీవ్రంగా విమర్శించారు. రాజకీయంగా ఎదిగిన వేదికను తక్కువ చేసి మాట్లాడడం, తన గురువులను అవమానించడం, వ్యక్తిత్వ దౌర్భాగ్యానికి నిదర్శనం అని ప్రేమ్ చంద్ వ్యాస్ ఘాటుగా వ్యాఖ్యానించారు. పార్టీలు మారడం మీ స్వేచ్ఛ కావొచ్చు, కానీ మీ మూలాలను అవమానించడం మీ హక్కు కాదని స్పష్టం చేశారు. తాత్కాలిక రాజకీయ లాభాల కోసం దేశవ్యాప్తంగా అభివృద్ధి, పరిపాలనలో ముద్ర వేసిన నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడం కేవలం చౌకబారు రాజకీయాలకే పరిమితమని అన్నారు. విమర్శలు చేయాలంటే ముందుగా మీ స్వపార్టీ నాయకుడు అనుముల రేవంత్ రెడ్డి పరిపాలనలో ఉన్న లోపాలపై మాట్లాడే ధైర్యం చూపాలని సవాల్ విసిరారు. ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ నీతి, నైతికతలకు విరుద్ధమని అన్నారు. చంద్రబాబు నాయుడు దేశంలో విజన్, అభివృద్ధి, పరిపాలనలో ఆదర్శ నాయకుడిగా నిలిచారని పేర్కొంటూ, అలాంటి నాయకుడిపై విమర్శలు చేసే ముందు మీ స్థాయి, మీ రాజకీయ చరిత్రను గుర్తు పెట్టుకోవాలని జీవన్ రెడ్డికి గట్టిగా హెచ్చరించారు. ఇకపై ఇలాంటి బాధ్యతారాహిత్య, అప్రజాస్వామ్య వ్యాఖ్యలు కొనసాగితే, తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు తీవ్రంగా ప్రతిస్పందిస్తారని స్పష్టం చేశారు.

# అనంతారం రోడ్ రైల్వే అండర్ పాస్‌ను వినియోగంలోకి తేవాలి

### పెరుగు కుమార్ రేశపల్లి నవీన్ డిమాండ్



మహబూబాబాద్ ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ 18వ వార్డు నుండి కొత్త బజార్ అనంతారం రోడ్డు వైపు రాకపోకలకు రవాణాకు ఇబ్బంది లేకుండా అండర్పాస్ ను వినియోగంలో తేవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ 18వ వార్డు కౌన్సిలర్ రేషపల్లి నవీన్ డిమాండ్ చేశారు. సోమవారం అండర్పాస్ ను వినియోగంలోకి తేవాలని రైల్వే అధికారులకు వినతి పత్రం అందించగా వెంటనే స్పందించిన రైల్వే అధికారులు అండర్పాస్ ను సిపిఐ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెరుగు కుమార్ రేసపల్లి నవీన్ లు అధికారరులు టెక్నీషియన్ రాధాకృష్ణ ఈ ప్రాంతం నుంచి కొత్త బజార్ పాత బజార్ రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది అన్నారు. వాహనదారులకు ద్విచక్ర వాహనదారులకు ఈ ప్రాంతం నుండే వెళ్లే విధంగా వెంటనే దీనిని అభివృద్ధి చేసి వినియోగంలోకి తేవాలన్నారు. ఈ అండర్ పాస్ ను వినియోగంలో తేవడం ద్వారా ఈ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఇబ్బందులు ఉండమన్నారు .ఈ సందర్భంగా రైల్వే అధికారులు వెంటనే ఈ అండర్ పాస్ ను వినియోగంలోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆబోతు అశోక్ మంద శంకర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం, ఐక్యత

క్రీడా పోటీలను ప్రారంభించిన,

క్రీడలు మనిషికి కేవలం శారీరక దృఢత్వాన్నే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయి

డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ .

మహబూబాబాద్ ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన మానుకోట సూపర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం టాస్ వేసి, బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ వివేక్ ప్రసంగిస్తూ, నిరంతరం ఒత్తిడితో కూడిన జీవనశైలిలో క్రీడలు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా మైదానంలో క్రీడాకారులు ప్రదర్శించే ఐక్యత సమాజానికి ఆదర్శమని కొనియాడారు. మానుకోట వంటి ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, ఇలాంటి లీగ్ పోటీల ద్వారా గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ ఈ మెగా టోర్నమెంట్ ను ఏర్పాటు చేసిన నిర్వాహక కమిటీని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, 13 వ కౌన్సిలర్ కాటా భాస్కర్, మల్లం వంశీ కృష్ణ, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గూగులోతు సూర్య ప్రకాష్ జవహర్ దేవేందర్ శివ వర్మ సంతోష్ స్థానిక క్రీడా కారులు నిర్వాహకులు భారీ సంఖ్యలో క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# 14వ వేతన ఒప్పందం జాప్యం: జేసీఎల్

# వరంగల్‌కు ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల వినతి

- 6 నెలలుగా కొనసాగుతున్న చర్చలు - పరిష్కారం శూన్యం
- కార్మికుల హక్కులు భంగం చెందుతున్నాయని ఆవేదన

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):**



బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో జరుగుతున్న 14వ వేతన ఒప్పందం జాప్యంపై ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (జేసీఎల్) వరంగల్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గౌతమికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమలో గుర్తింపు సంఘం మరియు యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి కారణంగా కార్మికుల హక్కులు తీవ్రంగా భంగం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా 14వ వేతన ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు.పరిశ్రమ ఉత్పత్తి గతంలో సంవత్సరానికి 70 వేల టన్నుల నుంచి ప్రస్తుతం 8 లక్షల టన్నులకు పెరిగినా, కార్మికుల జీవన ప్రమాణాలు మాత్రం ఏమాత్రం మెరుగుపడలేదని పేర్కొన్నారు. ఉత్పత్తి పెరుగుదల వల్ల సంస్థకు లాభాలు పెరుగుతున్నప్పటికీ, ఆ లాభాలు కార్మికులకు అందడం లేదని విమర్శించారు.గత ఎన్నికల్లో గుర్తింపు సంఘం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా ప్రతి కార్మికునికి నెలకు రూ.22,000 వేతన పెంపు, 100 శాతం అన్‌లిమిటెడ్ మెడికల్ సౌకర్యం, రూ.12 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, పరిశ్రమ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 10 గ్రాముల బంగారు నాణెం, శ్రీరామనవమి పండుగకు చెల్లింపు సెలవు, విడిఏ పాయింటుకు రూ.6 పెంపు, మ్యాన్‌పవర్ తగ్గించకుండా నియామకాలు చేపట్టడం వంటి హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని తెలిపారు.ప్రస్తుతం యాజమాన్యం నష్టాలు వస్తున్నాయనే కారణాలు చూపుతూ వేతన ఒప్పందాన్ని ఆలస్యం చేస్తోందని, ఇది కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు. అంతేకాకుండా, 18 నెలల క్రితం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌ను ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె నోటీసులు ఇచ్చి, రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారని తెలిపారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఎప్పుడైనా సమ్మెకు దిగే అవకాశముందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో సమస్యను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని తక్షణమే జోక్యం చేసుకుని వేతన ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయడంతో పాటు పారిశ్రామిక శాంతి భద్రతలను కాపాడాలని జేసీఎల్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల నాయకులు వినోద్, సలీం, పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, కూచిపూడి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో

## పాల్గొన్న సర్పంచ్ కోర్సా చంద్రలేఖ

- చలివేంద్రం ఏర్పాటు
- సీమంతాల వేడుకకు హాజరు
- ట్రాఫిక్ ఏ లీవ్ కార్యక్రమం
- ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు
- సెక్రటరీ చేకూరి రవి







**ములకలపల్లి ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):**

మండల కేంద్రంలోని బష్ షెల్టర్ కు మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తెసుకువచ్చారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ప్రారంభించిన ములకలపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ కొర్సా చంద్రలేఖ. అనంతరం మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి సూచనల మేరకు పాలకవర్గ సహకారంతో ములకలపల్లి పంచాయతీ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, అదే విధంగా ములకలపల్లి రోడ్డు విస్తరణ అనంతరం మండలం లోని నలుమూలల గ్రామాల నుండి వచ్చే ప్రజానీకానికి నిలబడటానికి కూడా చెట్లు కరువయ్యాయి. ఈ తరుణంలో సర్పంచ్ మరియు పాలకవర్గం బష్ షల్టర్ పునఃనిర్మాణం మరియు చలివేంద్రం ఏర్పాటు చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సీమంతం వేడుకకు హాజరైనారు. అనంతరం స్థానిక ఎస్ఐ మధు ప్రసాద్ ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ఏ లీవ్ కార్యక్రమం కు హాజరైనారు. ఈ కార్యక్రమాల్లో ములకలపల్లి ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, సెక్రటరీ చేకూరి రవి, సీపీఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, 14 వార్డు నెంబర్ కొండవీటి చంద్రశేఖర్, శనగపాటి రవి, పద్దం బుజ్జి, ప్రముఖులు కుంచారపు శ్రీను, పుష్పల సాయి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "అరైవ్ -- అ లైవ్"

## గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ అంకిత్







**భద్రాద్రి కొత్తగూడెం( ప్రజా ప్రతిభ ప్రతినిధి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈనెల13 నుండి 18 వరకు నిర్వహించనున్న "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని తెలిపారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో మానవ తప్పిదాలే ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొంటూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమాల ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడం లక్ష్యమని వివరించారు. హెల్మెట్ ధరించడం సీటుబెల్ట్ వినియోగం అధిక వేగంతో వాహనాలు నడపకపోవడం మద్యం సేవించి డ్రైవింగ్ చేయకుండా ఉండడం వంటి భద్రతా చర్యలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. యువత ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాల భాగంగా గ్రామసభలు అవగాహన ర్యాలీలు పాఠశాలలు కళాశాలల్లో ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు డ్రైవర్లకు శిక్షణ శిబిరాలు ప్రజలకు అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ సిబ్బంది ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌లో అర్జీల స్వీకరణ

# అర్హులకు సంక్షేమ పథకాలందించడంపై దృష్టి

## ప్రతి అర్జీకి పరిష్కారం

## గిరిజన దర్బార్‌లో అధికారుల హామీ

**భద్రాచలం, ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ)**



వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం తో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ పేర్కొన్నారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో, ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనుల నిమిత్తం అందుబాటులో లేకపోవడంతో, జనరల్ డేవిడ్ రాజ్ స్వయంగా గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనులు తమ సమస్యలను వివరించి పలు అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, భూ పట్టాల మంజూరు, వ్యక్తిగత రుణాలు, వ్యవసాయానికి విద్యుత్ మోటార్లు, గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం, సోలార్ కనెక్షన్లు, బోర్ల అనుమతులు, జీవన భృతి, పెన్షన్లు, వృత్తి శిక్షణలు, వైద్య సహాయం తదితర అంశాలు ఉన్నట్లు చెప్పారు.అదేవిధంగా, గిరిజన దర్బార్‌లో వచ్చిన అన్ని అర్జీలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, ఆన్లైన్‌లో నమోదు ప్రక్రియ చేపట్టి, విడతల వారీగా అర్హులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్, ఏడిఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, డీటీఆర్ఓ ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఎల్‌టీఆర్ డీటీ నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, గురుకులం ప్రిన్సిపాల్ పద్మావతి మరియు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రాలో విలీనమైన 5 గ్రామ

# పంచాయతీలను తెలంగాణలో కలపాలి

## - బైండ్ల సంక్షేమ సంఘం డిమాండ్

**భద్రాచలం, ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ):**



ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయబడిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కలపాలని బైండ్ల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ విషయంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతున్నట్లు సంఘం నాయకులు వెల్లడించారు.బైండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర చీఫ్ లీగల్ అడ్వైజర్, న్యాయవాది పడిసిరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఈ ఐదు గ్రామాల ప్రజలు భౌగోళికంగా, సాంస్కృతికంగా, పరిపాలనాపరంగా తెలంగాణతోనే అనుబంధం కలిగి ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ, గతంలో జరిగిన పరిపాలనా నిర్ణయాల వల్ల ఈ గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనమయ్యాయని పేర్కొన్నారు.ఈ గ్రామాల ప్రజలు ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో, గ్రామాల ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, వెంటనే తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలని ప్రభుత్వాలను కోరారు.ఈ డిమాండ్ సాధన కోసం అవసరమైతే చట్టపరమైన పోరాటం కూడా కొనసాగిస్తామని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని పడిసిరి శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. ఈ పోరాటానికి బైండ్ల సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ప్రకటించిందని తెలిపారు.స్థానిక ప్రజలు, వివిధ సంఘాలు కూడా ఈ డిమాండ్‌కు మద్దతు తెలుపుతున్నాయని, త్వరలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని నాయకులు కోరారు.

# ఆటో డ్రైవర్ కూతురుకి రాష్ట్ర స్థాయి ర్యాంకు

## మట్టిలో మాణిక్యాలు ఈ "గురుకుల"విద్యార్థినీలు.

## శాలువాలతో సత్కరించిన సర్పంచ్, ఉపసర్పంచ్.

**బూర్గంపహడ్, ఏప్రిల్, 13 (ప్రజాప్రతిభ): రిపోర్టర్ బబ్బు,రాయుడు.**

తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాల (బా=జీజ) విద్యార్దీనీలు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో వందకి వంద శాతం.. ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసి విభాగం నుండి ఎ.సంజన 1000 కి గాను 992 మార్కులు సాధించగా, బైపిసి విభాగం నుండి పి.రమ్యా 1000 కి గాను 992 మార్కులు సాధించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం నుండి ఎంపిసి విభాగంలో సవీరా 470 గాను 467 మార్కులు సాధించగా, బైపీసీ విభాగం నుండి మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ గా పని చేస్తూ,తల్లి కూలికి పోతూ తమ బిడ్డను ఉన్నత చదువు చదివించాలని స్థానిక గురుకులంలో చదివిస్తున్న క్రమంలో డి. రమ్యశ్రీ 440 మార్కులకు గాను 435 మార్కులతో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు,సాధారణ ఆటో డ్రైవర్ కూతురుకు రాష్ట్ర స్థాయి ర్యాంకు రావడంతో గ్రామంలో పలువురు వారిని అభినందిస్తున్నారు. ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరంలో 80 మంది విద్యార్థినులు గాను 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 94 శాతం సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 46 మంది విద్యార్థినిలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఎంపిసి లో 400 మార్కులకు పైగా 19 మంది విద్యార్థునిలు మార్కులు సాధించగా, బైపిసి లో 400 మార్కులకు పైగా 25 మంది విద్యార్థినిలు మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 900 కి పైగా ఆరుగురు, బైపీసీలో 900 కి పైగా 14 మంది విద్యార్థినిలు మార్కులు సాధించి ఔరా అనిపించారు. మా గురుకులంలోని విద్యార్థినిలు అందరూ మట్టిలో మాణిక్యాలే అని కళాశాల అధ్యాపక బృందం కొనియాడారు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న స్థానిక ప్రిన్సిపల్ శ్రీమతి జి.హరిత తో కలిసి విద్యార్థినులను అభినందించి, వారికి శాలువాలతో సత్కారం చేసి, మిఠాయిలు తినిపించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ను శాలువాతో కళాశాల బృందం, సర్పంచ్,ఉపసర్పంచ్ సన్మానించారు. ఇంతటి ప్రతిభగల విద్యార్థుల తల్లిదండ్రులను సైతం సత్కరించారు. విద్యార్థునీలకు అన్ని రకాలుగా మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆ ప్రజా ప్రతినిధులు తెలిపారు, వారిని సైతం కళాశాల బృందం శాలువాలతో సత్కరించారు.





# తిప్పారెడ్డిగూడెంలో ఘనంగా రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

## విశాల స్థలంలో గుడి నిర్మాణానికి ప్రజల అంగీకారం - ఆరు నెలల్లో పూర్తి లక్ష్యం

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)

మండల పరిధిలోని తిప్పారెడ్డిగూడెం గ్రామంలో ప్రజల చిరకాల కోరిక నెరవేర్చే దిశగా రామాలయ నిర్మాణానికి గ్రామ పెద్దలు కంకణబద్ధులై సోమవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో విశాలమైన స్థలంలో ఆలయ నిర్మాణానికి అంగీకారం తెలుపగా, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ముందుగా పుసులూరి రమేష్--బేబీ, పుసులూరి శ్రీనివాస్--సునీత, పుసులూరి రాకేష్--సుగుణ, పుసులూరి కృష్ణయ్య--మంగతాయి, పుసులూరి రాము--మమత, పుసులూరి మధు--



సృజన దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శంకుస్థాపన చేపట్టారు. గ్రామస్తులు "జై శ్రీరామ్" నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమాలు నిర్వహించి దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణానికి పుసులూరి రజిని జ్ఞాపకార్థం ఆమె కుమారుడు ఎన్నారై పుసులూరి సాకేష్ మూడు గుంటల భూమిని దానం చేయగా, ధ్వజస్తంభం ఏర్పాటు చేయడానికి అంగీకరించినట్లు తెలిపారు. అలాగే పుసులూరి యేసయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు 30 గజాల స్థలాన్ని కేటాయించినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులంతా సహకరిస్తే ఆరు నెలల్లో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉపేందర్, ఉప సర్పంచ్ పుసులూరి రమేష్, అచ్చ బాబు, పోట్ల వాసయ్య, అచ్చ ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ వేల్పుల వీరన్న, వేల్పుల సైదులు, ఎల్దా శోభన్ రావు, పోలె పొంగు ఉప్పలయ్య, పుసులూరి శ్రీనివాస్, సంగె పొంగు శ్రీను, వేల్పుల వెంకటేష్, పిడమర్తి రాజేష్, పేరం వెంకటేశ్వర్లు, గోకినపల్లి వెంకన్న, వేద పండితులు అర్చకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ ఆఫీసర్‌గా ఆదివాసి ఆణిముత్యం

## - కీసరి సంధ్యారాణి నియామకం
## - తండ్రి కోరిక నెరవేర్చిన కూతురు
## - హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు.

ములకలపల్లి , ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన కీసరి సంధ్యారాణి నర్సింగ్ ఆఫీసర్ గా నియమితులయ్యారు. హైదరాబాద్ లో ప్రైవేట్ ఆస్పత్రిలో ఉద్యోగం చేస్తూనే షార్ట్ టైమ్ కోచింగ్ తీసుకుని కష్టపడి చదివి 80 మార్కులు గాను 61.5 శాతం మార్కులు సాధించి డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఒ ఫ్యామిలీ వెల్ఫేర్ /డైరెక్టరేట్ ఆఫ్ మెడికేర్ ఎడ్యుకేషన్ లో నర్సింగ్ ఆఫీసర్ గా సంధ్యారాణి ఉద్యోగం సాధించారు. మండల పరిధిలోని చౌటిగూడెం కాలనీకి చెందిన కీసరి ముత్యాలు- ముత్తమ్మ దంపతుల కుమార్తె సంధ్యారాణి. ఇటీవల బిఎస్సి నర్సింగ్ డిగ్రీ పూర్తి చేశారు. ఇంటర్ చదివే సమయంలో తల్లి మరణించడం, మ్ చదివే సమయంలో తండ్రి మరణించడం జరిగింది. అయినా కూడా కుటుంబ సభ్యుల



ప్రోత్సాహంతో చదివారు. అదే విధంగా హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రిలో ఉద్యోగం చేస్తూనే కష్టపడి చదివి 2024 లో నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కావడంతో పరీక్షకు హాజరై మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. గురువారం విడుదల చేసిన జాబితాలో సంధ్యారాణి నర్సింగ్ ఆఫీసర్ గా నియమితులు కావడం జరిగింది. పట్టుదల ఉంటే సాధించలేనిది ఈ సమాజంలో ఏది లేదని సంధ్యారాణి నిరూపించారు. నర్సింగ్ ఉద్యోగం సంపాదించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఇది నా మొదటి మెట్టుగా భావిస్తున్నట్లు, ఇంకా ఉన్నత స్థాయి లక్ష్యం కోసం ప్రయత్నం చేస్తూనే ఉంటానని, తన తండ్రి కన్న కల కూడా అదే అని స్పష్టం చేశారు. కాగా నర్సింగ్ ఆఫీసర్ గా నియమితులైన సంధ్యారాణి నియామకం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం
## రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

ములకలపల్లి , ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సమస్యలను పరిష్కరించడంలో విస్మరించిందని, రైతులకు రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించాలని, సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కాలువ నీళ్ళు రైతాంగానికి సాగు నీరు అందించాలని, పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, నకిలీ పామాయిల్ మొక్కల సాగుతో తెలంగాణ రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, మండలంలో పామాయిల్ పంట సాగు విస్తరణ పెంచాలని, తెలంగాణ రైతాంగ సమస్యలు పరిష్కారానికి మహాసభలలో కార్యాచరణ తీసుకొని మరిన్ని రైతాంగ ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, నాయకులు



పోడియం వెంకటేశ్వర్లు, మలోతు రావూజ, గౌరి నాగేశ్వరరావు, నిమ్మల మధు, కుంజా రాంమూర్తి,గొగ్గల ఆదినారాయణ, గోపగాని లక్ష్మీ నరసయ్య, బైరు ప్రసాద్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్‌లు

## ప్రజల ఆశీస్సులతో గెలిచిన కౌన్సిలర్లు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలి.
## రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అశ్వారావుపేట, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్ లు అందరూ కలిసి దమ్మపేట మండలం గండగులపల్లి గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వీరి వెంట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను మంత్రికి ఎమ్మెల్యే జారే పరిచయం చేశారు. ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన కౌన్సిలర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పట్టణాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అలాగే అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వస్తుల అభివృద్ధి, మంచినీరు, రహదారులు, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వివరిస్తూ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం



అందిస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకర్ కొయ్య జోత్స్నకు ఘన సన్మానం

## గ్రామీణ విద్యార్థిని నుంచి స్టేట్ టాపర్‌గా ఎదిగిన జోత్స్న

భద్రాచలం ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ )

జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చదివిన ప్రతిభావంతురాలు కొయ్య జోత్స్నకు ఈరోజు పాఠశాలలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు అదే పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన జోత్స్న, పదవ తరగతిలో 9.5 గ్రేడ్ సాధించి ప్రతిభ కనబరిచింది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో చదువుతున్న ఆమె 997/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట మల్ల రమ ఆధ్వర్యంలో జోత్స్నను పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, జోత్స్న సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.



ఆమె భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో చదివి, నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి మెడికల్ సీటు పొందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జోత్స్న తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని ఆమెను అభినందించారు.

# ఆటో డ్రైవర్ కూతురు అద్భుత విజయం

## - జిల్లా టాపర్‌గా హర్షిణి




తిరుమలాయపాలెం/ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో పేదరికాన్ని జయించి ప్రతిభతో మెరిసిన ఆటో డ్రైవర్ కూతురు గాదరి హర్షిణి అరుదైన విజయాన్ని సాధించింది. ఆటో డ్రైవర్ గాదరి వెంకన్న, సుమలత దంపతుల ప్రథమ కుమార్తె హర్షిణి ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 995 మార్కులు సాధించి ఖమ్మం జిల్లా టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఖమ్మం నగరంలోని శ్రీ చైతన్య కాలేజీలో చదువుతున్న హర్షిణి ఆదివారం విడుదలైన ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో కూడా ముందువరుసలో నిలిచింది. తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తూ కష్టపడి చదివించిన తన కుమార్తె ఈ స్థాయికి చేరడం తనకు గర్వకారణమని వెంకన్న భావోద్వేగంగా తెలిపారు. నా కష్టం చూసి నా బిడ్డ రాత్రింబవళ్లు శ్రమించింది... ఈ ఫలితం మా కుటుంబానికి ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని ఆయన అన్నారు. ఇంకా ఉన్నత విద్యలు చదివించి మంచి భవిష్యత్తు కల్పించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. హర్షిణి సాధించిన ఈ విజయంపై కాలేజీ యాజమాన్యం, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్నేహితులు, బంధువులు అభినందనలు వెల్లువెత్తించారు. పేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని ఈ స్థాయి ఫలితాన్ని సాధించడం యువతకు ప్రేరణగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు.

# ఎండ తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

తిరుమలాయపాలెం (ప్రజా ప్రతిభ)



మండలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పాలేరు ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు. తీవ్ర ఎండల సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో తప్పనిసరిగా గొడుగు ఉపయోగించాలి. దూది తో నేయబడిన తెలుపు లేదా లేత రంగుల పలుచటి దుస్తులు ధరించడం మంచిదని తెలిపారు. బహిరంగ ప్రదేశాలకు వెళ్లే సమయంలో తలకు టోపీ లేదా రుమాలు కప్పుకోవాలని సూచించారు. శరీరంలో నీరసం రాకుండా ఉండేందుకు ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తరచుగా తీసుకోవాలని చెప్పారు. వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించి, చల్లటి నీటిలో ముంచిన గుడ్డతో శరీరాన్ని తుడవాలని సూచించారు. అలాగే బాధితులను ఫ్యాన్ క్రింద ఉంచి విశ్రాంతి ఇవ్వాలని, ఆరోగ్య పరిస్థితిలో మార్పు లేకపోతే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని కందాళ ఉపేందర్ రెడ్డి సూచించారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

తిరుమలాయపాలెం (ప్రజా ప్రతిభ)



భారతదేశ రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ నెలలో జన్మించిన మహనీయులను స్మరించుకుంటూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవా సంఘం నాయకులు కోరారు. ఏప్రిల్ 5న బాబు జగజీవన్ రామ్, ఏప్రిల్ 11న జ్యోతిబా పూలే, ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి 14 వరకు అధికారికంగా 14 రోజులపాటు ఉత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. యువతకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అలాగే అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నారమళ్ళ, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీను, మీడియా ప్రతినిధి యోనా, చింతపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షార్థులకు చల్లని ఉపశమనం10 రోజుల పాటు మజ్జిగ వితరణ విజయవంతం

భద్రాచలం, ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ):



పరీక్షల సమయంలో విద్యార్థులు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చేపట్టిన మజ్జిగ వితరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. వరుసగా 10 పరీక్షల రోజుల్లో ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సిబ్బందికి చల్లని మజ్జిగను అందించి సేవా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమాన్ని నాగ స్వామి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. ప్రతి రోజూ ఉదయం నుంచి పరీక్షలు పూర్తయ్యే వరకు కేంద్రాల వద్ద మజ్జిగ పంపిణీ కొనసాగింది. వేసవి ఎండలో దాహార్తిని తీర్చడమే కాకుండా విద్యార్థులకు తక్షణ ఉపశమనం కలిగించింది. ప్రత్యేకంగా చివరి రోజు నరసాపురం పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు పుచ్చకాయ ముక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందాన్ని కలిగించగా, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు నిర్వాహకులను అభినందించారు. నాగ స్వామి మాట్లాడుతూ, పరీక్షల సమయంలో విద్యార్థులకు తగిన సహాయం అందించడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, సేవా సంస్థ సభ్యులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట ఏప్రిల్ 13ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలంలో జరగనున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ల శంకుస్థాపన కార్యక్రమాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండలఅధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు ఈ నెల 15వ తారీఖు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క దమ్మపేట మండలం జగ్గారం, మల్లారం గ్రామాలలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో స్థల పరిశీలనతో పాటు ఏర్పాట్లను పర్యవేక్షించారుద

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట ఏప్రిల్ 13,( ప్రజా ప్రతిభ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలం జగ్గారం పంచాయతీ తాటిమల్లప్పగుంపు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన తాటి రాములు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంకా జానకీరాముడు ఆత్మ కమిటీ డైరెక్టర్ సోయం వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుద

## ఘనంగా ప్రారంభమైన జి ఆర్ ఎగ్ రిటైల్ హోల్ సేల్ షాప్

### సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభం



**తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా ప్రతిభ ):**

మండల మేజర్ పంచాయతీ కల్లూరు రోడ్డు నందు ఉన్న పంచాయతీ కాంప్లెక్స్ లో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన జి ఆర్ ఎగ్ రిటైల్ షాప్, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండలంలో ఎప్పుడూ లేని అతి తక్కువ ధరలకే కనీ విని ఎరగని రీతిలో జి ఆర్ ఎగ్ రిటైల్ షాప్ ప్రారంభించడం ఎంతో మంచిదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కన్నయ్య, పార్వతి, నరసింహారావు, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్రివే...అలీవ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో

### రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించిన... వైరా రవాణా శాఖ కార్యాలయం

### వైరా ఏ సి పి ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరణ..

### వైరా ఎం.వి.ఐ వెంకటరమణ అధికారి ఆధ్వర్యంలో...



**వైరా ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ )**

వైరా లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో కార్యక్రమంలో భాగంగా రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ భద్రతాభారోత్సవాలను వైరా ఏసీబీ కార్యాలయంలో బ్రోచర్ను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఏ సి పి మాట్లాడుతూ ప్రజలు రోడ్డు ప్రమాణాలను పాటిస్తూ తమ యొక్క కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైరా ఎంవీ వెంకటరమణ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కుర్నవల్లిలో రోడ్డు భద్రత వారోత్సవాలపై కార్యక్రమం

### బాధ్యతే భద్రతకు ప్రధాన సూత్రం..

### కార్యక్రమం పాల్గొన్న గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్.

**తల్లాడ, ఏప్రిల్ 12 ( ప్రజా ప్రతిభ)::**

రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు జరుగుతున్న సందర్భంగా తల్లాడ పోలీస్ శాఖ కుర్నవల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ అవగాహన సదసకు గ్రామ సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ హాజరై, మాట్లాడారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగిననాడే భద్రత దొరుకుతుందని.ప్రస్తుత తరుణంలో స్పీడుగా ఉన్న ఈ యుగంలో ప్రతి ఒక్కరూ పనిని త్వరగా ముగించుకోవాలన్న ఆలోచనలతో తొందరపడుతూ ప్రధమంగా మనం నిర్వహించవలసిన బాధ్యత మర్చిపోతున్నామని ఎప్పుడైతే మనం బాధ్యతను గౌరవిస్తామో భద్రతా కూడా అదే క్రమంలో దొరుకుతుందని.ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ఉపసర్పంచ్ సుహాసిని రోడ్డు భద్రత వారోత్సవాల ప్రతిజ్ఞ గ్రామ గ్రామ ప్రజలచే ప్రతిజ్ఞ చేపించడం జరిగినది, ప్రతి ఒక్కరూ బాధ్యతను గుర్తెరిగి భద్రతతో ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం పోలీస్ శాఖ వారు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు.ఈ



కార్యక్రమంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాపురెడ్డి, చారి,పోలీస్ శాఖ, వార్డ్ మెంబర్స్,ప్రజా ప్రతినిధు లు,నాయకులు,మోటార్ ఫీల్డ్ యజమానులు,వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులు, పంచాయతీ సిబ్బంది, యువకులు తదితరులు అధికంగా పాల్గొన్నారు.

# తోటి మిత్రుల కుటుంబాలకు అండగా

### ఆడపిల్లల భవిష్యత్తుకు భరోసాగా పిండిప్రోలు పూర్వ విద్యార్థులు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)**

తిరుమలాయపాలెం: చేయి చేయి కలిస్తేనే చప్పట్లు మోగుతాయి.. చినుకు చినుకు కలిస్తే వరదలవుతాయి అన్నట్లుగా పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఐక్యంగా నిలబడి సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు. తోటి విద్యార్థులు అనుకోని పరిస్థితుల్లో మృతి చెందితే వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. 2009లో మొదటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం, 2013లో రెండోసారి సమ్మేళనం నిర్వహించగా, ఆ సందర్భంగా ఒక వేదిక నిర్మించాలనే ఆలోచనతో రూ.1,50,000 వ్యయంతో వేదికను నిర్మించారు. 2019లో తోటి మిత్రుడు పెరుగు ఉపేందర్ అకాల మరణం చెందడంతో ఆయన కూతురి భవిష్యత్తు కోసం రూ.42 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సహాయం చేశారు. ఇటీవల ఐతనబోయిన రవికుమార్ మృతి చెందగా, ఆయన కూతురు మైత్రి పేరుపై రూ.26 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను పిండిప్రోలు ఐఓబీ బ్యాంకులో చేసి బాండ్‌ను



కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ విధంగా ఆడపిల్లల భవిష్యత్తుకు చేయూతనిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ బ్యాచ్ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మీగడ సైదులు, మేకల సత్యనారాయణ, మడికంటి స్కైలాబ్, రామనబోయిన వెంకటేశ్వర్లు, తోము వెంకటేశ్వర్లు, భాషణ బోయిన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన అశ్వరావుపేట ఎమ్మెల్యే మరియు అశ్వరావుపేట మునిసిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్

**దమ్మపేట ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీ అశ్వరావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ మరియు అశ్వరావుపేట కొత్తగా ఎన్నికైన మునిసిపల్ కౌన్సిలర్లు కలిశారు మునిసిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ నాయకత్వంలో నూతనమగా ఎన్నికైన కౌన్సిలర్లు మంత్రి తుమ్మలను కలిశారు ఈ సందర్భంగా మంత్రి వారిని సన్మానించారు స్థానిక శాసనసభ్యుడితో కలిసి మంత్రి తుమ్మల వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ తో పాటు కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు అశ్వరావుపేట పట్టణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన అశ్వరావుపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలంగాణ సరిహద్దు ప్రాంతంగా అశ్వరావుపేట ఉండటంతో ఈ పట్టణానికి ప్రత్యేక గుర్తింపు ఉన్నదని ప్రజల ఆకాంక్ష అనుగుణంగా పనిచేసి ప్రజల మన్నలను పొందాలని మంత్రి తుమ్మల ఆదేశించారు ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొన్నారు



### కలుషిత నీటితో ఇబ్బందులు...

# ఇస్లావత్ తండలో ప్రజల ఆందోళన

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావత్ తండ గ్రామపంచాయతీలో మంచినీటిలో డ్రైనేజీ నీరు కలిసిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్థానికులు మంచినీటి బదులుగా కలుషితమైన నీటినే తాగాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై గ్రామ సర్పంచ్ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు డ్రైనేజీ పనుల కోసం తవ్విన కాలువలను అలాగే వదిలేయడంతో మంచినీటి పైపులైన్లు పగిలిపోయి డ్రైనేజీ కాల్వలు నిండిపోవడం జరిగిందని, ఆ కలుషిత నీరు తిరిగి ఇళ్లలోని మంచి నీటి పైపులలోకి చేరుతోందని చెబుతున్నారు అదే నీటితో దైనందిన అవసరాలు నిర్వహించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు డ్రైనేజీ కోసం తవ్విన గుంతల్లో చిన్నపిల్లలు పడే ప్రమాదం కూడా ఉందని, ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వెంటనే పగిలిన మంచినీటి పైపులను మరమ్మతు చేసి శుద్ధమైన మంచినీరు అందించాలని, డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని, ఈ నిర్లక్ష్యానికి కారణమైన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏమైనా సమస్యలు చెప్పాలన్న గ్రామ సర్పంచ్ అందుబాటులో లేకపోవడం కూడా ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది



# మన జిల్లా ఖ్యాతిని రాష్ట్ర వ్యాప్తం చేశారు

### అంజలికి రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంక్

### అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ న్యూస్:**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించిన నరాల అంజలిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిట్యాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం మన జిల్లాకు గర్వకారణమని, మన జిల్లా ఖ్యాతిని రాష్ట్ర వ్యాప్తం చేశారని పేర్కొన్నారు. అంజలి సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో 418 మార్కులు సాధించిన ప్రణితను, 456 మార్కులు సాధించిన భరణి లోకేష్‌ను కూడా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధనకు ఉత్తమ విద్యా బోధన చేసిన అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఇంగ్లీష్ మరియు జువాలజీ అధ్యాపకులు రమేష్, జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వమే ఆధ్వర్యంలో ఘనంగా బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మహబూబాబాద్, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రత్న బాబా సాహెబ్ డా: బి. ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలను తేది 14. 04 .2026 న రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని ఆదేశించినారు.కమిషనర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ హైదరాబాద్, జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ఆదేశానుసారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారామహబూబాబాద్ జిల్లాలో జరుపుటకు నిర్ణయించినారు. తేది 14. 04 .2026 ఉ 9 గంటలకు స్థలం జిల్లా కోర్టు ఎదురుగా మహబూబాబాద్ నందు బాబా సాహెబ్ డా: బి ర్ అంబేద్కర్ విగ్రహమునకు పుష్పమాలంకరణ జరుగునని ఉత్సవ సభావేధిక మీటింగ్ హాల్ జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ కార్యాలయం నందు సమావేశము నిర్వహించబడునని అన్నారు.కావున అన్ని కుల సంఘములు, ఉద్యోగులు, అధికారులు, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల, మైనారిటీ ఇతర నాయకులకు ప్రత్యేక ఆహ్వానము.ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని భారత రత్న, బాబా సాహెబ్ డా: బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయగలరని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి .శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చైల్డ్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం



మహబూబాబాద్ ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లాలోనివిద్యార్థులందరికీ రోడ్డు భద్రత సురక్షిత ప్రయాణానికి సంబంధించి అవగాహన కల్పించుట కొరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో మండల విద్యా శాఖధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల కు జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లాలోని 18 మండలాల మండల విద్య శాఖ అధికారులు సుమారు 70 ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ పాఠశాలలు అన్నీ తప్పనిసరిగా స్కూల్ జోన్ అనే బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్కూల్ కి వచ్చే రోడ్డుపై డివైడర్స్ కానీ స్పీడ్ బంప్స్ గాని ఏర్పాటు చేయాలని, ఈనెల 15వ తారీఖున జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చైల్డ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవగాహన కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల బస్సులు తగిన విధంగా ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని,పాఠశాలలో రకరకాల కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రూరల్ ఎస్సై అంజలి మాట్లాడుతూ విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులు అందరూ, మరియు పాఠశాలల సిబ్బంది అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా అవగాహన కలగజేయాలని, విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించాలని వారిలో రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించాలని సూచించారు.ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల బస్సులు తప్పనిసరిగా ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని బస్సులలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని పాఠశాలల్లో నిర్వహించే కార్యక్రమాలలో రవాణా శాఖ లేదా పోలీస్ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ బి అప్పారావు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్ ఏర్పాటు చేయాలని,విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ కు సంబంధించిన డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించాలని వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని రోడ్ సేఫ్టీ డే రోజున రోడ్ సేఫ్టీ బ్లడ్ నిర్వహించాలని వినూత్న విధానంలో విద్యార్థులకు రోడ్డు మరియు భద్రత నియమాలు తెలియపరచాలని వాటికి సంబంధించిన పోస్టర్ కాంపిటీషన్స్ డ్రామా స్కిట్స్ నిర్వహించాలని తెలిపారు.



# హప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజులు

## 13 నుండి 18 ఏప్రిల్ వరకు (6) రోజులు అరెవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాల నిర్వహణ.

## పోస్టర్, గోడపత్రిక ఆవిష్కరణ.

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్.

మహబూబాబాద్ ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 నుండి 18 వరకు ఆరు రోజులు అర్రైవ్ అలైవ్ రోడ్డు రోడ్డు భద్రత కార్యక్రమాల నిర్వహణ పోస్టర్ గోడపత్రిక ఆవిష్కరించిన,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అర్రైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పాల్గొనాలని, అన్ని విభాగాల సిబ్బంది, టూ వీలర్ వాళ్ళు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, వాహనం నడపరాదని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని,అతివేగంగా వాహనాలు నడపరాదనీ, ఓవర్టేక్ చేయరాదని, బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ జిబ్రా క్రాసింగ్ పాటించాలని తెలిపారు, 13, వతేదీన రోడ్ సేఫ్టీ, రవాణా భద్రత వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాల ప్రారంభం రోడ్ సేఫ్టీ మెటీరియల్ పంపిణీ, ముఖ్య కుడళ్ళు, హైవేలపై బ్యానర్ల ప్రదర్శన, 14, తేదీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద రోడ్డు సేఫ్టీ ప్రతిజ్ఞ కార్యక్రమం, 15, హెల్మెట్ల వాడకం పై అవగాహన, ముఖ్య జంక్షన్ లలో హెల్మెట్ల ధరించి బైక్ ల ర్యాలీ ల నిర్వహణ,16వ తేదీన సీట్ బెల్ట్ ధరించడం పై అవగాహన కార్యక్రమం , 17 వ తేదీన ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో వాహనాల తనిఖీలు నిర్వహించి హై స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, సీట్ బెల్ట్ వయోలేషన్స్ పై సంయుక్తం గా నిర్వహించి అవగాహన చేయుట,18 వ తేదీ న ఆరోగ్య శిబిరాల ఎర్పాటు కార్యక్రమ ముగింపు వేడుకలు,విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు బహిరంగ ప్రదేశాలలో ఆర్టీసీ బస్టాండ్లు రైల్వే స్టేషన్లు ఆటో, టాక్సీ జనసాంద్రత అధికంగా ఉండే ప్రదేశాలను ట్రాఫిక్ రూల్స్ ఈ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే తమకే మంచిదని ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా ఉండవచ్చని తెలిపారు, జిల్లాలో ఇప్పటికే ట్రాఫిక్ రూల్స్ హెల్మెట్, రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు,ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

మహబూబాబాద్ ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోసోమావారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా మరిపెడ మండలం లునావత్ తండా కు చెందిన లునావత్ సురేష్ తనకు సాంకేతిక కారణాలతో ఇప్పటి వరకు రుణమాఫీ కాలేదని అధికారులు పరిశీలించి రుణమాఫీ చేయగలరని కోరారు.జిల్లా కలెక్టరేట్ లోని గార్డెన్ లో తోటమాలిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తాము కొత్తగా జిల్లా ఏర్పాటైన దగ్గరి నుండి తోటమాలి పని చేసుకుంటూ జీవనాధారం చేసుకుంటున్నామని,కాంట్రాక్టర్ ద్వారా మాకు బిల్లులు రావట్లేవని తమను మునిసిపాలిటీలో చేర్పించి ఉపాధి కల్పించాలని కోరారు. ఇనుగుర్తి మండలం రెండు పడక గదుల నిర్మాణ లభిదారులు తమ గ్రామానికి మంజూరి అయిన రెండు పడక గదుల నిర్మాణానికి సంబందించిన బిల్లులు ఇప్పించగలరని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (171) దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తొర్రూర్ పట్టణంలో 'స్వాగత్ గ్రాండ్ టీ, టిఫిన్ ఢ ఫాస్ట్ ఫుడ్ సెంటర్' ప్రారంభం

## తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు

## ముఖ్య అతిథులు తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్





తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ):

తొర్రూర్ పట్టణ అభివృద్ధిలో భాగంగా, స్థానిక వ్యాపారాలను ప్రోత్సహిస్తూ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ ఈరోజు స్వాగత్ గ్రాండ్ టి టిఫిన్ ఢ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలో ఇటువంటి కొత్త వ్యాపారాలు ప్రారంభమవడం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతుందని తెలిపారు. యజమానులకు అభినందనలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోతొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విజయవంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ న్యూస్:

10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన జడ్పిఎసెస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 14వ తేదీన ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సజావుగా కొనసాగి, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాశారని తెలిపారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు, శాఖాధికారులు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా విధులు నిర్వహించినందుకు కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న పరీక్షా కేంద్రంలో మొత్తం 201 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, డిపార్ట్మెంటల్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం రామయ్య కళ్యాణ తలంబ్రాలు అందుకున్న సేవసమితి బాద్యులు ఆకుల సుభాష్

జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ న్యూస్:



సోమవారం చైత్రమాసం కృష్ణ పక్షం బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా భద్రాచలం సీత రాములా కల్యాణ తలంబ్రాలను ఆలయ అధికారులు శ్రీరామ దాసు సేవ సమితి ఉమ్మడి జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కి అందించడం జరిగింది.శ్రీ రామ దాసు సేవ సమితి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలనుండి భద్రాచలం రామయ్య కు కోటి గోటి తలంబ్రాల సామూహిక కార్యక్రమం నిర్వహించి శ్రీ రామ నవమి కి అందించడం అనవాయితీగా రావడం తెలిసిన విషయమే.కల్యాణ అనంతరం తిరిగి ఆ తలంబ్రాలను భక్తులందరికి సేవ సమితి ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరుగుతుందని ఆకుల సుభాష్ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ర్యాంక్ సాధించిన అక్షయను సన్మానించిన..



**సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు.**

**ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మూడవ ర్యాంకు సాధించిన పుప్పాల అక్షయను సన్మానించిన...**

**సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు..**

వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా.. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన పుప్పాల అక్షయ ను ప్రముఖ సామాజిక కార్యకర్త కంటెస్టెంట్ గ్రాడ్యుయేట్, ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు సోమవారం రోజున వారి నివాసంలో ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మైసంపల్లి గ్రామం వ్యవసాయ కుటుంబానికి చెందిన పుప్పాల రమ్య - రమేష్ దంపతుల తృతీయ పుత్రిక అక్షయ అనుమకొండ ఎస్ ఆర్ ఆర్ ఐ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 కి గాను 466 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా, రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా కోహెడ మండలం పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాము .అక్షయకు ప్రత్యేక అభినందనలు తెలిపి, భవిష్యత్తులో మరెన్నో ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఇట్టబోయిన తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు 27వ వర్ధంతి

**శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో**

రామగుండం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)

గోదావరిఖని లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ ఎదురుగా గల శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, శ్రీపాద రావు ప్రజాసేవలో చేసిన విశేష కృషిని స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం మన అందరి బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు







# శ్రీపాదరావు ఆశయ సాధనకు కృషి చేస్తా

**ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**మంథనిలో ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు 27వ వర్ధంతి వేడుకలు**

**విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

మంథని ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 27వ వర్ధంతి వేడుకలు మంథనిలో సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీపాదరావు విగ్రహాన్ని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మంథని డివిజన్ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే తన లక్ష్యమని, తన తండ్రి చూపిన బాటలోనే నడుస్తూ ప్రజాసేవకు అంకితమవుతానని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.?అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేయడంతో పాటు కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లు అందజేశారు. విద్య, వైద్య రంగానికి శ్రీపాదరావు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ ఆయన ఆశయ సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మంత్రి తెలిపారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీపాదరావు అజాత శత్రువు అని, కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన గొప్ప నాయకుడని కొనియాడారు. శ్రీధర్ బాబు సహకారంతోనే తన శాఖకు బడ్జెట్‌లో 17 వేల కోట్లు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యులు

# మాజీ స్పీకర్ శ్రీపాద రావు 27వ వర్ధంతి

**శ్రీపాద రావు చూపిన మార్గంలో ముందుకు సాగాలి**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

రామగుండం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)

మంథని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యులు మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి సందర్భంగా సోమవారం మంథని పట్టణ కేంద్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు శ్రీపాద కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీపాద రావు నూతన విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించిన ఐటీ శాఖ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు వారితో కలిసి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు ఆయన ప్రజాసేవలను స్మరించుకుంటూ, శ్రీపాద రావు చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు



### బాల వికాస ఆధ్వర్యంలో హరిపిరాల గ్రామంలో

# చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది



తొర్రూర్ ,రూరల్, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ):

ఈ సందర్భంగా తోట అశోక్ మాట్లాడుతూ... వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేటందుకు చలివేంద్రం బాగా ఉపయోగపడుతుందని అన్నారు ఈ మూడు నెలలు బాటసారులకు దాహార్తిని తీర్చేటందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,ఈ సందర్భంగా బాలవికాస సంస్థకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాటర్ దాత తోట అశోక్ ముందుకు వచ్చారు మూడు నెలలు కావలిసిన నీరు పోయడానికి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాలవికాస సెంటర్ మేనేజర్ వై. రమ మెయిన్ కోఆర్డినేటర్ ఎం. రమ కోఆర్డినేటర్ ఎం సరిత, వార్డు మెంబర్లు, డీలర్స్, అంగన్వాడి టీచర్స్, ఆటో యూనియన్ సభ్యులు, ఆశ వర్కర్లు, బాల వికాస మహిళలు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా సన్మానించిన

**జిల్లా టీఎన్జీఎస్ యూనియన్ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్.**



మహబూబాబాద్ ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ).

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవో) రెండవసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్.ఏం. హుస్సేనీ ముజీభ్ ను మహబూబాబాద్ జిల్లా టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు జిల్లా జేఏసీ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉద్యోగుల వివిధ సమస్యలు పి ఆర్ సి పెండింగ్ బిల్లులపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ సిహెచ్ . సునీల్, ట్రెజరర్ ఎం. రోహిత్ కుమార్, పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షుడు ఎన్ రంజిత్, వైస్ ప్రెసిడెంట్ ఎం గణేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. అనిల్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మాదాపూర్‌లో కుక్కల దాడి... ఆవు మృతి..



గన్నేరువరం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామంలో కుక్కల దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక ఘటన మరవకముందే మరో ఘటన చోటుచేసుకోవడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు.గ్రామానికి చెందిన బైరి బుచ్చిరెడ్డికి చెందిన సుమారు రూ.60 వేల విలువ గల పాడి ఆవును ఆదివారం కుక్కలు దాడి చేసి చంపిన ఘటన చోటుచేసుకుంది. కుక్కలు ఆవును కొరికి తినడంతో రైతు తీవ్ర నష్టపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికుల వివరాల ప్రకారం... సమీప ప్రాంతాల్లో కోళ్ల వ్యర్థాలను నిర్లక్ష్యంగా పడేయడం వల్ల కుక్కలు గుంపులుగా చేరుతున్నాయని అన్నారు. ఈ కుక్కలు పశు వుల పాకల్లోకి చేరి వందల సంఖ్యలో తిరుగుతూ పశువులపై దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# వైభవంగా పోషన్ అభియాన్ సంబరాలు

**అంబేద్కర్ నగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా పోషన్ అభియాన్ సంబరాలు.**

**గ్రామ సర్పంచ్ ఇమ్మడి దయాకర్, వార్డు సభ్యులు,**

**హుజురాబాద్ ప్రాజెక్టుసిడిపిఓ శ్రీమతి ఎమ్ సుగుణ.**

హుజురాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ:

సోమవారం రోజు అంబేద్కర్ నగర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ లో భాగంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని శ్రీమంతాలు, అలాగే తల్లులకు పోషకాహారం గురించి అవగాహన కార్యక్రమం ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ ఇమ్మడి దయాకర్, వార్డు సభ్యులు, హుజురాబాద్ ప్రాజెక్టుసిడిపిఓ శ్రీమతి ఎమ్ సుగుణ, సూపర్వైజర్ సిహెచ్ జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ ఆశ ఏ ఎన్.ఎం తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ పై ప్రజాభిప్రాయం..గ్రామ సభలు పెట్టండి

**దంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రదేశంలో ఉన్న ఐలోని దేవాలయంలో పట్నాలు కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి.**

**డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించం..**

**అఖిలపక్షంతో భారీ ఆందోళనలు చేపడతాం.**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.**





హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ పట్టణంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్ష 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్షలో హుజురాబాద్ క్లబ్ సభ్యులు పాల్గొనగా, వారికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్‌కు వ్యతి రేకంగా ప్రజలు 22 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ కోసం సుమారు 500 ఎకరాల భూమి సేకరించినట్లు సమాచారం ఉందని, వెంటనే ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సుడా చైర్మన్ హుజురాబాద్ ప్రజలుడంపింగ్ యార్డ్ కావాలని కోరుకుంటున్నారని చెబుతున్నారని, నిజంగా ప్రజలు కోరుకుంటున్నారో లేదో తెలుసుకోవాలంటే గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని అన్నారు. గ్రామ సభలో ప్రజలే వాస్తవ పరిస్థితినివెల్లడిస్తారని, ప్రజలే మీకు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోక పోతే జె ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ వల్ల 9 మండలాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంటూ, ఆ మండలాల ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. అఖిలపక్షం ఏర్పాటు అనంతరం లక్ష మందితో భారీ ధర్నా నిర్వహిస్తామని, ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ తొలగించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. మా ప్రభుత్వం లేదా మా పాలక వర్గం ఉన్నప్పుడు ఈ ప్రతిపాదనకు అంగీకరించి సంతకం చేసినట్టు నిరూపిస్తే దేనికి ఇన సిద్ధం అని సవాల్ విసిరారు. లేనిపక్షంలో తమ పై ఆరోపణలు చేస్తున్న వారు తమ పదవులకు రాజీనామా చేసి హుజురాబాద్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈనెల 19న డంపింగ్ యార్డ్ ప్రాంతంలో నిర్వహించనున్న మల్లన్న పట్నాలు కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ముత్తారంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు

**వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి**

**మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు: ఎస్సై రవికుమార్ హెచ్చరిక**

**మాదకద్రవ్యాలకు యువత దూరం ఉండాలని, తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచన**



మంథని ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోడ్డు భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, ఒకవేళ ఇస్తే వారి తల్లిదండ్రులపై కఠినంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుత కాలంలో యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి, విచక్షణారహితంగా వాహనాలు నడపడం వల్లే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు తప్పుడు మార్గంలో వెళ్లకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి ప్రవర్తనను గమనిస్తూ, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచాలని సూచించారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ సదస్సులో వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అధికారులు కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాటి రవీంద్రరావు, ఎంపీడీవో సురేష్, ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పిలుపునిచ్చారు.

# బోయిన్‌పేట్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి ఆధ్వర్యంలో**

**వందలాది మందికి వైద్య పరీక్షలు**

**అపెక్స్ ఆసుపత్రి సహకారంతో ఈసీజీ మరియు ఉచిత మందుల పంపిణీ**

మంథని ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

కరీంనగర్ అపెక్స్ ఆసుపత్రి సహకారంతో ఆదివారం బోయిన్‌పేట్‌లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. స్థానిక కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో వందలాది మంది రోగులకు వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా చిన్నపిల్లల నిపుణులు అందుబాటులో ఉండి చిన్నారులకు అవసరమైన సలహాలు అందించగా, వచ్చిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఈసీజీ పరీక్షలు చేసి మందులను అందజేశారు. బోయిన్‌పేట్ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కౌన్సిలర్ సేవలను స్థానికులు ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం కౌన్సిలర్ శ్రీలత క్రాంతి మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ పిలుపు మేరకు ఈ శిబిరాన్ని నిర్వహించిన అపెక్స్ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ భరత్ రెడ్డికి మరియు వారి సిబ్బందికి ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, ఆసుపత్రి వైద్య బృందం మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు వర్ధంతి

**హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాలు.**

**హుజురాబాద్ మున్సిపాలిటీ చెర్మెన్ రోంటాల సుహాసిని, మహిళ మండలఅధ్యక్షురాలు పుల్ల రాధ.**

హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ:

మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు సోమవారం రోజు హుజురాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో వారికి ఘణమైన నివాళులు అర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్ కుమార్, హుజురాబాద్ మున్సిపాలిటీ చెర్మెన్ రోంటాల సుహాసిని, మహిళ మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల తిరుపతి, హుజురాబాద్ 5వ వార్డు కౌన్సిలర్ సొల్లు సునిత, 19వ వార్డు కౌన్సిలర్ గొస్కుల రాజ్ కుమార్, 24వ వార్డు కౌన్సిలర్ నాంపెల్లి శ్రీనివాస్, 14వ వార్డు కౌన్సిలర్ వజ్జెపల్లి వెంకటేష్, 9వ వార్డు కౌన్సిలర్ ఇమ్మడి సమ్మయ్య, 28వ వార్డు కౌన్సిలర్ తాళ్ పెల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ లంకదాసరి లావణ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు,హుజురాబాద్ హనుమాన్ టెంపుల్ మాజీ చెర్మెన్ కొలిపాక శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి సదానందం, పంజాల రాంశంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యాక్షురాలు గొస్కుల నాగమణి, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మేకల రాజ్ కుమార్, సిర్సపెల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఆడెపు ఐలయ్య, యండి అలీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుశీల, కొయల్కార్ బాలాజీ, లంకదాసరి ప్రవీణ్, జుపాక సంపత్, రావుల వెంకట్, సునిత, కల్పన, రాదక్క, యండి రియాజ్, యండి కరీమా తదితరులు పాల్గొన్నడం జరిగింది.



# మాజీ ఎంపీటీసీ సాయిని నరసయ్య మృతి

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంతాపం**



వేములవాడ ,ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామం కోనాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సాయిని నరసయ్య గుండెపోటుతో మృతి చెందిన విషయం స్థానికంగా విషాదాన్ని నింపింది. సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్ నీలమ్మ, సీనియర్ నాయకులు సంఘ స్వామి యాదవ్, బింగి మహేష్, సాయిని అంజయ్య, రాజేశం, నాగరాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ర్యాలీ: ఆర్టీసీ వేములవాడ



వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని ప్రజా పాలన... ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వేములవాడ డిఎం పాల్గొని, ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు అని, బస్సు ఆగిన తర్వాతే ఎక్కాలని మరియు దిగాలని, మద్యం సేవించి వాహనం నడపరాదు అని, అన్నారు. ఈ కార్యక్రమ ర్యాలీలో ఆర్టీసీ ఉద్యోగులు, స్వచ్ఛంద కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొల్లారంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం బొల్లారం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన... ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ సండే సరి సౌజన్య -మల్లికార్జున్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా గ్రామస్తులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అనంతరం గ్రామ పోలీస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తామని రోడ్డు భద్రతకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ప్రజా పాలన ప్రగతిపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# మృతి చెందిన మాజీ ఎంపిటిసి కుటుంబ సభ్యులను..

**పరామర్శించిన మున్సిపల్ చైర్మన్**



వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామమైన కోనాయిపల్లిలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సాయిని నరసయ్య ఈరోజు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వెంటనే కొనాయిపల్లి చేరుకొని నరసయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నరసయ్య మరణ వార్తతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ మరియు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# ప్రజావాణికి 124 ఫిర్యాదులు





నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 124 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా

# కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్





నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ)

ఆర్మూర్ పట్టణంలోని రాంమందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మామిడిపల్లిలో గల సెయింట్ పాల్స్ హైస్కూల్ లో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులు హాజరు గురించి ఆరా తీయగా, రెండు కేంద్రాలలోనూ పూర్తి స్థాయిలో హాజరు అయ్యారని నిర్వాహకులు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి, ప్రథమ చికిత్స అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ ఉన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు

## సన్మానించిన హుజురాబాద్ ఏసీపి మాధవి



హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ:

ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. హుజురాబాద్ పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అధిక ఉత్తీర్ణత మార్కులు2 సాధించారు. ఈ సందర్భంగా సోమవారం రోజు అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఏసిపి మాధవి హాజరై విద్యార్థులు అయిన బి.శ్రావణి ఎంపీసీ సెకండ్ ఇయర్ 973/1000, మేరీ ఏంజెల్ ఎంపీసీ ఫస్టియర్ 457/470, జానకిరామ్ బైపిసి సెకండియర్ 867/1000, అను శ్రీ సీఈసీ సెకండియర్ 842/1000, అఖిల హెచ్ఈసి సెకండియర్ 644/1000, ఈ.కావేరి సిటీ సెకండియర్ ఒకేషనల్ 897/100, టీ.చరణ్ కుమార్ ఇటీ సెకండియర్ 855/1000, శ్రీకాంత్ రెడ్డి ఈడసీటి సెకండియర్ 746/1000, సాదియా కౌసర్ బైపీసీ ఫస్ట్ ఇయర్ 382/440, సౌమ్య సిఇసి ఫస్టియర్ 420/500, సాయి తేజ ఈఎన్సిటి ఫస్ట్ ఇయర్ 453/500, సాయి చరణ్ ఈటి ఫస్ట్ ఇయర్ 401/500, సాత్విక్ సిటీ ఫస్ట్ ఇయర్ 399/500 ఈ విద్యార్థులను, తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ..టాపర్స్ లలో ఎక్కువగా బాలికలు ఉండడం చాలా సంతోషకరమని, భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడానికిప్రయత్నించాలన్నారు. రాబోయే పోటీ పరీక్షలలో నీట్, ఐఐటీ, ఎఅపసెట్ ల యందు పట్టు దలతో ప్రయత్నించి మంచి ఫలితాలు తెచ్చి కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వి ఆంజనేయరావు మాట్లాడుతూ..ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అధిక మార్కులు రావడం ఎంతో సంతోషకరమైనదని, ఇలాగే చదువుతూ ఉన్నత శిఖరాలను అందుకోవాలని, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం బాణాసంచా పేజీ కళాశాల ప్రాంగణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.ప్రసాద్, బండి రాజశేఖర్, సురేష్, శైలజ, చరణ్, వెంకటరమణ, విజేందర్ రెడ్డి,మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు

## 8 ఇంక్లైన్ కాలనీ లో ఘనంగా శ్రీపాద రావు 27వ వర్ధంతి

## 8 ఇంక్లైన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో

రామగుండం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)





8 ఇంక్లైన్ కాలనీ లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీపాద రావు 27వ,వర్ధంతి ఘనంగా నిర్వహించారు నిర్వహించారు ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి ,ఆర్జి-2 ఏరియా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు బాదావత్ శంకర్ నాయక్, ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి , కార్పొరేటర్ అనుము స్వరూప రాములు, బండ రమేష్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, జక్కుల దామోదర్ రావు, నాయకులు శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత కడవరకు సేవా మార్గాన పయనించిన మహోన్నత చరిత గల మహోన్నత మహనీయుడన అనంతరం తండ్రిగారి ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి తరహాలో పనిచేస్తూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నాయకుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆశీస్సులతో శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ రాష్ట్రం మొత్తం రామగుండం వైపు చూసే విధంగా ఈ ప్రాంతాన్ని అత్యద్భుతంగా అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్నారని అని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మార్క రాజు, సాగర్, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, బీసీ సెల్ మెరుగు రాజేష్, పరకాల ప్రశాంత్ వీరారెడ్డి, యాదగిరి తిరుపతి, అన్వర్, దశరథం గౌడ్, మార్కండేయ, కండె రవి, యూత్ కాంగ్రెస్ హరిహర నాయక్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇరికి మహేష్, యూత్ కాంగ్రెస్ మోత్కు అవినాష్, మారం కుమార్, పూజారి రాకేష్, సంపత్,బొల్లం రాజు, సాదుల శ్రీనివాస్, సాదుల రాజేష్, రామటంకి నరేష్, బుర్ల సంపత్ చిరుకొండ అక్షయ్, తదితరులు పాల్గొన్నారుసార్ ఏదైనా

# ఆర్థిక సంక్షోభంలోనూ సక్రమంగా సంక్షేమ పథకాల అమలు

## పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీలో టీ పీ సీ సీ చీఫ్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్.

నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)



ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సక్రమంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరిగింది. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ,మధ్యవర్తులకు అవకాశం లేకుండా పారదర్శకంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. మొక్కవోని దీక్షతో ప్రజా పాలన కొనసాగింపు పేద ప్రజల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ చర్యలు,గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత ప్రజా పాలనకు స్పష్టమైన తేడా ఉందన్నారు.సన్నబియ్యం పంపిణీతో పాటు నియోజకవర్గంలో అర్హులకు 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుల అందజేత ఎలాంటి రాజీ లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కి పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,స్థానిక ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,మేయర్ ఉమారాణి,కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేద్దాం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు

## -ఊరూరా అరైవ్ -- అలైవ్ గ్రామ సభలు

నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ)



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ ల అధ్యక్షతన అరైవ్ -- అలైవ్ కార్యక్రమం అమలుపై గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగానే ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో జరిగిన గ్రామ సభలో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేసేలా కలెక్టర్ సమక్షంలో అంగన్వాడి కార్యకర్త, ఆశా వర్కర్, ఇతర గ్రామ పెద్దలతో కూడిన తొమ్మిది మంది సభ్యులు గల రోడ్ సేఫ్టీ కమిటీని ఎన్నుకున్నారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో, రాష్ట్రంలో లెక్కకు మిక్కిలి రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఫలితంగా అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు నియంత్రించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ స్థాయి అత్యున్నత అధికారులు ప్రజల్లో అవగాహనను పెంపొందిస్తూ వారిని భాగస్వాములు చేసేందుకు అరైవ్ -- అలైవ్ పేరిట కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాల ఔన్నత్యాన్ని గుర్తిస్తూ ప్రతి ఒక్కరూ భాగస్వాములై, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. హెల్మెట్ ను భారంగా భావించకూడదని, ప్రమాద సమయాలలో ప్రాణాలను రక్షించే శిరస్త్రాణంను ద్విచక్ర వాహనదారులు తప్పక ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు విధిగా సీట్ బెల్టు ధరించాలని హితవు పలికారు. ట్రాఫిక్ నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి చేయకూడదని సూచించారు. ఈ విషయాలపై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకుని విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ పెద్దలకు మార్గనిర్దేశం చేశారు. కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించేందుకు చొరవ చూపాలని అన్నారు. ఈ తరహా చొరవ చూపిన వారికి ప్రభుత్వం రహ్-వీర్ కింద 25 వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని తెలిపారు. క్షతగాత్రులకు సహాయపడితే ఏమైనా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోననే అపోహలను విడనాడి, విలువైన నిండు ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పలు తీర్మానాలు చేశారు. వచ్చే నెల మే 1వ తేదీ నుండి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని, గంజాయి, మత్తు పదార్థాలను విక్రయించే వారి సమాచారాన్ని అందించిన వారికి తగిన పారితోషికం అందిస్తూ వారి పేర్లను గోప్యంగా ఉంచాలని, గ్రామంలో ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ ధరించాలని, రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని, శబ్ద కాలుష్యాన్ని కలిగించే డీ.జేలను నిషేధించాలని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ కిరణ్ అధ్యక్షత వహించగా, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ దుర్గాప్రమీల, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు, ఎంపీడీఓ శివాజీ, తహసిల్దార్ సత్యనారాయణ, ఎం.పీ.ఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ, ఎం.వీ.ఐ రాహుల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మురళి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళీకేరి

నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)





జన గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్ (ఇండ్ల గణన) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళీకేరి అన్నారు.

సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఇండ్ల గణన కోసం ఆరు మండలాలు మినహా జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల సరిహద్దుల నిర్ధారణ పూర్తయ్యిందని, మిగిలిపోయిన మండలాల్లోనూ 15వ తేదీ నాటికి పూర్తి చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం..

### ఏప్రిల్ 14,మంగళవారం,కర్షక్ బి.ఎడ్ కళాశాలలో..
### ట్రాఫిక్ నిబంధనలను అవగాహన కల్పించాలని ఉద్దేశంతో,మొదటి 200 మంది రక్తదాతలకు హెల్మెట్లను అందజేయడం జరుగుతుంది..
### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్..
### కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్..

కామారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ)

భారత రాజ్యాంగ రూపకర్త, మహనీయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏప్రిల్ 14, మంగళవారం రోజున కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఉదయం 8:30 గంటల నుండి కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) లు సంయుక్తంగా కామారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసే మొదటి 200 ల మంది రక్తదాతలకు హెల్మెట్ తో పాటుగా ప్రశంస పత్రాన్ని అందజేయడం జరుగుతుంది ఎవరైతే రక్తదానం చేయాలనుకున్నారో వారు మాత్రమే ఈ క్రింద ఇవ్వబడిన వాట్సాప్ లింకు ద్వారా పేర్లు నమోదు చేసుకోగలరు.




# రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

### రహదారి భద్రతపై అవగాహన కల్పించాలి.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ)




రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం అని, రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమశీ అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు – 2026' పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు 13నుండి వారం రోజుల పాటు 18 వ తేదీ వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహించనునట్లు తెలిపారు. రక్షణ – సాంకేతికతతో మార్పు అనే నినాదంతో ఈ ఏడాది అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. "బీ ఏ రోడ్ సేఫ్టీ ఛాంపియన్" అంటూ పిలుపునిస్తూ, జిల్లాలోని వాహనదారులు, విద్యార్థులు, ప్రజలందరూ రహదారి నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా రహదారి ప్రమాదాల్లో భారత్ అగ్రస్థానంలో ఉండటం అందరిని ఆందోళనకు గురి చేస్తున్న అంశమని గత ఏడాది గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా సుమారు 4,80,000 ప్రమాదాలు జరగగా, అందులో దాదాపు 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ మరణాల వల్ల జీడీపీలో సుమారు 3.14% ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, రహదారి ప్రమాదాలకు గురవుతున్న వారిలో 80 శాతం మంది 18 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గలవారే. కుటుంబానికి ఆధారమైన వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, దీనిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.రహదారి ప్రమాదానికి గురైన వారిని కీలకమైన మొదటి గంటలో గోల్డెన్ అవర్ ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే వ్యక్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం "రహ–వీర్" పథకాన్ని ప్రవేశపెట్టిందనిప్రాణాలు కాపాడిన వారికి 25,000 నగదు బహుమతి అందజేయబడుతుందని, సహాయం చేసిన వారిపై ఎలాంటి పోలీసు లేదా చట్టపరమైన విచారణలు చేపట్టడం ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధునిక సాంకేతికతను వాడుకుంటూనే, ట్రాఫిక్ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్, డిపిఓ వెంకయ్య, డిపిఆర్ఓ రఫిక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.










# నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత..

### -నూతన వస్త్రాలు అందజేసిన మాజీ జెడ్పీటీసి తీగల తిరుమల గౌడ్..



కామారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందనీ లింగుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిలు అన్నారు. సోమవారం కురుమ మల్లవ్వ భర్త శివయ్య ప్రభుత్వ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొని గృహప్రవేశం చేసుకున్న సందర్భంగా వారికి వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని నిరు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని మాజీ, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం వారు మాట్లాడుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు పేదవారికి ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్నం మహేష్, దోమకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సీతారం మధు, కుమ్మరి సాయిలు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ లీడర్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక



ములుగు జిల్లా బ్యూ రో ,ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ)

ములుగు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ములుగు మున్సిపాలిటీల పరిధిలోని మహిళా సమైక్య సమావేశం సోమవారం ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏడిఎంసి, వహిదా,ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశంలో, టౌన్ లీడర్ ఫెడరేషన్ కు శ్రీ మొక్ష పేరు ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని సమైక్య సభ్యులు ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు అధ్యక్షురాలుగా బండారి రజిత,ఉపాధ్యక్షురాలు అమీనా సుల్తాన్, కార్యదర్శిగా జరీనా, కోశాధికారిగా సుంకరి హైమావతి, సహాయ కార్యదర్శిగా దాసు రాజేశ్వరి, లను ఎన్నుకున్నారు ,ఈ కార్యక్రమంలో, మహిళా సమైక్యల అధ్యక్షురాలు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

# జియో కోఆర్డినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలి...

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ)

మల్లంపల్లి మండలం రామచంద్రపురం భూముల సర్వేలో ఏర్పాటు చేసే జియో కోఆర్డినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామ శివారు లోని రాజేశ్వరరావు పల్లె లో జరుగుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సర్వే జరుగుతున్న తీరును, డేటా ఎంట్రీ, జియో కోఆర్డినేషన్ ఏర్పాటు పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామచంద్రపురం భూముల సర్వే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతో నిర్వహిస్తుందని జియో కోఆర్డినేషన్ ఏర్పాటు లో, సర్వే నిర్వహించడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ విజయభాస్కర్ సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ద

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీస్

### అంగన్వాడి మొబైల్ ఫోన్ల కొనుగోలు విషయంలో నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్టకు భంగం వాటిల్లేలా టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు అంటూ కేసిఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసు

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ)



రిజిస్టర్ పోస్టు ద్వారా కెసిఆర్ కు లీగల్ నోటీస్ పంపిన సీతక్క తరుపు అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్.అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని, టెండర్ ఇవాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని నోటీసులో స్పష్టం చేసిన మంత్రి సీతక్కమొత్తం టెండర్ విలువ రూ. 44 కోట్లే ఉన్నప్పటికీ, అందులో రూ. 30 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం అసంబద్ధం, ఆధారాలు లేని ఆరోపణగా పేర్కొన్న మంత్రి సీతక్కబిఆర్ఎస్ పార్టీ అఫీషియల్ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారానికి కెసిఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేసిన మంత్రి సీతక్క తన ప్రతిష్టను దెబ్బతీసేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్న మంత్రి సీతక్క48 గంటల్లో పోస్టులు తొలగించి కెసిఆర్ క్షమాపణ చెప్పాలి లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని లీగల్ నోటీసులో పేర్కొన్న మంత్రి సీతక్క..

# ఇంటర్ ఫలితాల్లో గజ్వేల్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ జయకేతనం

## ఉత్తమ విద్యా బోధనే లక్ష్యం - ప్రిన్సిలర్ జ్యోతిర్మయి




**గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ లో ప్రతిభ చాటిన బాలికలను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సిద్దిపేట జిల్లా గజ్వేల్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ బాలికల జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటిన బాలికలు విడుదల అయిన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఒకేషనల్ లో యస్ .నందిని 490/500, సైన్స్ లో ఆర్.సుమన 448/470 , ఆర్ట్స్ గ్రూప్ లో ఎన్. ఆకాంక్ష 961/500, ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో సైన్సులో ఏం.సాయి ప్రియ 963//1000 మరియు వైశాలి 950/1000, ఆర్ట్స్ గ్రూపులో ఏం.స్పందన 936/1000, సెకండ్ ఇయర్ ఒకేషనల్ లో కె.ముధుత 950/1000, ప్రతిభ కనబరిచారు. ఫస్ట్ ఇయర్ లో 74 శాతం, సెకండ్ ఇయర్ లో 76 శాతం మొత్తం కళాశాల ఉత్తీర్ణత శాతం 75 శాతం, ఉత్తీర్ణులైన విద్యార్థునులకు అభినందనలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఇలా చాలా మంది బాలికలకు 90% మార్కులు రావడంతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసింది, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, జ్యోతిర్మయి విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ లో ఉత్తమ విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.

# గ్రామ సభలో రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన

## రేబర్తి లో బెల్ట్ షాపుల బంద్ కు తీర్మానం

## గ్రామ సర్పంచ్ నిరాటి శ్రీనివాస్



**మద్దూరు ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని రేబర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి,రోడ్డు భద్రత నియమ నిబంధనలను వివరించడం జరిగింది.అలాగే గ్రామస్తులందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బియ్య రమేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్,నాయకులు, గ్రామస్థులు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామపంచాయతీ తీర్మానం రేబర్తి గ్రామంలో 15వ తారీకు నుండి బెల్ట్ షాపులు మూసివేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాలక వర్గం సబ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్...



**మద్దూరు ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రబియా అనే మహిళ ఆదివారం రాత్రి మృతి చెందడం జరిగింది.నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలు కుటుంబ సభ్యులను మద్దూరు మండల ఫోరం అధ్యక్షులు గ్రామ సర్పంచి శనిగరం సత్యనారాయణ మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మద్దూర్ ఌ దుల్మిట్ట ఉమ్మడి మండలాల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడిగ కృష్ణారెడ్డి మరియు గ్రామ శాఖ అధ్యక్షులు తౌటి యాదగిరి, వార్డు సభ్యులు చల్ల సంతోష్ రెడ్డి,రాగుల బాల నరసయ్య, పోతుగంటి విజయ నరసయ్య గౌడ్, గొప్ప కిషన్,చింతల కావ్య సాయి మాజీ వార్డ్ మెంబర్ ముస్తాల శీను బి అర్ ఎస్ పార్టీ నాయకులు చల్ల ఉపేందర్ రెడ్డి, చల్ల హనుమంత రెడ్డి, సుంకోజు లక్ష్మయ్య మరియు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ధర్నా చేసిన బోధాపురం పాఠ శాల విద్యార్థులు

**వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ...**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోధపురం గ్రామంలో ఒంటిపూట బడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పాఠశాల పనివేళలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈనెల 10వ తేదీన మంత్రి సీతక్క భద్రాచలం నుండి వెంకటాపురం పర్యటనకు వస్తుండగా, బోధపురం వద్ద ప్రధాన రహదారి మీదికి రాగానే విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు మంత్రి కాన్వాయ్ ను అడ్డుకొని మంత్రి సీతక్కకు తమ పాఠశాల సమస్యను విన్నవించారు. మూడు నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ ను మంత్రి సీతక్క అక్కడికక్కడ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల అమలు కాకపోవటంతో, విద్యార్థులు, గ్రామస్తులు తల్లిదండ్రులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారికి ఇరువైపులా రాకపోకలు స్తంభించిపోయాయి. ఒకటి నుండి ఐదో తరగతి వరకు వు న్న ఈ పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయులు నియమించాలని, శిథిలావస్థ లో ఉన్న భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ,రోడ్డుపై చిన్నారులు బైఠాయించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులు హామీ లు. అమలు కావటం లేదని మాకు న్యాయం జరగాలి.! మాకు టీచర్ కావాలి.! అంటూ విద్యార్థులు నినాదాలుచేశారు. రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాఇ.మండుటెండలో చిన్నారుల ఆంధోళన పట్ల పాలకులు వెంటనే స్పందిం చాలని,తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి, అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.

# ములుగు జిల్లాలో 'ప్రజా దర్బార్' కార్యక్రమం

## - ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 13:( ప్రజా ప్రతిభ )**




జిల్లాలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కార మార్గాలు చూపేందుకు 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగనుంది.

**కార్యక్రమాల వివరాలు:**

- మంగళవారం (ఏప్రిల్ 14): ములుగు మండలం రాయని గూడెం గ్రామపంచాయతీ కార్యాలయం -- మధ్యాహ్నం 3 గంటలకుసర్వాపురం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ -- సాయంత్రం 6 గంటలకు బుధవారం (ఏప్రిల్ 15): మంగపేట మండలం రాజుపేట జిల్లా పరిషత్ హైస్కూల్ -- మధ్యాహ్నం 3 గంటలకుమల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం -- సాయంత్రం 6 గంటలకుఈ కార్యక్రమాల్లో సంబంధిత గ్రామాల ప్రజలు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలపై దరఖాస్తులను సమర్పించాలని ఆయన కోరారు. అర్జీదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఆర్డీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి.






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ)**

జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే సోమవారంలోగా దుకాణాలు పూర్తిస్థాయిలో తొలగించాలి

## వెంకటాపురంలో రెండవ పర్యాయం జి. పి.నోటీసులు జారీ.

## సోమవారం ఉదయం దుకాణాలు ఖాళీ చేయగా వారం రోజులు గడువు కోరిన వ్యాపారులు.

**వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ....**



ములుగు జిల్లా అర్బన్ క్యారెక్టర్ కలిగిన మండల కేంద్రమైన వెంకటాపురం పట్టణంలో, ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న రహదారులను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నా వారికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గత మార్చి నెల ఆఖరిలో నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా దుకాణాలు ఖాళీ చేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే గ్రామపంచాయతీ నోటీసులను పట్టించుకోకుండా రోడ్డుపైన వ్యాపారాలు కొనసాగుతున్నాయి. వెంకటాపురం మేజర్ పంచాయతీ అధికారులు వెంకటాపురం పోలీస్ శాఖ సహకారంతో సోమవారం ఉదయం రోడ్డుకి ఇరువైపులు ఉన్న కూరగాయల దుకాణాల నుండి విక్రయాలు నిలిపివేశారు. దీంతో చిరు వ్యాపారులు , వారం రోజులు సమయం ఇవ్వాలని స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి తమ సమస్యలను విన్నవించారు. చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు న్యాయం చేయాలని, కూరగాయలు, ఆకు కూరలు వ్యాపారం చేసుకునేందుకు స్థలం చూపించాలని, వారం రోజులు సమయం ఇవ్వాలని దీనంగా పోలీస్ అధికారులను, పంచాయతీ అధికారులను వేడుకున్నారు..దీంతో వచ్చే సోమవారం నాటికి దుఖణాలు ఖాళీ చేయాలని, వారం రోజులు సమయం ఇచ్చారు. కాగా వెంకటాపురం మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం ఇరువైపు లో ఉన్న దుఖాణదారులకు, వారం లోగా ఖాళీ చేయాలని రెండవ పర్యాయం నోటీసులు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. నెల 10వ తేదీన మంత్రి సీతక్క వెంకటాపురం పర్యటన సందర్భంగా, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు వెంకటా పురంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం కొరకు నిధులు మంజూరు చేస్తున్నట్లు, ప్రజల హర్షధ్వానాల మధ్య మంత్రి సీతక్క ప్రకటించారు. ఈ నెలాఖరు నుండి ఎస్టిమేషన్లు, టెక్నికల్ పర్మిషన్, పరిపాలనపరమైన మంజూరు తదితర ప్రభుత్వపరమైన అనుమతులు చక చక ప్రక్రియలు పూర్తి చేయనున్నట్లు సమాచారం. రోడ్డు నిర్మాణం కాంట్రాక్టు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, మరికొద్ది వారాల్లో సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టే అవకాశం ఉందని, ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ రావడంతో, రోడ్డు కిరువైపులు ఉన్న రహదారి ఆక్రమణలు తొలగించే ప్రక్రియను ఆయా శాఖల సహకారంతో, మేజర్ గ్రామపంచాయతీ, అక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని వేగవంతంగా చర్యలు చేపట్టింది. చిరు వ్యాపారులు, ఇతర వ్యాపారులు తమకు ప్రత్యేకమైన ఏర్పాట్లు స్థలం చూపించాలని, ఈ సందర్భంగాఅధికారులకు వ్యాపారులు విన్నవించుకున్నారు. సెంటర్ లోని ప్రధాన రహదారి నుండి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లే విశాలమైన సిమెంటు రోడ్డుకు ఇరువైపుల తాత్కాలికంగా, కూరగాయలు ఆకుకూరలు అమ్ముకునే చిరు వ్యాపారులకు అవకాశం ఇయ్యాలని, ఈ సందర్భంగా చిరు వ్యాపారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు శివాలయం కంకల వాగు వద్ద నుండి నూగూరు పెట్రోల్ బంకు టు కంకలవాగు వంతెన వరకు సెంట్రల్ సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ ప్రతిపాదన అమల్లో ఉందని అధికార వర్గాల ద్వారా విశ్వాసనీయ సమాచారం

# గోవిందరావుపేటలో విషాద ఘటన

## - బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామపంచాయతీ నిర్ణయం

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్ 13:( ప్రజా ప్రతిభ )

గోవిందరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పసికందు అశ్విన్ నందన్ మృతి ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గ్రామంలో కోతులను చంపేందుకు బాలామృతంలో విష గుళికలు కలిపిన చర్యల నేపథ్యంలో, నిర్లక్ష్యంగా ఉంచిన ఆ పదార్థం పిల్లల చేతికి చేరడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.స్థానికంగా ఆర్ఎంపీగా సేవలందిస్తున్న ఇరుగు శ్రావణ్ గారి కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు ఆ పదార్థాన్ని బాలామృతంగా భావించి తీసుకోగా, చిన్నవాడు అశ్విన్ నందన్ విష గుళికలను మింగడంతో తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ మృతి చెందడం హృదయ విదారకం.ఈ సంఘటనపై గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్ఎంపీ సంఘం సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ పాలకమండలి, సంబంధిత అధికారులు సమగ్రంగా చర్చించి బాధ్యతను స్వీకరిస్తూ బాధిత కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించారు. తీసుకున్న నిర్ణయాలు ఇలా ఉన్నాయి: కుటుంబ పెద్ద (మృతుడి తండ్రి)కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు చర్యలుఇద్దరు ఆడపిల్లల పేరుతో ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున డిపాజిట్ ఏర్పాటుఇందిరమ్మ ఇల్లు మంజూరుప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా అదనపు ఆర్థిక సహాయం అందించడంఈ నిర్ణయాన్ని గ్రామ ప్రజలకు, నాయకులకు, కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో, గ్రామపంచాయతీ పాలకమండలి అంగీకారంతో చిన్నారి దహన సంస్కార కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలకు, నాయకులకు, ఆర్ఎంపీ మిత్రులకు తమకు అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

## - విద్యార్థుల్లో ఆనందం, ఉపాధ్యాయుల కృషికి ప్రశంసలు





ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

ములుగు జిల్లా కేంద్రంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నేటితో విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. గత నెల రోజులుగా నిర్వహించిన ఈ పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం పట్ల విద్యాశాఖ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ప్రతి సబ్జెక్ట్‌కు నాలుగు నుంచి ఐదు రోజుల విరామం ఇవ్వడం ప్రత్యేకంగా కనిపించింది. ఈ విరామ కాలం విద్యార్థులకు సమయానుకూలంగా పునశ్చరణ (రివిజన్) చేసుకునే అవకాశం కల్పించడంతో, వారు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయగలిగారని విద్యార్థులు తెలిపారు.పరీక్షలు పూర్తయ్యాక విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, గ్యాప్ సమయం వల్ల ప్రతి సబ్జెక్ట్‌ను బాగా సిద్ధం చేసుకుని పరీక్షలకు హాజరయ్యామని చెప్పారు. ఈ విధానం వల్ల పరీక్షలపై భయం తగ్గి, ఆత్మవిశ్వాసంతో రాయగలిగామని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మరియు విద్యాశాఖ తీసుకున్న చర్యలు ప్రశంసనీయమని తెలిపారు. ముఖ్యంగా పరీక్షల మధ్య ఇచ్చిన విరామం విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషించిందని అభిప్రాయపడ్డారు.పరీక్షల నిర్వహణలో జిల్లా విద్యాశాఖ అధికారులు, కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, పర్యవేక్షకులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో పని చేసి ప్రశాంత వాతావరణాన్ని కల్పించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఏర్పాటు చేశారు.విద్యార్థులు పరీక్షల అనంతరం ఫలితాలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ, తమ కృషికి తగిన ఫలితాలు వస్తాయని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై ఇంటర్‌మీడియట్ లేదా ఇతర కోర్సుల ఎంపికపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం, విద్యాశాఖ ముందుచూపుతో చేపట్టిన ప్రణాళికలు, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాయి. అని ఆనందం వ్యక్తం చేశారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా...

## తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

## గ్రామ సర్పంచ్ కనకచంద్రం





మద్దూరు ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం మాట్లాడుతూ రోడ్డు ఇరుపక్కల చెత్త లేకుండా చూసుకోవాలని మూలమలుపుల వద్ద చెట్లు పొదలు ఉంటే తొలగించాలని మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వ కుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి ప్రజల సహకారంతో ఊరి అభివృద్ధి అవుతుంది కాబట్టి అందరూ సహకరించాలని ప్రజలను కోరారు. వార్డు సభ్యులు గ్రామ ప్రజలందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రజియా, వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ దాసరి కళావతి, సి ఏ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో గీతాంజలి విద్యార్థుల విజయ బేరి

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 12 ప్రజా ప్రతిభ

ఆదివారం వెలువడిన ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాలలో, నల్గొండ పట్టణంలోని గీతాంజలి కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 100 శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు రాణించడంతో కళాశాల యాజమాన్యం సంతోషాన్ని వ్యక్తం చేశారు. హలో కళాశాల విద్యార్థులు రాష్ట్ర జిల్లా స్థాయి ర్యాంకులు సాధించడం పట్ల ఆనందంగా ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి ఫలితాలు సాధించడం పట్ల కళాశాలతో పాటు తల్లిదండ్రులకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని అన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో హర్షిత 994, వీ శ్వేత 993, ఆర్ ప్రగణిత 993, బి శ్రీవిద్య 992, కే ఉమారాణి 992, ఎస్ సాయి మాధురి 991, కే నిఖిల్ కుమార్ 991 ఎస్ జగదీష్ 990 లతో మరియు బైపీసీ లో ఆర్ ప్రవళిక 988, కేరోనిక రాని 908, డి చరణ్ తేజ 987,టి సిద్దు 981, ఎం మంజుల 981,ఎల్ మీనా 980, మార్కులు సాధించారు. లిప్రథమ సంవత్సరం ఫలితాలలో, ఎంపీసీలో సిహెచ్ సందీప్ రెడ్డి 466 షేక్ సానియా 466, ఎస్ తులసి 466, ఎన్వంశీ 465, బి శైలజ 465,మరియు బైపీసీలో వి నవ్య 437, కే అంజలి 436, సిహెచ్ వరలక్ష్మి 436, ఎం అనూష 436, జి హాని వర్షిత 435, మార్కులు సాధించారు.




## బడిబాట కార్యక్రమం

# నిర్వహించిన రేబర్తి ఉపాధ్యాయులు



మద్దూరు ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ/జాకబ్,

మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాల పరిధిలోగల ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చంద్రభాను ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమ టీం సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, నరసింహులు, మల్లేశం, ప్రశాంత్ కలిసి రేబర్తి కాంప్లెక్స్ సముదాయంలో గలిగిన పాఠశాలలను సందర్శించి పాఠశాలలో ఐదవ తరగతి మరియు ఏడవ తరగతి చదువుచూన్న విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేబర్తిలో చేర్పించాలని,ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సౌకర్యాలను వినియోగించుకుని ఉన్నతమైన, నాణ్యమైన విద్యను అభ్యసించాలని, ప్రజా పాలనలో భాగంగా జరుగుతున్న ఈ బడిబాట కార్యక్రమం నేటి నుండి (13 నుండి 19 వరకు) ప్రత్యేక బడిబాట కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు,గ్రామ రాజకీయ నాయకులు మరియు పెద్దలు అందరూ కలిసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా విద్యార్థులను చూడాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల రేబర్తి ఉపాధ్యాయులు కనకయ్య, భాస్కర్, శ్రీనివాస్, ఎస్సీ బీసీ కాలనీలో ఫర్జానా రాజశేఖర్ ప్రాథమికోన్నత పాఠశాల వల్లంపట్లలో రజిత ప్రాథమిక పాఠశాల వంగపల్లిలో రాజిరెడ్డి సుమలత తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడి రిమాండ్



మద్దూరు ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ/జాకబ్,

దూల్మిట్ట మండల పరిధిలో తేదీ 11-4-2026 రోజునా మధ్యాహ్నం 1.00 గంటలకు బాలిక (11)ను శరీరకంగా అనుభవించాలని ఆమెను 50 రూపాయలు ఇస్తా రమ్మని అనగా సదరు బాలిక వాళ్ళ అమ్మమ్మకు ఇదే విషయం చెప్పగా బాలిక అమ్మమ్మ దరఖాస్తు ఇవ్వగా పోక్సో కేసు నమోదు చేసి ముద్దాయి జంగు రమేష్ ను 13-4-2026 రోజున ఉదయం అరెస్ట్ చేసి జ్యూడిషల్ రిమాండ్ కోసం కోర్ట్ లో హాజరు పరిచినట్లు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాయి 2022 సంవత్సరము లో ఒక బాలికను వేదిశీచగా పోక్సో కేసు అయి 7 సంవత్సరాలు జైలు శిక్ష పడింది,బెయిల్ మీద బయటకు వచ్చినట్లు ఎస్సై తెలిపారు.ం

## భద్రాచల ముత్యాల

# తలంబ్రాల పంపిణికి శ్రీకారం

### గ్రామ, గ్రామాన మారు మ్రోగనున్న రామనామం

### కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న అందరికి అందిస్తాము

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాల పంపిణికి శ్రీకారం చుట్టనున్నట్లు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సోమవారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల దేవస్థానం వారు రామకోటి సంస్థకు అందించిన 100కిలోల ముత్యాల తలంబ్రాలు త్వరలో గజ్వేల్ కు చేరుకొనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపి గ్రామ, గ్రామాన కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న లక్షల మంది భక్తులకు ఉచితంగా పంపిణికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. మరో సారి గ్రామ, గ్రామాన రామ నామం మారు మ్రోగనుందన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం

## .బైపీసీ విభాగము లో 995,994 ఎంపీసీ విభాగం లో 992 ,991 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు

నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 12 ప్రజా ప్రతిభ

రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ పీజేసీ బ్రాంచ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించారు. ఎంపీసి ఫస్ట్ ఇయర్ లో జీలకుంట్ల నమిక (2650102662), ఆకవరం శివాని (2650104054)విద్యార్థినులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకు సాధించారు. అదే విధంగా కొలగట్ల నవనీత (2650104924)కు 466, శీలం నిశాంత్ (2650100801)కు 465, శ్రీ చరణ్ (2650100860)కు 465, కొప్పు కృత్య(2650104201)కు 465, జోగు మధు కిషోర్ (2650101502) 465 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. అదే విధంగా బైపిసి ఫస్ట్ ఇయర్ లో పసుపులేటి కిర్తన(2650102822)440 మార్కులకి గాను 437 మార్కులు సాధించి స్టేట్ అత్యుత్తమ ర్యాంకు సాధించింది. అదే విధంగా కన్నెకంటి శ్రీనిధి (2650104291)436, వేముల వికాస్ (2650101813)కి 434, మేక సౌమ్య (2650106629) 432 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను నర్సింగ్ సాయి కిరణ్ (2650204298) 995 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు సాధించారు. అలకుంట్ల అనూష (2650204459)కు 994, ఎంపీసీ విభాగంలో ఎర్ర మాద జ్ఞానేశ్వర్ (2650205668) 992 మార్కులు సాధించాడు. వీరమళ్ళ రమ్య (2650205302)991, కాసర్ల శ్వేత(2650205013)కు 990, గంధమల్ల విష్ణు వర్ధన్(2650203954)988, పువటి సాయి ప్రతాప్ (2650200355) 987 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఏనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి సీఈఓ సురేందర్ రెడ్డి, ఎకడమిక్ డీన్ భరత్ రెడ్డి నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ మనోజ్ రెడ్డి అధ్యాపకులు అభినందించారు.



# ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు తప్పనిసరి ధరించాలి

## మునగాల సీఐ రామకృష్ణారెడ్డి

నడిగూడెం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

ద్విచక్రవాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా “అరైవ్--ఎలైవ్” నినాదంతో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం నడిగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 18 వరకు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రహదారి ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణమని పేర్కొన్నారు. అతివేగం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవాలని, సెల్ఫ్ డ్రైవింగ్‌పై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులను కోరారు. ప్రమాదాల వల్ల కుటుంబాల్లో విషాదం నెలకొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సోమపంగు సూరయ్య, ఎంపీడీవో మాల్సూర్ నాయక్, ఎస్సై జి. అజయ్ కుమార్, ఏపీఎం దుర్గాప్రసాద్, ఏవో మల్సూర్, పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు, ఆర్ఐ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జిపిఓ కోటయ్య, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

నడిగూడెం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మరో కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయిస్తే, ఎ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389, కామన్ గ్రేడ్‌కు రూ. 2369 ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. అదనంగా రూ. 500 బోనస్ కూడా అందించనున్నట్లు వెల్లడించారు.రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు 48 గంటలలోపు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని ఆమె స్పష్టం చేశారు.దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.ధాన్యం విక్రయించే రైతులు పట్టాదార్ పాస్‌బుక్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. అలాగే ధాన్యంలో తేమ, మట్టి, ఇతర మలినాలు లేకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్, కాగిత రామచంద్రపురం సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య, కేశవాపురం సర్పంచ్ గోసుల రాజేష్, తహశీల్దార్ సోమపొంగు సూరయ్య, ఎంపీడీవో మాల్సూరు నాయక్, ఎస్సై అజయ్ కుమార్, ఏవో గోలి మల్సూర్, ఏపిఎం దుర్గాప్రసాద్, ఆర్ఐ గోపాలకృష్ణ, ఏఈఓలు నిమ్మ పిచ్చయ్య, రేణుక, పిఎసిఎస్ ఇన్‌చార్జ్ చంద్రకళ, సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, సెంటర్ ఇన్‌చార్జ్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుండు శీను, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, దోసపాటి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్, లింగారెడ్డి, ఉపేందర్, కాసాని గోపీనాథ్, కాసాని శివకృష్ణ, గుండు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని పాదయాత్ర

## ఘన స్వాగతం పలికిన మాజీ కౌన్సిలర్: కోడి వెంకన్న

చండూరు, ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ):

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కాలని కాంక్షిస్తూ, ఆయన వీరాభిమాని, నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన ముష్టిపల్లి లింగస్వామి చేపట్టిన పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది. ముష్టిపల్లి గ్రామం నుండి నల్గొండ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర దేవస్థానం వరకు ఈ యాత్ర సాగుతోంది.లింగస్వామి చేపట్టిన ఈ పాదయాత్ర సోమవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. చండూరు మండల కేంద్రానికి చేరుకున్న యాత్రకు స్థానిక మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న ఘన స్వాగతం పలికి, తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాజగోపాల్ రెడ్డి సేవలను గుర్తించి అధిష్టానం ఆయనకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆకాంక్షించారు.రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇచ్చేలా కాంగ్రెస్ అధిష్టానం మనసు మారాలని కోరుతూ.. లింగస్వామి చెరువుగట్టు గుట్టపైకి మోకాళ్ల ద్వారా వెళ్లి స్వామివారిని దర్శించుకోనున్నారు. తన నాయకుడిపై ఉన్న అచంచలమైన అభిమానంతో ఆయన ఈ కఠినమైన మొక్కును చెల్లించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో లతీఫ్ పాషా, సరికొండ వెంకన్న, మహమ్మద్ జానీ, యాదగిరి ,పలువురు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన అనుచరులు, అభిమానులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో తమ మద్దతును తెలుపుతున్నారు.



# భవాని ప్రసాద్ సేవలు చిరస్మరణీయం

## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అయితరాజు నాగరాజు

గుర్రంపోడు ఏప్రిల్ 13 :ప్రజా ప్రతిభ



సిద్ధాంతం కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడు కొండ భవాని ప్రసాద్ ఆయన మరణం నిజంగా తీరని లోటని నల్లగొండ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అయితరాజు నాగరాజు అన్నారు.విద్యార్థి దశ నుండి సమాజ సేవలో ఉండి, అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం.నిత్య కృషీవలుడు నిస్వార్థ సేవకుడు,ఏబీవీపీ గడ్డపై ఎదిగిన పోరాట కెరటం ప్రజా పక్షాన నిలిచిన గొంతుక, నేడు మూగబోయిందంటే నమ్మలేకున్నాం.పదవులు మారుతున్నా పద్ధతి మారని నాయకత్వం ,ఓబీసీల గొంతుకై నిలిచిన ధీరత్వం నీ భౌతిక కాయం మట్టిలో కలిసినా,నీ సేవలు మాత్రం ప్రజా హృదయాల్లో చిరస్మరణీయం.నల్గొండ జిల్లా బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం,కష్టాల్లో ఉన్నవారికి నీవే ఓ భరోసా అకస్మాత్తుగా వెళ్ళిపోయావు కానీ.మా జ్ఞాపకాల్లో ఎప్పటికీ నువ్వు ప్రసాద మూర్తివే.

# మహిళా సమస్యల పైన నిరంతరం పోరాడేది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం

## ఐద్వాజిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ



చౌటుప్పల్ ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ)

ఈరోజు చౌటుప్పల్ పట్టణంలో 12వ వార్డుల అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వం చేర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ....అన్ని మండలంలో గ్రామంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి మహిళకు 2500 ఇస్తానని ఇవ్వలేదు.చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు ఇవ్వలేదు.అవి ఎప్పుడు ఇస్తారు అని అన్నారు.మహిళా సమస్యలపైన నిరంతరం పోరాడేది అఖిల భారత ప్రభుత్వం మహిళా సంఘం అని మహిళలు విద్వాలో అధిక సంఖ్యలో చేరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వరు రామేశ్వరి పట్టణ నాయకురాలు చింతల రజిత,సుజాత,ప్రశాంతి,లావణ్య,అమరావతి,ఉష,శ్రావణి,సరిత తదితరులు పాల్గొన్నారు...ద

# 99 రోజుల ప్రణాళిక భాగంగా గ్రామపంచాయతీ ఆవరణంలో

## హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించినబడింది



చౌటుప్పల్, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ)

99 రోజుల ప్రణాళికలలో భాగంగా ఎన్ సి డి స్కానింగ్, టిబి ముక్త్,భారత్ అభియాన్ జనరల్ హెల్త్ చెకప్ మరియు ఎక్స్రా తీయుట వంటి కార్యక్రమాలు గ్రామపంచాయతీ కార్యాలయఆవరణంలో సర్పంచ్ గిర్కటినిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప సర్పంచ్ మీసాల నరసింహ,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి,డివై,డి ఎం హెచ్ ఓఎల్ యశోద,సి హెచ్ ఓ నరసింహారెడ్డి,ఎంపీహెచ్ యు సత్యనారాయణ,మదన్మోహన్,టిసిఎల్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ జయంత్,దేవిక,ఆశాలు మొదలగు వారు పాల్గొన్నారు.ఈ హెల్త్ చెకప్ మరియు ఎక్స్రేడ్ లను 100 మందికి పైగా గ్రామ ప్రజలు ఉపయోగించుకున్నారు.

# కర్విరాల గ్రామంలో ఆడపిల్లల పుట్టుకకు ప్రోత్సాహం

## ప్రతి ఆడశిశువుకు రూ.5000 ఆర్థిక సహాయం

## సర్పంచ్ పార్వతమ్మ వినూత్న నిర్ణయం

నడిగూడెం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):



అంబేద్కర్ జయంతి సందర్భంగా నడిగూడెం మండలంలోని కర్విరాల గ్రామ పంచాయతీ పరిధిలో మహిళల అభ్యున్నతికి దోహదపడే కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ వెంకటాచారి ప్రకటించిన హామీతో ఇకపై గ్రామంలో పుట్టే ప్రతి ఆడపిల్లకు రూ. 5,000ల ఆర్థిక సహాయం అందించనున్నారు.ఈ పథకం నేటి నుంచే అమల్లోకి రానున్నది.ఈ వినూత్న చర్య ద్వారా ఆడపిల్లల పుట్టుకకు ప్రోత్సాహం కల్పించడంతో పాటు మహిళల సాధికారతకు గ్రామ పంచాయతీ తన కట్టుబాటును చాటుతోంది. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ ప్రజలు హర్షాతిరేకంగా స్వాగతిస్తూ అభినందిస్తున్నారు.

# ఉపాధి హామీ,కార్మికుల సమస్యల పరిష్కారం

## కోసం ఈ నెల 20,21 తేదీలలో ఎంపీడీవో ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న ధర్నాలను జయప్రదం చేయండి.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపు

చౌటుప్పల్,ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ)

ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం,మోడీ తీసుకొచ్చిన విబి–జి రాంజీ చట్టం రద్దు చేయాలని కోరుతూ ఈనెల20,21తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ఎంపీడీవో ఆఫీసుల ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని నరసింహా పిలుపునిచ్చారు.

సోమవారం చౌటుప్పల్ మండలపరిధిలోని పెద్ద కొండూరు గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వమెన్నో పోరాటాల ఫలితంగా తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వర్యం చేసి,రద్దు చేసి నూతనంగా జి రామ్ జి చట్టాన్ని తెచ్చి కార్మికుల పుట్టలు కొడుతున్నారని,విమర్శించారు.చట్టంలో ఉన్న హక్కులు తీసి భూస్వాముల మీద,పెట్టుబడిదారుల మీద ఆధారపడి విధంగా ఈ నూతన చట్టం ఉన్నదాన్ని తెలిపారు.ఈ కేవైసీ పేరుతో కూలీలను పనికి బందు చేస్తున్నారని విమర్శించారు.పనికి పోతే డబ్బులు రావని,సరియైన వేతనం రాదని,పని ప్రదేశంలో నీడ లేదని,టెంటు లేదని,తాగడానికి నీళ్లు లేవు అని,మెడికల్ కిట్టు లేవని,బీమా సౌకర్యం లేదని,కార్మికులు భయపడుతూ ప్రాణాలు అరచేతుల పెట్టుకొని ఉపాధి పనులకు వెళ్తున్నారని అన్నారు.మోడీ ప్రభుత్వం ఒక రకంగా పేదలను ఉపాధి దూరం చేయడానికి ఈ జి రాంజీ చట్టం తెచ్చారని అన్నారు.దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,వ్యవసాయ కూలీలు,నూతన చట్టాన్ని రద్దు చేయమంటే ఎందుకు చేయడం లేదని మోడీ ప్రభుత్వం ప్రశ్నించారు.పోరాడి సాధించుకున్న ఉపాధి చట్టాన్ని తిరిగి నిలబెట్టుకోవాలంటే నూతన చట్టం రద్దు కావాలంటే కార్మికులందరూ ఐక్యతంగా సంఘటితంగా ఈనెల20,21తేదీలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నరసింహ ఉపాధి హామీ కార్మికులను కోరారు.ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు అధ్యక్షత వహించగా కమిటీ సభ్యులు మానే సాలయ్య,యాట బాలరాజు,నేరడి మహేష్,జంగం అంజయ్య,గువ్వల చంద్రయ్య,నీల శ్రీను,కొంతం శ్రీనివాస్ రెడ్డి,సత్తమ్మ తో పాటు పెదకొండూరు గ్రామంలో జక్కిడి రమణారెడ్డి,బాల్ రెడ్డి,రవీందర్ రెడ్డి,గూడూరు బాల్రెడ్డి,సంజీవ రమేష్,దోతికేతమ్మ,జక్కిడి. కమలమ్మ,పాత అండాలు,గుండెబోయిన పద్మ,బాలమణి తదితరులు పాల్గొన్నారు...





# తాసిల్దార్‌ను సన్మానించిన సర్పంచ్ రాజేష్



నడిగూడెం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

మండల నూతన తాసిల్దారిగా బాధ్యతలు స్వీకరించిన సూరయ్యను సోమవారం కేశవపురం సర్పంచ్ గోసుల రాజేష్ సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్,ఆర్ఐ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# గుర్రంపోడు మోడల్ స్కూల్ విద్యార్థిని ఘనత ఇంటర్ ఫలితాల్లో

## 957 మార్కులతో పోలే స్వాతి ప్రభంజనం

గుర్రంపూడు ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ )



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో గుర్రంపోడు మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పోలే స్వాతి అద్భుత ప్రతిభ కనబరిచారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో ఎంపీసీ ( ఎంపీసీ) విభాగంలో స్వాతి 1000 మార్కులకు గాను ఏకంగా 957 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్‌గా నిలిచారు.గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యాసంస్థలో చదువుకుంటూ కార్పొరేట్ కాలేజీలకు దీటుగా మార్కులు సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. స్వాతి సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు తోటి విద్యార్థులు ఆమెను ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయుల కృషి, పట్టుదలే కారణం తన విజయంపై స్వాతి స్పందిస్తూ.. ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ మార్కులు సాధించగలిగాను. క్రమం తప్పకుండా చదవడం, సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవడం వల్ల ఈ ఫలితం దక్కింది" అని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేస్తానని ఆమె పేర్కొన్నారు.మండలంలోని పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు స్వాతి కు మరియు ఆమె కుటుంబ సభ్యులకు అభినందనలు తెలుపుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్వాతి ఒక స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఆన్లైన్ సర్వీస్‌ని ప్రారంభించిన

## పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజుసత్యం





చౌటుప్పల్,ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ)

చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఈరోజు ఎస్ వి ఆన్లైన్ సర్వీస్ దుకాణమును పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం వారు ప్రారంభించారు.సత్యం వారు మాట్లాడుతూ యువత చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వతగా ఉపాధి ఏర్పాటు చేసుకొని తాము చేసుకుంటూ మరో 10 మంది యువకులకు ఉపాధి కల్పించాలని కోరారు.పంతంగి ఉప సర్పంచ్ బోయ సదానందం,శ్వేత వారు ఏర్పాటు చేసిన ఎస్వి ఆన్లైన్ దుకాణమును ఈరోజు ప్రారంభించారు.ఈ సర్వీస్ ని చౌటుప్పల్ గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చప్పిడి వెంకట్ రెడ్డి,పాలకుల జంగయ్య,వెంకటేష్,లింగారెడ్డి,రామకృష్ణారెడ్డి,చినకానీ మల్లేశం,బోయ రామచంద్రం,బోయ మల్లేశం,శాంతి కుమారి,మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



చండూరు, ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ):

చండూరు మున్సిపాలిటీ పరిధిలో సోమవారం రోజు రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా చండూరు పట్టణంలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని, చండూరు మండలం పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదం కు గల కారణాలను తెలుసుకొని భవిష్యత్తులో రోడ్డు ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చండూరు సిఐ , ఎమ్మార్వో , మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ , కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొనడం జరిగింది. చండూరు మండలం పరిధిలో అన్ని గ్రామాలలో పోలీస్ వి పి ఓ లు నిర్వహించినారు ముఖ్యాంశాలు :గ్రామంలో రోడ్ల సమస్యలు పరిష్కరించడం,గుంతలు పూడ్చడంతెరిచి ఉన్న బావులు మూయించడం,రోడ్ల పక్కనున్న పొదలు తొలగించడంరోడ్డు భద్రతపై అవగాహన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయడం.

# సామాజిక న్యాయ పోరాట యోధుడు బిపి మండల్

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం మరియు బి.పి. మండల్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు, మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వరి ప్రసాద్ మండల్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పోరేటర్ మరియు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సుభాష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కేంద్రంలోని బి.పి. మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.పి. మండల్ గారు భారతదేశంలో సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమైనదని అన్నారు. ఆయన అధ్యక్షతన ఏర్పడిన మండల్ కమిషన్ నివేదిక దేశ రాజకీయ, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు కావడానికి ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. అలాగే ఓబీసీ లు విద్య, ఆర్థిక, సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందడానికి ఆయన కమిషన్ సూచనలు ఇచ్చిందని అన్నారు. మండల్ కమిషన్ నివేదికలోని అన్ని అంశాలను అమలు చేసినప్పుడే ఓబీసీలు సామాజికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక వెనుకబాటుతనాన్ని గుర్తించడానికి కులగణనను నిర్వహించడానికి ఆయన సూచనలే మార్గదర్శకమని అన్నారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కష్టపడి చదవడం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగడం, అణగారిన వర్గాల కోసం కట్టుబడి పనిచేయడం వంటి విలువలను ఆయన జీవితం మనకు నేర్పుతుందని అన్నారు. బి.పి. మండల్ గారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడానికి ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.బిపి మండల్ గారి జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మరియు విగ్రహ కమిటీ సభ్యులు తరాల పరమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్వీ యాదవ్, వోలి సమీర్ కుమార్, గుండెబోయిన జానయ్య యాదవ్, దొంగరి యాదగిరి, దుడుకు లక్ష్మీనారాయణ, మునాసు ప్రసన్న, పుట్ట వెంకన్న, జనార్దన్, గొడ్డేటి నర్సింహ యాదవ్, చిట్టబోయిన లింగయ్య యాదవ్, బత్తుల నాగార్జున్, అల్లి సతీష్ యాదవ్, నల్లబోతు సురేష్, దగ్గు రవి, సుంకరబోయిన శివకుమార్, వివిధ బీసీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాపని వెంకటరమణ, గడ్డం శ్రీనివాస్, రాందాసు, బెల్లి కృష్ణమూర్తి, బీసీ సంఘాల నాయకులు, ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయన సేవలను స్మరించుకున్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

## - ప్రతి ఒక్కరు ప్రయాణం చేసేటప్పుడు హెల్మట్,సీట్ బెల్ట్ ధరించాలి

## - ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

## - తీదేడు గ్రామ సర్పంచ్

చింతపల్లి ఏప్రిల్ 13:( ప్రజా ప్రతిభ )

ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లో హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని తీదేడు గ్రామ సర్పంచ్,గ్రామ భద్రత కమిటీ చైర్మన్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ భ్రదత కమిటీ నిర్వహణ, రోడ్డు భద్రత ప్రమాణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో రోడ్ల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు మాదగోని కృష్ణ గౌడ్,సందె లక్ష్మయ్య,మర్ల యాదగిరి,గ్రామ పోలీస్ అధికారి విజయ్,టీచర్ శ్రీరాములు,ఆశావర్కర్ గంటెల భాగ్యమ్మ,ఆర్.యం.పి డాక్టర్ సందె శ్రీశైలం,గ్రామ పెద్దలు మద్రు రామారావు, తిరుమణి పాపయ్య,సిమర్ల శ్రీను యాదవ్,దాసరి ముత్తయ్య,రెడ్డి పరమేష్,ఇడమోని శ్రీను,వీరమల్ల వెంకటయ్య,వలమోని వెంకటయ్య,వలమోని యాదగిరి,శివర్ల రమేష్,శివర్ల రాములు,గుణమోని శ్రీను,పంబాల చెన్నయ్య,సందె దేవయ్య,శివర్ల నర్సింహా, బొడ్డు నర్సింహా,రాశిక మల్లయ్య, జక్కుల రాములు,వల మోని నర్సింహా,రాశిక రాములు,ఎల్ల య్య, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా కొనసాగించాలి

## మండల ప్రత్యేక అధికారి వి. శ్రీధర్ రెడ్డి

పెన్ పహాడ్, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ):

వడ్ల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా వేగంగా కొనసాగించాలని డీఎం పౌరసరఫరాలు శాఖ, మండల ప్రత్యేక అధికారి వి. శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతరం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీడీవో జానయ్య తో కలిసి పాల్గొన్న ఆయన గ్రామ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి కొనుగోలు నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, రైతులకు ఇబ్బందులు కలిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

# ఘనంగా ప్రారంభమైన "అరైవ్ అలైవ్"కార్యక్రమం..

### రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..

### రాష్ట్ర గౌరవ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజా ప్రతిభ ):-

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" (అరైవ్ అలైవ్) కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, నేతృత్వంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న ఈ అవగాహన వారోత్సవాల మొదటి రోజున, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ప్రాణం విలువైందని, రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నిబంధనలు అమలు చేయడం వల్ల మాత్రమే కాకుండా, ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే ప్రమాదాలను అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు కేవలం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ వాడటం వంటి చిన్నపాటి నిర్లక్ష్యాలే పచ్చని కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ



స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే "అరైవ్ అలైవ్" ప్రధాన ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఇతర శాఖలు సమన్వయంతో పని చేస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన 8 నుండి 9 మంది సభ్యులతో 'గ్రామ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలను' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, డాక్టర్లు, అంగన్‌వాడీ ఆశా వర్కర్లు, యువజన సంఘాలతో పాటు కనీసం ముగ్గురు మహిళా సభ్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, వీరంతా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఎస్ హెచ్ ఓ ఎంపీడీఓ తమ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, తెరిచి ఉన్న బావులను మూసివేయడం, రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించడం వంటి పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టాలని ఆదేశించారు. ట్రాక్టర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా చీకటి ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం రోడ్ల సమతలీకరణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రచారం కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, సమాచారాన్ని వేగంగా చేరవేస్తామని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు, నిబంధనల పాటింపునకు సంబంధించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమ శంకర్ ప్రసాద్ ,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,వికారాబాద్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ , స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర పోలీస్ అధికారులు, వివిధ శాఖల సమన్వయకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నివారణే

## అరైవ్ - అలైవ్ లక్ష్యం: ఎస్సై గోపికృష్ణ



పెన్ పహాడ్, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ):

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎస్ఐ గోపికృష్ణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పోలీస్, రవాణా, ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు భద్రతపై మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు నవిత, విక్రమ్, సతీష్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రచారమే కాకుండా ప్రయాణించే ప్రతి ఒక్కరు సురక్షితంగా ఇంటికి చేరడం ముఖ్యం అనే సందేశాన్ని ప్రజలకు తెలియపరిచారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్, కారు నడిపే వాహనదారులు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని కోరారు. ఈ చలాన్, నియమాల ఉల్లంఘన పై చర్యలు, మద్యం సేవించి వాహనం నడపడం, ప్రమాదకర మలుపులు, ప్రదేశాలపై అవగాహన, ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ పై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వగ్గు రవి, కార్యదర్శి నాగరాజు, సీనియర్ సిటిజన్ రంగనేని లక్ష్మీకాంతరావు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, వంశీ, రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబార్ శ్రవణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి



పెన్ పహాడ్, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):

మండలంలోని దూపహాడ్ గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్ తగిలి రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. బాధితుడు గ్రామానికి చెందిన రైతు దొంగరి మురళయ్య సోమవారం తన పాడి గేదెలను మేపడానికి తీసుకువెళ్తుండగా దొంగరి భద్రయ్య పొలం వద్ద విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు.కళ్లముందే పాలిచ్చే గేదెలు ప్రాణాలు కోల్పోవడంతో రైతు మురళయ్య కన్నీరుమున్నీరయ్యారు.మృతి చెందిన గేదల విలువ సుమారు రెండు లక్షల రూపాయల పైనే ఉంటుందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, తమను ఆదుకోవాలని బాధిత రైతు కన్నీటి పర్యంతమయ్యాడు.ద

### మహనీయుల ఉత్సవాలలో పాల్గొన్న

## ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(ప్రజా ప్రతిభ):-

నవాబుపేట్ మండల పరిధిలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పాల్గొనడం జరిగిందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రవికుమార్ మాట్లాడుతూ. మహనీయుల జయంతియులను మండలంలో ఎంత ఘనంగా జరుపుకోవడం బాబు జగ్జీవన్ రామ్ జయంతి, మహాత్మా జ్యోతిరావు పూలే అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండలంలో ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని తెలిపారు మహనీయుకు జయంతి ఉత్సవాల సందర్భంగా మండలంలోని ఉత్సవాల్లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ ఇంచార్జ్ చిట్టి గిద్ద కిష్టయ్య, నవాబు పేట్ మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ సుధాకర్, మండల నాయకులు, అంజయ్య ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ లక్ష్మణ్, శ్రీహరి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

### 12 ఏళ్లుగా హెల్మెట్ అలవాటు...

## గ్రామానికి ఆదర్శంగా నిలిచినా రాములు

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 13(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



మెదక్ జిల్లా లోని నంద గోకుల్ గ్రామానికి చెందిన రాములు (80) అనే వ్యక్తి గత 12 సంవత్సరాలుగా ద్విచక్ర వాహనం నడిపే ప్రతిసారి హెల్మెట్ ధరించడం ద్వారా ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్న దూరం అయినా, పెద్ద ప్రయాణం అయినా భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆయన నిరంతరం హెల్మెట్ వినియోగాన్ని కొనసాగిస్తున్నారు. రోడ్డు భద్రతపై ఆయన చూపుతున్న చిత్తశుద్ధి గ్రామస్థులకు ప్రేరణగా మారింది. ఈ సందర్భంగా నిర్వహించిన "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు రాములను అభినందించారు. హెల్మెట్ వినియోగంలో క్రమశిక్షణ పాటిస్తున్నందుకు శాలువాతో సన్మానించి, మెమెంటో అందజేశారు. ప్రాణరక్షణలో హెల్మెట్ కీలకమని, ప్రతి ఒక్కరూ రాములను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇటువంటి వ్యక్తుల వలన సమాజంలో చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు.

# మహనీయుల విగ్రహాలు భావి తరాలకు స్ఫూర్తి

### నవాబు పేట్ లో ఘనంగా అంబేద్కర్ ఉత్సవాలను జరుపుకున్న అంబేద్కర్ సంఘం నాయకులు నాయకులు..

### ఉత్సవంలో పాల్గొన్న. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ..

### తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..

### చేవెళ్ల శాసనసభ్యులు కాల యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాలు జరిపారు.





వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజా ప్రతిభ ):-

మండల పరిధిలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఉత్సవాలలో భాగంగా నేడు నిర్వహించే జయంతి ఉత్సవాలలో భాగంగా 13న జరిగిన భారీ ర్యాలీలో పాల్గొన్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేవెళ్ల ఎమ్మెల్యే ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న యాదయ్య వారు మాట్లాడుతూ మహనీయుల అభ్యున్నతికై అణగారిన



వర్గాలకు మహా గొప్ప దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు ఎందరో మహానుభావులు త్యాగం చేసిన దేశం మనదని అందులో మొదటగా బలహీన వర్గాలకు అభిజ్ఞతకై ప్రతి భారత పౌరుడికి హక్కుల ఈ కార్యక్రమంలో గురించి తీసుకొచ్చిన గొప్ప సంస్కరవేత మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. అదే విధంగా అంబేద్కర్ రచించిన రిజర్వేషన్లు మాల మాదిగలకు ఎంతో హక్కులను కల్పించడంలో ఆయన కృషి ఉందని తెలిపారు. దేనితో పాటు అన్ని కులాలు సమాంతరంగా జీవించాలని దేశంలో ఎలాంటి కులాలకు గొడవలకు మత ఘర్షణలకు తావు లేకుండా జీవోలను తీసుకురావడం జరిగిందని తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన జీవోలను అనుసరిస్తూ అణగారిన జీవితాలను వెలుగు నింపిన గొప్ప దేవుడని అన్నారు అదేవిధంగా మొట్టమొదట బాబు జగ్జీవన్ రామ్ ఎస్సీ రిజర్వేషన్ తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారని అందులో భాగంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు ఈ కార్యక్రమంలో. ప్రజా ప్రతినిధులు మండల అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ రకాల శాఖలలో ఉన్న నాయకులు అధికారులు ప్రజలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

### నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రాణాంతకం.

### నంద గోకుల్ మెదక్ జిల్లాలో ఆదర్శ గ్రామం: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 13(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఈ నెల 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నిజాంపేట్ మండలంలోని మరుమూల గ్రామమైన నంద గోకుల్‌లో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి వినూత్నంగా స్పందిస్తూ అతిథులకు స్వాగతం పలికారు. గ్రామంలో ద్విచక్ర వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొని అతిథులను ఆహ్వానించడం జరిగింది. హెల్మెట్ ప్రాణరక్షణలో ఎంత ముఖ్యమో గ్రామస్థులు ఈ ర్యాలీ ద్వారా చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న శాతం ఎక్కువగా ఉందని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు అధికంగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. "ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదు" అనే విషయాన్ని గుర్తుంచుకుని అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరి ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు ఎవరూ అతీతులు కారని, నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలను తప్పించుకోలేమని తెలిపారు. మరుమూల గ్రామమైన నంద గోకుల్‌లో ప్రతి ఒక్కరూ హెల్మెట్ కలిగి ఉండడం అభినందనీయమని గ్రామ ప్రజలను ప్రశంసించారు. ఈ గ్రామాన్ని మెదక్ జిల్లాలో ఆదర్శ గ్రామంగా కొనియాడారు. ఎవరైనా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే రూ. 500 జరిమానా విధించాలని గ్రామ సభ తీర్మానించింది. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, నిజాంపేట్ ఎస్ఐ రాజేష్, ఎంపీడీఓ రాజీ రెడ్డి , ఎంఆర్ఓ శ్రీనివాస్, స్పెషల్ ఆఫసర్ దేవ్ కుమార్, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# జనగణన కోసం సూపర్ వైజర్లు ఎన్యూమరేటర్ల నియామకం పూర్తి

## జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్







మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 13.(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

జిల్లాలో జరగనున్న జనగణన కార్యక్రమానికి సంబంధించి సూపర్ వైజర్లు మరియు ఎన్యూమరేటర్ల నియామక ప్రక్రియను పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు . సోమవారం హైదరాబాద్ నుండి కులగణన సంచాలకులు శ్రీమతి భారతి హోళికేరి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు నిర్వహించబడనున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 1406 మంది ఎన్యూమరేటర్లు, 248 మంది సూపర్ వైజర్లను నియమించామని ఆయన వివరించారు. జనగణన ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగనన సూపరిండెంట్ గఫార్ , ఈడియం సందీప్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నో -హెల్మెట్ ..నో ఎంట్రీ నందగోకుల్

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ప్రజా పాలనాబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మెదక్ జిల్లాలో ఉన్న 492 గ్రామపంచాయతీలలో గ్రామ సభల ద్వారా అరైవ్‌బి అలైవ్ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు.








మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 13(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

..నిజం పేట మండలం నందగోకుల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాలవర్గం ఏకగ్రీవ తీర్మానం మేరకు వినూత్నంగా నో ఎంట్రీ బినో హెల్మెంట్ నందగోకుల్ అనే కార్యక్రమనికి శ్రీకారం చుట్టారు...ఈ కార్యక్రమనికి మెదక్ కలెక్టర్ ప్రతీమా సింగ్, ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు ముఖ్య అతిధిగా హాజరుయ్యారు..వారికి గ్రామస్తులు పూలు చళ్ళుతు ఘన స్వాగతం పలికారు..అనంతరం హెల్మెంట్ లు పెట్టుకుని ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించరు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూగ్రామ ప్రజల ప్రాణ రక్షణ ద్యేయంగా నంద గోకుల్ గ్రామస్తులు చేసిన ఆలోచన బాగుందని జిల్లా ప్రజలు అందరు నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామ పంచాయతీలలో నో హెల్మెంట్ బినో ఎంట్రీ అనే కార్యక్రమన్ని చెపట్టాలని కలెక్టర్ సూచించారు... ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. శిరస్త్రాణం (హెల్మెట్), సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని సూచించారు. మెదక్ ఎస్పీ డి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1,70,000 మంది రోడ్డు ప్రమాదాల ద్వారా మృతి చెందితే.. తెలంగాణలో 7000 మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.. మెదక్ జిల్లాలో హత్యలు అత్యాచారాలు మెదక్ జిల్లాలో సంవత్సరంలో 30 జరిగితే.. రోడ్డు ప్రమాదాల ద్వారా350 మరణాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశాడు....రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపడం సీటు బెల్టు పెట్టుకోకపోవడం తదితర కారణాలవల్ల చాలామంది మృత్యువాత పడుతూ కుటుంబాలకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని హెల్మెట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు... హెల్మెట్ వాడకం పై ఓ కానిస్టేబుల్ మిమిక్రీ అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ తాసిల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి దేవకుమార్ సర్పంచ్ పాతూరు భాను , ఎంపీడీవో రాజిరెడ్డి, సీఐ వెంకటరా రాజా గౌడ్, డీఎస్పీ నరేందర్ గౌడ్, సంబంధిత పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత

- అధిక వేగమే రోడ్డు ప్రమాదాలకు మొదటి కారణం
- రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- అన్ని శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి
- జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్

సంగారెడ్డి ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ):

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 24, 26, వార్డుల్లో పోలీస్, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్ -- అలైవ్" అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో అవగాహన పెంపొందించి వారిని భాగస్వాములుగా చేసుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం "అరైవ్ -- అలైవ్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. హైవేలపై వాహనాలు అధిక వేగంతో నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, అది ప్రాణాలను రక్షించే శిరస్త్రాణమని అన్నారు. కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, లైసెన్స్ పొందిన తరువాత మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. ఇంటి పెద్దలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పిల్లలకు మంచి ఉదాహరణగా నిలవాలని కోరారు. జిల్లా మొత్తాన్ని ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా హైవేలపై ప్రమాదాలు అధికంగాజరుగుతున్నాయని, సంవత్సరానికి 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. టూ వీలర్ ప్రమాదాలు ఎక్కువగాజరుగుతున్నాయని, ఒకే బైక్‌పై ముగ్గురు, నలుగురు ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. సంగారెడ్డి పట్టణంలో మైనర్లు డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణ నష్టం ఎక్కువగా జరుగుతుందని, పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, వార్డు కౌన్సిలర్లు, పోలీస్ అధికారులు, ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.




# మాతృమూర్తుల సన్మానానికీ ఆర్థిక సహాయం



పటాన్చెరు, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

దివ్యాంగులకు సేవ చేసే మాతృమూర్తిలకు శనివారం నాడు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించ తలపెట్టిన సన్మాన కార్యక్రమానికి తమ వంతు సహాయంగా విరాళాలు ఇవ్వడం ఎంతో స్ఫూర్తిదాయమని మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ టిఎండిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదపతి రవికుమార్ అభివర్ణించారు సోమవారం ఇస్నాపూర్ లో ఆయన మాట్లాడుతూ సోమవారం నాడు తెలంగాణ స్త్రీసేవా సంస్థ వారు బాలానగర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మే 9 శనివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించబోయే అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా తీవ్ర వైకల్య బిడ్డలకు సేవ చేస్తున్న మాతృమూర్తులని సత్కరించడానికి రేఖా ప్రసాద్, తన భర్త కీ.శే.అనంత శయన ప్రసాద్ జ్ఞాపకార్థం ఐదువేల రూపాయలనీ తెలంగాణ సీనియర్ సిటిజన్ ఫెడరేషన్ అధ్యక్షులు రామచంద్రయ్య, కోశాధికారి దయానంద, తెలంగాణ స్త్రీ సేవా సంస్థ అధ్యక్షులు డా.గురజాడ శోభా పేరిందేవి, కోశాధికారి శైలజ, ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఇచ్చినట్టు ఆయన తెలియజేశారు అంతేకాకుండా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ స్థలాన్ని రక్షించండి

పూర్వ విద్యార్థి టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ వినతి.



పటాన్చెరు, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

ఈరోజు 1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులతో కలిసి సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా 1995 బ్యాచ్ పూర్వవిద్యార్థి టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్‌చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్తులను, భవనాలను అర్ధరాత్రి వేళ దొంగచాటుగా కూల్చివేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడికాబట్టి వెంటనే ప్రహరీ గోడ నిర్మించి తిరిగి అక్కడే స్కూలు నిర్మించాలని కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చి చెప్పడం జరిగింది కలెక్టర్ గారు సానుకూలంగా మాట్లాడి వెంటనే దానిని రక్షిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన వికాసమితి అధ్యక్షులు బొడ్డు గారి విజయకుమార్ షణ్ముఖ1995 పూర్వ విద్యార్థులు పులి విష్ణు బొమ్మ ప్రభు గడ్డమీది బాల కుమార్ కొమరగూడెం బాలకృష్ణ శంభా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

# ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ



పటాన్చెరు, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.
బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్ప బస్తీకి చెందిన కాజిం ఖాన్, బీరంగూడ డివిజన్ పరిధిలోని వందన పురి కాలనీకి చెందిన బండ ప్రభాకర్ లు మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# బీసీ రిజర్వేషన్ పితామహుడు

## బిపి మండల్ గారి 44 వర్ధంతి - ఘన నివాళి



మదనాపురం ప్రతినిధి (పాశం దామోదర్) ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ )

బీహార్ మాజీ ముఖ్యమంత్రి, మండల కమిషన్ చైర్మన్ బీసీల ఆరాధ్య దైవం బిందేశ్వరి ప్రసాద్ మండల్ గారు 1918 ఆగస్టు 25న బెనారస్ గ్రామంలో జన్మించారు. 1968లో బీహార్ ముఖ్యమంత్రిగా, 1979లో మండల కమిషన్ ద్వారా 40 సిఫార్సులు చేశారు. 1982 ఏప్రిల్ 13న మరణించారు. 1990లో వి.పి.సింగ్ గారి హయాంలో 27% బీసీ రిజర్వేషన్ అమలయింది. పూర్తిస్థాయిలో మండల కమిషన్ అమలు కోసం బీసీలందరం ఐక్యంగా పోరాడుదామనీ దేవరకద్ర నియోజకవర్గ బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ గౌనికాడి రాములు రాములు గారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో మదనాపురం మండల సర్పంచ్ శ్రీమతి శారద రామకృష్ణ గారు, జగదీష్ గారు, నాగరాజు గారు, విజయ్ గారు, శివ శంకర్ గారు, శివ కుమార్ గారు, పృధ్వి రాజు గారు,హోటల్ కురుమూర్తి పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్



కోయిలకొండ ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ

వరి కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ధనుంజయ గౌడ్ అన్నారు. సోమవారం కోయిలకొండ మండలంలో ని వీరంపల్లి గ్రామంలో, గ్రామ సర్పంచ్ ఎం విజయలక్ష్మి వెంకట రాములు గౌడ్, మండల ఐకెపి ఎపిఎం వనజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్ లతో కలసి వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు చెంతకే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి పండించిన ధాన్యాన్ని బయటకు తీసుకెళ్లి మోసపోవద్దన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టి వరి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు. ప్రభుత్వం నుంచి నేరుగా రైతు ఖాతాల్లోకి డబ్బులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ నరేష్, పంచాయతీ కార్యదర్శి నందకిషోర్, గ్రామ పెద్దలు మాలే పెద్ద వెంకటయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, ఎస్ వెంకటయ్య గౌడ్, ఎస్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ది

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ




అడ్డాకుల. ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ )

అడ్డాకుల గ్రామ పంచాయితీ కార్యాలయంలో అడ్డాకుల సర్పంచ్ దశరథ రెడ్డి సోమవారం లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేశారు. రోడ్డు భద్రతా నియమాలపై అడ్డాకుల ఎస్.ఐ శ్రీనివాస్ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రగతి కంపెనీ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరస్వతి, నాయకులు రాములు, విజయమోహన్ రెడ్డి, వేగనాథ్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు, మోహన్, రామన్న, ప్రేమ్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.


# బీసీ రిజర్వేషన్ పితామహుడు

## బిపి మండల్ గారి 44 వర్ధంతి - ఘన నివాళి

మదనాపురం ప్రతినిధి (పాశం దామోదర్) ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ )

బీహార్ మాజీ ముఖ్యమంత్రి, మండల కమిషన్ చైర్మన్ బీసీల ఆరాధ్య దైవం బిందేశ్వరి ప్రసాద్ మండల్ గారు 1918 ఆగస్టు 25న బెనారస్ గ్రామంలో జన్మించారు. 1968లో బీహార్ ముఖ్యమంత్రిగా, 1979లో మండల కమిషన్ ద్వారా 40 సిఫార్సులు చేశారు. 1982 ఏప్రిల్ 13న మరణించారు. 1990లో వి.పి.సింగ్ గారి హయాంలో 27% బీసీ రిజర్వేషన్ అమలయింది. పూర్తిస్థాయిలో మండల కమిషన్ అమలు కోసం బీసీలందరం ఐక్యంగా పోరాడుదామనీ దేవరకద్ర నియోజకవర్గ బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ గౌనికాడి రాములు రాములు గారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో మదనాపురం మండల సర్పంచ్ శ్రీమతి శారద రామకృష్ణ గారు, జగదీష్ గారు, నాగరాజు గారు, విజయ్ గారు, శివ శంకర్ గారు, శివ కుమార్ గారు, పృధ్వి రాజు గారు,హోటల్ కురుమూర్తి పాల్గొన్నారు.

# డ్యామ్ సేఫ్టీ పై ఇరిగేషన్ అధికారులు చేపట్టుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి

## - సింగూర్ ప్రాజెక్టు సిలారపు రాజనర్సింహ కాలువ లైనింగ్ వర్క్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలన







సంగారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ):

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సింగూర్ ప్రాజెక్టు డ్యామ్ సేఫ్టీ పనులను సోమవారం నాడు పరిశీలించారు. డ్యామ్ సేఫ్టీ పై ఇరిగేషన్ అధికారులు చేపట్టుతున్న పనుల ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి. వచ్చే 50 ఏళ్లు సింగూరు ప్రాజెక్టు డ్యాం నిలిచేలా (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల మేరకు) నిర్మాణ పనులను చేపట్టాలని మంత్రి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు డ్యాం బ్యూటిఫికేషన్ పై చర్చించారు. సింగూర్ ప్రాజెక్టు సిలారపు రాజనర్సింహ కాలువ (ప్రధాన కాలువ) లైనింగ్ వర్క్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగూర్ ప్రాజెక్టులో ఉన్న ఐలాండ్ అభివృద్ధిపై టూరిజం అధికారులతో చర్చించారు. ఐలాండ్ అభివృద్ధి, బోటింగ్, పార్కులు, గార్డెన్ బ్యూటిఫికేషన్, కాటేజిల నిర్మాణం, రెస్టారెంట్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లపై ఇరిగేషన్, టూరిజం అధికారులతో జాయింట్ మీటింగ్ నిర్వహించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పనుల వేగవంతం పై అడ్డంకిగా ఉన్న సమస్యల పరిష్కారంపై చర్చించారు. త్వరలో సింగూర్ డ్యాం సేఫ్టీ పనులతో పాటు టూరిజం అభివృద్ధి పై ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పెద్దారెడ్డి పేట లిఫ్ట్ ఇరిగేషన్ వర్క్స్ పై సమీక్ష నిర్వహించారు. ఆందోల్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ బ్యూటిఫికేషన్ తో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయడం పై సమీక్ష నిర్వహించారు. అనంతరం, ఆందోల్ నియోజకవర్గం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు వద్ద ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. గురుకుల పాఠశాల విద్యార్థులతో ఇంట్రాక్షన్ అయ్యి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ కల్పన కు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# రైతు చెంతకే వరి కొనుగోలు కేంద్రాలు

## ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్

కోయిలకొండ ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు చెంతకి వరి కొనుగోలు కేంద్రాలను తేవడం జరిగిందని అట్టి వరి కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ధనుంజయ గౌడ్ అన్నారు. సోమవారం కోయిలకొండ మండలంలో ని ఆచార్యా పూర్ గ్రామంలో, గ్రామ సర్పంచ్ నానావత్ సుశీల, మండల ఐకెపి ఎపిఎం వనజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్ లతో కలసి వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు చెంతకే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి పండించిన ధాన్యాన్ని బయటకు తీసుకెళ్లి మోసపోవద్దన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టి వరి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు. ప్రభుత్వం నుంచి నేరుగా రైతు ఖాతాల్లోకి డబ్బులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ మల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎం రామస్వామి, గ్రామ పెద్దలు దిలీప్ శర్మ, పాశం వెంకటయ్య, పి గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడ అమలు లేదు గానీ కేరళలో గొప్పలు చెప్తుండు

## తిట్టడం,అబద్ధాలు ఆడడంలో రేవంత్ సిద్ధహస్తుడు

## కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తున్న కేంద్రం..

## ప్రజలను చైతన్యపరచి సంక్షేమం కోసం పోరాడాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బార్

మదనపురం ప్రతినిధి (పాశం దామోదర్) ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ )

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయని సీఎం రేవంత్ రెడ్డి కేరళ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా లేనిపోని గొప్పలు చెప్పడం సరైంది కాదని వనపర్తి జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో సోమవారం నాడు ఏర్పాటు చేసిన సిపిఎం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎల్లప్పుడూ తిట్టడం అబద్ధాలు ఆడడంలో సిద్ధహస్తుడిగా ఉన్న రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు,విద్యుత్ సమస్యలు తప్ప పూర్తిస్థాయిలో అమలు చేసింది ఏమీ లేదని విరుచుకుపడ్డారు.ఉపాధి కూలీలకు కనీస వసతులు కరువతుంటే పట్టించుకోని సర్కార్ రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులకు పెన్షన్ డబ్బులు వేయకుండా కాలయాపన చేస్తుందన్నారు.విద్యుత్ కార్మికుల సమస్యలపై పరిష్కారం చూపమంటే కమిటీలు వేసి కాలయాపన చేసేందుకు బట్టి ప్రయత్నిస్తున్నారన్నారు. పంచాయితీలకు సంబంధించి 50 శాతం వాటా ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా కేరళలో అమలు చేస్తున్న విధానంపై సిఎం రేవంత్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వ్యవసాయానికి, బీసీలకు,దళితులకు, ముస్లిం మైనారిటీలకు,అరకొరగా బడ్జెట్ ప్రవేశపెట్టి కాంగ్రెస్ హుందాతనం ప్రదర్శిస్తుందన్నారు.తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేసి ఇతర రాష్ట్రాల వైపు కన్నెత్తి చూస్తే రేవంత్ రెడ్డికి బాగుంటుందన్నారు.కేంద్ర బిజెపితో కేరళ సిపిఎం పొత్తు ఉందని పచ్చి అబద్ధాలు మాట్లాడడం తెలంగాణ సీఎంకే చెల్లుతుందన్నారు.?



# జడ్చర్ల మండల్ నెక్కొండలో డీఆర్ కొంగాలి శ్రీకాంత్ అడ్వొకేట్

జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నెక్కొండలో దెబ్బతిన్న చెక్ డ్యామ్‌ను పరిశీలించిన రైతులు మరియు గ్రామస్థులునెక్కొండ, నెక్కొండ మండల పరిధిలోని చెక్ డ్యామ్ తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో, ఈరోజు స్థానిక రైతులు,గ్రామస్థులు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. కొంగళి శ్రీకాంత్ అడ్వొకేట్ చెక్ డ్యామ్ గోడలు బీటలు వారి,వరద



నీటిలో కొట్టుకుపోయి నీరు వృథాగా పోతుండటంపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.."చెక్ డ్యామ్ దెబ్బతినడం వల్ల సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, భూగర్భ జలాలు కూడా తగ్గిపోతున్నాయని" ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కురిసిన వర్షాలకు లేదా నిర్మాణ లోపాల వల్ల ఈ డ్యామ్ దెబ్బతిన్నట్లు కనిపిస్తోందని, అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు: దెబ్బతిన్న చెక్ డ్యామ్ వాల్స్ (గోడలకు) వెంటనే మరమ్మతులు చేయాలి.నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా పూడికతీత పనులు చేపట్టాలి.వర్షాకాలం ప్రారంభం కాకముందే యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో స్థానిక రైతు నాయకులు, గ్రామస్థులు మరియు సాగునీటి వినియోగదారులు అధిక పాల్గొన్నారు. త్వరలోనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. ఎమ్మెల్యే కూడా స్పందించి వెంటన సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.డాక్టర్ కొంగాలి శ్రీకాంత్ అడ్వకేట్ జడ్చర్ల నియోజకవర్గం

# విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్పి) వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి. రవికుమార్.

మదనపురం ప్రతినిధి (పాశం దామోదర్) ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)





అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని,అప్పటి వరకూ విద్యుత్ కార్మికులు పోరాడతారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్పి) వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి. రవికుమార్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జెయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయమైన పరిష్కారానికై టీజీఎస్పీడీసీఎల్ వనపర్తి డివిజన్ ఆఫీస్ ముందు నిరవధిక కార్మికులు చేపట్టిన సమ్మెను తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్పి) వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి. రవికుమార్ పరిశీలించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యుత్ సంస్థలోని ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు.జీవో 11ను వెంటనే అమలు చేసి, విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్లను ఉద్యోగులుగా మార్చాలని,అన్‌మ్యాన్డ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. 2016కు ముందు పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి, పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 24 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు కొన్నేళ్లుగా సేవలందిస్తున్నారని, వారిని పర్మినెంట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు ఇప్పటికే వారి డిమాండ్లపై ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించకపోవడం బాధాకరమన్నారు.

చాలీచాలని తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించలేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వం వారికి ప్రత్యేక పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కన్వెర్షన్ ఇవ్వాలని , ఏపీఎస్ఈవీ రూల్స్ ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్‌లుగా విభజించారని, దీని వల్ల ఆర్టిజన్‌లు చాలా వరకు నష్టపోతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,విద్యుత్ సంస్థల యాజమన్యాలు తక్షణమే స్పందించి, న్యాయమైన డిమాండ్ వారి సమస్యను పరిష్కరించాలని, లేకుంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు అశోకు, తిరుపతయ్య,నరేష్,జగదీష్, వనపర్తి జిల్లా చందు యాదవ్ తదితరులు కార్మికులు ఉన్నారు

# వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కేంద్ర బిజేపి

### కార్పొరేట్ కంపెనీలతో రైతులకు అన్యాయం..

### కేరళ ఎన్నికల ప్రచారంలో రేవంత్ మాటలు శోచనీయం

### సమావేశంలో మాట్లాడిన ఎండి జబ్బార్

మదనాపురం ప్రతినిధి (పాశం దామోదర్) ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ )




కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యవస్థను బ్రష్టు పట్టిస్తుందని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జబ్బార్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో సోమవారం నాడు సిపిఎం మండల శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఇటీవల మరణించిన సిపిఎం నాయకులు నూర్జహాన్,బాలపీరు లకు సంతాపం తెలిపి మాట్లాడారు.విబిజీ రాంజీగా ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకం పేరును మార్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా ఏర్పాటు చేయాలన్నారు.కార్పొరేట్ విత్తన కంపెనీలతో పిఎం నరేంద్ర మోడీ కొమ్ము కాస్తు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు.కార్పొరేట్ కంపెనీలు ఇచ్చే విత్తనాలు పండకపోతే రైతులు ఎంతో ఆవేదనకు గురవుతారన్నారు. నిరుపేదలు,దళితులు,మహిళలను గౌరవించకుండా చట్టాలను బ్రష్టు పట్టిస్తూ తప్పుదోవ పట్టిస్తున్న మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేరళ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కేంద్ర బిజెపితో సిపిఎం పొత్తు ఉందని అనడం శోచనీయంగా ఉందన్నారు.కేరళ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి 50 శాతం నిధులను కేటాయిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు కేటాయించడం లేదన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అరకొరగా అమలు చేస్తూ మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును అందరూ గమనిస్తున్నారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై సిపిఎం శ్రేణులంతా ప్రజలకు వివరిస్తూ చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ్ల రాజు, సిపిఎం మండల కార్యదర్శి వెంకట రాములు,నాయకులు మనివర్ధన్,ప్రసాద్,చెన్నయ్య, చిరంజీవి,సత్యనారాయణ,చెంద్రాయుడు,సుధాకర్,రాజు,మొగిలి, మాసన్న తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకం రాక నానా ఇబ్బందులు

### కళ్యాణి లక్ష్మి చెక్కులు పేదలకు అందుతున్నాయో లేదో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పర్యవేక్షించాలి.

### అడిగితే మా చేతిలో లేదు.అంత ఎమ్మెల్యే చేతిలో ఉంది.రెవెన్యూ ఇన్స్పెక్టర్ వసంతంబిక

### ఎమ్మెల్యే స్పందించి నా కూతురుకి కల్యాణ లక్ష్మి ఇప్పించాలి.సతార్ల వేణు

జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ







మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రంలోని రాణి పేట గ్రామానికి చెందిన సతార్ల వేణు అనే వ్యక్తి తన కూతురికి వివాహం 21-05-2025 నాడు చేయడం జరిగింది. వివాహం చేసిన తర్వాత ప్రభుత్వ పథకానికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఈ దరఖాస్తు చేసుకున్న పెళ్లికూతురు రాధిక వాళ్ల తల్లిదండ్రులు సతర్ల వేణు,సుమతి, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉన్న ఎలాంటి స్పందన లేకుండా ఇక్కడ మా పని అయిపోయిందనీ, ఎమ్మెల్యే దగ్గర మీ ఫైలు ఆగిపోతే మాకేం సంబంధం అంటూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వసంతంబిక అంటున్నారని పెళ్లికూతురు తండ్రి వేణు ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లికూతురు తండ్రి తహసిల్దార్ స్వప్న ను కలిసి తనకంటే ఆలస్యంగా పెళ్లి చేసిన వాళ్లందరికీ కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వడం జరిగిందని నేను దరఖాస్తు చేసి సంవత్సరం అయిపోయిన నాకు కళ్యాణ లక్ష్మి చెక్కు ఇవ్వడం లేదని పెళ్లికూతురు తండ్రి సాతర్ల వేణు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు పూర్తిస్థాయిలో అందుతున్నాయా లేదో స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టి పెట్టవలసిందిగా స్థానిక ప్రజలు,మండల ప్రజలు కోరుకుంటున్నారు.ప్రభుత్వ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలవుతున్న అధికారుల నిర్లక్ష్యం వలన ఆలస్యంగా చెక్కులు రావడంతో పాటు మరికొందరికి వస్తాయో రావో అన్ని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు భద్రత సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం

కల్వకుర్తి ఏప్రిల్ 13, ( ప్రజా ప్రతిభ ) ;



రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని భద్రతా నియమాలు అందరూ పాటించాలని ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలం ముచ్చర్ల పల్లిలో సర్పంచ్ వినీత ధర్మేందర్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణదేవ, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.ఇంట్లో లేదా వ్యాపార సంస్థలలో భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఇవి దొంగతనాలను అరికట్టడానికి, నేరాలను గుర్తించడానికి, మరియు దూర ప్రాంతం నుండి కూడా ఆస్తిని పర్యవేక్షించడానికి సహాయపడతాయని. ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, మరియు ఇతర సున్నిత ప్రదేశాలలో వీటిని ఏర్పాటు చేసుకోవాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయి కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్య దర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు

### అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇల్లు వచ్చేలా చూస్తాం.అనిరుధ్ రెడ్డి






జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పేదవారి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇల్లు వచ్చేలా చూస్తాం .అనిరుధ్ రెడ్డి.జడ్చర్ల పట్టణంలో 17 ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే.సొంత ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి నిదర్శనమని, అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ను మంజూరు చేయడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణంలోని 17 వ వార్డులో నూతనంగా నిర్మించిన 17 ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్దిదారులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆనందాన్ని పంచుకున్నారు.తమకు సొంతిల్లు వస్తుందని తాము కలలో కూడా అనుకోలేదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సమాజంలో తమ గౌరవాన్ని పెంచిందని ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్దిదారులు ఎమ్మెల్యేతో తమ భావోద్వేగాన్ని పంచుకున్నారు. ఇందిరమ్మ మొదటి విడతలో జడ్చర్ల పట్టణానికి 550 ఇళ్లు మంజూరయ్యాయని, వాటి నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక ను కేటాయించడానికి, సకాలంలో బిల్లులు మంజూరు చేయించడానికి తాను చర్యలు తీసుకుంటున్నానని చెప్పారు.మలి విడతలో కూడా మరిన్ని ఇళ్లు రానున్నాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. 17 వ వార్డులో ఒకేసారి 17 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడం సంతోషదాయకమని, మలి విడతలో ఈ వార్డుకు ఎన్ని అవసరమైతే అన్ని ఇళ్లు మంజూరయ్యేలా చూస్తామని అనిరుధ్ రెడ్డి ప్రకటించారు.

# ఇంటర్ ఫలితాల్లో విద్యార్థిని షగుఫ్తానాజ్ ఉత్తమ ప్రతిభ

### రాష్ట్ర స్థాయిలో 440 గాను 438 మార్కులతో ప్రథమ స్థానం...

### షగుఫ్తానాజ్ ను సన్మానించిన మున్సిపాలిటీ కౌన్సిలర్లు



కల్వకుర్తి ఏప్రిల్ 13, ( ప్రజా ప్రతిభ ) ;

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం ఫలితాల్లో ఊర్కొండపేట గ్రామానికి చెందిన న్యూఏరా కళాశాల విద్యార్థిని షగుఫ్తానాజ్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,లు పట్టణంలో షగుఫ్తానాజ్ తోపాటు ఆమెను తండ్రి అబ్దుల్ సమీ ను శాలువాలతో ఘనంగా సన్మానించి భవిష్యత్తులో మరింత ఉన్నతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షుడు మొహమ్మద్ జహీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ సోఫీ,ముక్తాధర్,అఖిల్, రహీం,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజావాణిలో ( 1 81) ఫిర్యాదులు

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ)



మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జెడ్పి సీఈవో కాంతమ్మ తో కలిసి అదనపు కలెక్టరు (181) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంత ఇంటికలను ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 13 (ప్రజాప్రతిభ)







మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్,శామీర్‌పేట్ 300వ డివిజన్ దేవరయాంజాల్‌లో ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు హాజరై లబ్ధిదారులు మామిడ్ల అశోక్ దంపతులు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని అతిథులు రిబ్బన్ కట్చేసిప్రారంభించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గృహ వసతి కల్పించడం జరుగుతోందన్నారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇలాంటి సంక్షేమ పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం అతిథులను సన్మానించారు. ఇళ్లు పూర్తి కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ,తమకు సహకరించిన నాయకులకు మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్,మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు విలాసాగర్ అశోక్,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేండంలక్ష్మినారాయణ,యూత్ కాంగ్రెస్ నాయకుడు నక్క సందీప్ గౌడ్,మాజీ ధర్మకర్తలు ఎల్లెంకి భారతి,వలందాసు మురళి గౌడ్,నానిగళ్ళ హరిగోపాల్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిన్నింటి ధర్మారెడ్డి,సుతారిగుడెం దుర్గయ్య,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు మిర్యాలకర్ సాయి కుమార్,మోత్కుల మల్లేష్ యాదవ్,రాపని శ్రీనివాస్,ఎల్ ఈరలాల్,తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

## గ్రంధాల చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి



( షాబాద్ ప్రజా ప్రతిభ ఏప్రిల్ 9 )

షాబాద్ మండలంలోని సేరిగూడ గ్రామానికి చెందిన మహమ్మద్ మెహబూబ్ హైతాబాద్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆన్లైన్ షాపును రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, హైతాబాద్ సర్పంచ్ కర్రోళ్ల శాంతమ్మ యాదయ్య,సంకేపల్లిగూడ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నైయ, మాజీ సర్పంచులు మహమ్మద్ ఖజామియా పటేల్, జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి జహంగీర్, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కావలి శ్రీరాములు, బురాన్, దస్తగిరి ,శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు కావలి రవి, బుడి గారి సత్తయ్య, నాయకులు రషీద్ పటేల్, జానీ ,హైదర్గూడం శ్రీనివాస్, కృష్ణ, శేఖర్, ప్రవీణ్, లక్ష్మణ్, నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది

# సింగాపురం వార్డులో రెండో విడత ఎన్‌సీడీ ఆరోగ్య శిబిరం..

## 105 మందికి వైద్య పరీక్షలు

## .99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య సేవలు.. ఉచిత మందుల పంపిణీ




శంకర్‌పల్లి, ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు సింగాపురంలో సోమవారం వార్డు సభను నిర్వహించారు. 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సింగాపురం వార్డులో రెండో విడత ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా, ముఖ్యంగా షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి చికిత్స అందించేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడిందని అధికారులు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి మున్సిపల్ కమిషనర్ యోగేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగ రెడ్డి, శంకర్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రేవతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచించారు. ఈ శిబిరంలో మొత్తం 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, బీపీ, బరువు, రక్తపరీక్షలు తదితర పరీక్షలు చేసి అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు నిరంతరం మందులు వాడాల్సిన అవసరం ఉండటంతో, ఉచితంగా మందులు అందించడం ప్రజలకు ఎంతో ఉపశమనంగా మారిందని స్థానికులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ ఎర్ర ఆనందరావు, 9వ వార్డు కౌన్సిలర్ గణేష్, 10వ వార్డు కౌన్సిలర్ వసంత పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ప్రశాంతి, ఇతర వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఇలాంటి శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## సంకేపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య

(షాబాద్ ప్రజా ప్రతిభ ఏప్రిల్ 13 )

సోమవారం మండల పరిధిలోని సంకేపల్లిగూడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య శాఖ వారు ఇస్తున్నసూచనలు, సలహాలను తప్పని సరిగా పాటించాలని చెప్పారు. నిరంతర దగ్గు, జ్వరం ఉంటే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా అవసరమైతే తప్పా బయటకు రాకూడదని సూచించారు. సకల సౌకర్యాలున్నా ఆరోగ్యంగా లేకపోతే అంతా వ్యర్థమని తెలిపారు. హోటల్లో లభ్యమవుతున్న కల్తీ ఆహారంతో అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయని చెప్పారు. బయట తినడం తగ్గించి, ఇంటి భోజనమే చేయాలని సూచించారు. వైద్య పరీక్షల్లో అవసరమైన వారిని నగరానికి రిఫర్ చేసి వైద్యం చేయించనున్నట్లు వెల్లడించారు. రోడ్డు సెప్టీ పై సమావేశం..99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ రోడ్డు సెప్టీ కార్యక్రమ సమావేశం సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం, ఆశ కార్యకర్త, అంగన్ వాడీ టీచర్ తో పాటు గ్రామానికి చెందిన పలువురితో రోడ్డు సెప్టీ కమిటీ ని ఎన్నిక చేశారు. రోడ్డు కు పరిసర ప్రాంతంలో గల పొదలను తొలగింపజేయాలని చర్చించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, ఉప సర్పంచ్ జి. ప్రభాకర్, వార్డు సభ్యులు జయమ్మ, బొగ్గుల సత్తయ్య, కార్యదర్శి ఫయాజ్, హెచ్ఎం ఎం.ఎల్. నాయుడు, అంగన్ వాడీ టీచర్ పద్మావతి, పట్నం అంజిరెడ్డి, వైద్య సిబ్బంది రాజకుమారి, ఆశ కార్యకర్త బొగ్గుల గౌరి తదితరులు పాల్గొన్నారు.




# కాశీ యాత్ర విజయవంతంగా పూర్తి..

## టంగుటూరులో మారయ్య శివాలయంలో పాండు సార్ కుటుంబ సమేతంగా అభిషేక పూజలు

## .ఆధ్యాత్మికతతో నిండిన యాత్ర అనంతరం స్వగ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు.. యాత్ర విశేషాలు పంచుకున్న పాండు సార్

శంకర్ పల్లి ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ/సురేష్



శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు పాండు సార్ (పాండు) తన సోదరులు ప్రభాకర్ సార్ కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించిన పవిత్ర కాశీ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని స్వగ్రామానికి చేరుకున్నారు. మార్చి 29, 2026న ప్రారంభమై ఏప్రిల్ 10, 2026 వరకు కొనసాగిన ఈ యాత్రను కాశీ విశ్వనాథుని దివ్య ఆశీస్సులతో సాఫీగా ముగించుకున్న అనంతరం, ఆదివారం ఉదయం టంగుటూరులోని అతి పురాతన మారయ్య గుడి (శివాలయం)లో ప్రత్యేక అభిషేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు కూడా పాల్గొని పాండు సార్ కుటుంబాన్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాండు సార్ తన కాశీ యాత్ర అనుభూతులు, దర్శన విశేషాలను కుటుంబ సభ్యులతో పంచుకుంటూ ఆధ్యాత్మిక భావాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన కుమార్తెలు సరస్వతి, సుహాసిని, శ్రీలత, కుమారులు రాఘవేందర్, శ్రీనివాస్ పాల్గొనగా, మనుమలు రామకృష్ణ, సాయి కృష్ణ, రుషి కృష్ణ, మనుమరాళ్లు ఊహ శ్రీ, హరిప్రియ, జనప్రియతో పాటు బామ్మర్దులు, చెల్లెళ్లు, ఇతర కుటుంబ సభ్యులు హాజరై ఈ వేడుకను మరింత ఘనంగా నిర్వహించారు. కాశీ యాత్ర పూర్తి చేసుకొని స్వగ్రామంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో శుభప్రదమని గ్రామ పెద్దలు పేర్కొనగా, పాండు సార్ కుటుంబానికి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# గ్రామ అవసరాలకు వెంటనే స్పందన..

## సొంత నిధులతో 30 కుర్చీలు అందజేసిన ప్రొద్దుటూరు సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా

## .ప్రజాసేవా స్ఫూర్తికి నిదర్శనం.. గ్రామ సంఘానికి కుర్చీలు అందించి అభినందనలు అందుకున్న సర్పంచ్

శంకర్‌పల్లి, ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ/సురేష్

గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలు కల్పించడం మాత్రమే కాకుండా ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా మరోసారి నిరూపించారు. గ్రామ ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, గ్రామంలో సమావేశాలు నిర్వహించే సమయంలో సరైన కూర్చునే సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి తన వ్యక్తిగత సొంత నిధులతో 30 కుర్చీలను కొనుగోలు చేసి గ్రామ సంఘానికి అందజేశారు. గ్రామంలో మహిళా సంఘాల సమావేశాలు, గ్రామసభలు, అభివృద్ధి కమిటీ సమావేశాలు, వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో సరైన కూర్చునే ఏర్పాట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పలుమార్లు తెలియజేయగా సర్పంచ్ ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకున్నారు. చిన్న సమస్యగా కనిపించినప్పటికీ ప్రజలకు అవసరమైన అంశం కావడంతో ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజాసేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కుర్చీల అందజేతతో ఇకపై గ్రామంలోని కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా, సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ కుర్చీలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయని మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, శిక్షణ తరగతులు, సమావేశాలు నిర్వహించుకునే సమయంలో ఈ సౌకర్యం కీలకంగా మారుతుందని వారు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, స్వయంగా ముందడుగు వేసి సమస్యను పరిష్కరించడం సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా సేవాభావానికి నిదర్శనమని పలువురు అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ఇలాంటి వ్యక్తిగత సహకారాలు ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు చాకలి శిరీష, వడ్ల అరుంధ, కార్యదర్శులు భాగ్యమ్మ, లావణ్య, గ్రామ సంఘం అసిస్టెంట్లు ల్యాగల సురేఖ, పంచాయతీ కార్యదర్శి ఎస్. శ్రీనివాస్, బిల్ కలెక్టర్ ల్యాగల మల్లేశం, ఎం.వి ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ అవుసుల నాగమణి, గ్రామంలోని వివిధ మహిళా సంఘాల సభ్యులు పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ తీసుకుంటున్న చర్యలు ప్రజలకు మరింత విశ్వాసాన్ని కలిగిస్తున్నాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.



# ఎలువర్తి మాజీ సర్పంచ్ స్వర్గీయ పాండురంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన



## మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి .పాండురంగారెడ్డి మృతి పట్ల ప్రగాఢ సంతాపం.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే

శంకర్‌పల్లి, ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి మండలం ఎలువర్తి గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ పాండురంగారెడ్డి ఆదివారం మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన పాండురంగారెడ్డి మరణం ప్రజలకు తీరని లోటుగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆయన ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేసి గ్రామంలో మంచి గుర్తింపు సంపాదించారని పలువురు తెలిపారు. ఆయన మరణవార్త తెలుసుకున్న వెంటనే పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అదే రోజు సాయంత్రం రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎలువర్తి గ్రామానికి చేరుకుని పాండురంగారెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పాండురంగారెడ్డి ప్రజాసేవలో చేసిన కృషిని గుర్తు చేస్తూ ఆయన మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. కష్టసమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు పాండురంగారెడ్డి కుమారుడు ప్రవీణ్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి, మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ పరిస్థితి, అంత్యక్రియల ఏర్పాట్ల గురించి తెలుసుకుని వారికి అవసరమైన సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామంలో సేవా దృక్పథంతో పనిచేసిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన జ్ఞాపకాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి. గోవర్ధన్ రెడ్డి, మహారాజ్‌పేట్ గ్రామ మాజీ సర్పంచ్ దోసాడ నరసింహారెడ్డి, నాయకులు రామచంద్ర రెడ్డి, కందాడ నరసింహారెడ్డి, అంతి రెడ్డి, కుమార్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు. వారు కూడా కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. పాండురంగారెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన చేసిన ప్రజాసేవను కొనసాగించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. గ్రామంలో పాండురంగారెడ్డి మృతి పట్ల సంతాప వాతావరణం నెలకొనగా, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చివరి నివాళులు అర్పించారు.

## పిల్లలకు కూడా అవి పాటించేలా

# మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత

## మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ)

ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మాత్రమే కాకుండా, పిల్లలకు కూడా అవి పాటించేలా మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత ఉందని మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి అన్నారునార్సింగి ట్రాఫిక్ పోలీసులు, ఏటిఆర్ డబ్ల్యూఎ సహకారంతో అలకాపూర్ టౌన్‌షిప్‌లోని రోడ్ నంబర్ 13 జంక్షన్ వద్ద ట్రాఫిక్ అవగాహన(అరైవ్ ఆలైవ్ రోడ్ సేఫ్టీ ఫోర్త్ ఫేస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి,నార్సింగి ట్రాఫిక్ పిఎస్ ఎస్హెచ్ఓ పి.ఆంజనేయులు,సబ్ ఇన్స్పెక్టర్ ఏ. రాజేష్ గౌడ్ లతో కలిసి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ....తప్పు దిశలో వాహనాలు నడపడం మరియు రోడ్లపై అనధికారిక పార్కింగ్ చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు రోడ్ నంబర్ 13 మరియు యోగా జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరుస్తామని, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి చేపడతామని తెలిపారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ కోసం పట్రోలింగ్‌ను పెంచి, అదనపు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యలను ఫోటోల ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు. పాఠశాల పిల్లలు బైక్‌లు నడపకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. సైబారాబాద్ మున్సిపల్ కార్పరేషన్ సహకారంతో మరింత కట్టుదిట్టమైన పర్యవేక్షణ మరియు మెరుగైన ట్రాఫిక్ నిర్వహణను అమలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసుల నుండి వారికి కలుగుతున్న ఇబ్బందుల గురించి చర్చించడం జరిగింది. అందులో భాగంగా కాలనీవాసులు కొత్త ఫుట్పాతుల గురించి, స్పీడ్ బ్రేకర్ల గురించి, రోడ్ నెంబర్ 13 జంక్షన్ డెవలప్మెంట్ గురించి, రోడ్ నెంబర్ 25 వద్ద సీసీ కెమెరాలు గురించి, మైనర్ డ్రైవ్ల మరియు రాంగ్ సైడ్ డ్రైవింగ్ లను కట్టడి చేయుట గురించి, అక్రమ




పార్కింగ్ ల గురించి తగు చర్య గురించి విన్నవించారు. ఈవిషయంలో మేము మున్సిపల్ అథారిటీతో చర్చించి తగు చర్యలు చేపట్టడం కోసం వారికి లెటర్ ద్వారా విన్నవించాని ట్రాఫిక్ అధికారులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో

ఏటిఆర్ డబ్ల్యూఎ జనరల్ సెక్రటరీ దెండి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వులిగొండ శంకర్ దేవ్, ఈసీ సభ్యులు ఎస్ ఎస్ విఎన్ఎస్ శర్మ, మహేంద్ర చారి, మసురం కిషన్ మరియు 60 మంది వరకు కాలనీవాసులు మరియు పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 60 కుర్చీలు అందజేత

తొర్రూరు ఏప్రిల్ 13(

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన సోమవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి డాక్టర్ రాం నర్సయ్య 20, కోనే ప్రభాకర్ 20, బోనగిరి శంకర్ 20 కుర్చీల చొప్పున మొత్తం రూ.36వేల విలువ గల 60 కుర్చీలను అందజేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో షుగర్,బీపీ టెస్టులు నిర్వహించి మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిజి లు డాక్టర్ రాజేందర్ రెడ్డి, లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మేటి వెంకట్ రెడ్డి, కూల్ గ్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదిరాల నవీన్, డిస్ట్రిక్ట్ ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, పిఆర్సి డాక్టర్ యాదగిరి రెడ్డి, క్లబ్ సెక్రెటరీ ముదుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, ఆర్ఎస్ తంగళ్ళపల్లి వెంకటేశ్వర్లు, జాయింట్ ట్రెజరర్ రమణారెడ్డి, కాబోయే సెక్రెటరీ వెంకటేశ్వర రెడ్డి, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.






## దళితుల ప్లాట్లపై దౌర్జన్యం...

# ఎట్ల ఎర్రవల్లిలో అగ్రవర్ణాల అల్లర్లు!

**మా ప్లాట్లు మాకు కావాలి అన్నందుకు మూకుమ్మడి దాడి - పీసరి సురేందర్ రెడ్డి అధికార దుర్వినియోగం చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్- ఎమ్మెల్యే కాలే యాదయ్య పర్యటన తర్వాత గ్రామంలో ఉద్రిక్తత పోలీసుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం**

**బాధితులకు న్యాయం చేయాలంటూ షాబాద్ వ్యాప్తంగా ఆందోళనలు**



(షాబాద ప్రజా ప్రతిభ ఏప్రిల్ 13)

షాబాద మండలం ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో దళితులపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వం ఎస్సీలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను కాజేయాలన్న యత్నంలో అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు దళితులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు.

మా భూమి మాకు కావాలి అని గట్టిగా అడిగినందుకే పీసరి సురేందర్ రెడ్డి ఆయన అనుచరులు మూకుమ్మడిగా దాడి చేశారని బాధితులు వాపోతున్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ పర్యటన సందర్భంగా ప్లాట్ల పరిస్థితిని తెలుసుకునేందుకు వెళ్లిన దళితులు, తిరుగు ప్రయాణంలో బీసీ భవన్ సమీపంలో అడ్డగించబడి దాడికి గురైనట్లు తెలిపారు. ఈ ఘటనలో పలువురు దళితులు గాయపడగా, ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయి ప్రాణాలు కాపాడుకున్నామని బాధితులు చెబుతున్నారు. దాడిలో పీసరి సురేందర్ రెడ్డి వర్గానికి చెందిన పలువురు పాల్గొన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు రక్షణ కల్పించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని షాబాద్ వ్యాప్తంగా డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ ఘటన దళితుల భద్రతపై మరొకసారి ప్రశ్నార్థకం లేవనెత్తుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పౌరులందరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ఓ సిహెచ్. రాజు




రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ)

పౌరులందరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ఓ సిహెచ్. రాజు అన్నారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు, అరంఘర్ ఎంఎస్ జూనియర్ కళశాలలో ట్రాఫిక్ అవగాహన(అరైవ్ ఆలైవ్ రోడ్ సేఫ్టీ ఫోర్త్ ఫేస్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్. రాజు మాట్లాడుతూ....రాంగ్ రూట్లో వాహనాలు నడపడం మరియు రోడ్లపై అనధికారిక పార్కింగ్ చేయకూడదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యలను ఫోటోల ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు. పాఠశాల పిల్లలు బైక్‌లు నడపకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో కళశాల విద్యార్థులు, అధ్యపకులు,పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి

తొర్రూర్ ఏప్రిల్ 13

పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశం లో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి,సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులపై ఏస్మా, డిస్మిస్ ఈ చర్యలు తీసుకోకుండా చర్చలతో వారి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జ్ఞాప్తించారు రాష్ట్రవ్యాప్తంగా జెన్కో, ట్రాన్స్కో, ఎస్పీడీసీఎల్ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 18000 మంది ఆర్టిజన్ కార్మికులు చేస్తున్నారు సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్టిజన్ విధానం వల్ల కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా చర్చలతో సమస్యలను పరిష్కరించి సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం విరమింపజేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి ముదరబోయిన వెంకన్న, నాయకులు సూరబోయిన వీరన్న, చంద్రయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## పశ్చిమాసియా సంక్షోభం ఎఫెక్ట్...

### నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



**ముంబై:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ఈక్విటీ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. అయితే, ఇంట్రా డే కనిష్ఠాల నుంచి సూచీలు అనూహ్యంగా కోలుకున్నాయి. ముఖ్యంగా రక్షణ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడం మార్కెట్‌కు కొంత ఊరటనిచ్చింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 702.68 పాయింట్లు నష్టపోయి 76,847.57 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 207.95 పాయింట్లు తగ్గి 23,842.65 వద్ద ముగిసింది.

రోజు ప్రారంభంలో భారీ నష్టాల్లోకి జారుకున్న సూచీలు, రెండో అర్ధభాగంలో ట్రేడింగ్ పుంజుకోవడంతో నష్టాలను చాలా వరకు తగ్గించుకోగలిగాయి. పశ్చిమాసియాలో పరిణామాలను ఇన్వెస్టర్లు నిశితంగా గమనిస్తుండటంతో మార్కెట్‌లో అప్రమత్తత కొనసాగింది. ఇది ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది.

రంగాల వారీగా చూస్తే, ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగాల షేర్లు కూడా బలహీనంగా ఉన్నాయి. అయితే, మెటల్ ఇండెక్స్ మిగతా రంగాలతో పోలిస్తే తక్కువ నష్టాలతో నిలిచింది. అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో నిఫ్టీ ఇండియా డిఫెన్స్ ఇండెక్స్ రాణించడం గమనార్హం. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభపడగా, మారుతీ సుజుకీ, ఇండిగో, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ వంటి షేర్లు 4.6 శాతం వరకు నష్టపోయాయి.

ప్రధాన సూచీల్లాగే బ్రాడర్ మార్కెట్లు కూడా నష్టాల్లోనే ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.54 శాతం, స్మాల్‌క్యాప్ 0.38 శాతం మేర నష్టపోయాయి. సాంకేతికంగా నిఫ్టీకి 23,900 వద్ద తక్షణ నిరోధం ఉందని, దిగువన 23,500 – 23,600 స్థాయిలు కీలక మద్దతు జోన్‌గా ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఎయిరిండియా ఉద్యోగులకు టాటా బంపరాఫర్..

### పనితీరు ఆధారంగా కంపెనీ షేర్లు




**న్యూఢిల్లీ:** నష్టాల్లో ఉన్న విమానయాన సంస్థ ఎయిరిండియాను లాభాల బాట పట్టించేందుకు టాటా గ్రూప్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ పురోభివృద్ధిలో ఉద్యోగులను భాగస్వాములను చేస్తూ, వారిలో ఉత్సాహం నింపేందుకు 'పెర్ఫార్మెన్స్-లింక్డ్ స్టాక్ ఆప్షన్స్ (పీఎస్ఓపీ) పథకాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. దీని ద్వారా ఉద్యోగుల ఉత్పాదకతను పెంచి, సంస్థ వృద్ధికి బాటలు వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

సోమవారం లైవ్‌మింట్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం ఈ కొత్త పథకానికి 'పీఎస్ఓపీ 2026' అని పేరు పెట్టారు. ఫిబ్రవరి 13న జరిగిన సర్వసభ్య సమావేశంలో దీనికి ఆమోదం లభించింది. ఈ ప్లాన్ కింద పైలట్లు, ఇంజనీర్లు, సీనియర్ మేనేజ్‌మెంట్ సహా అర్హులైన ఉద్యోగులకు కంపెనీ స్టాక్ ఆప్షన్లు కేటాయిస్తారు. ఉద్యోగులు ఈ షేర్లను రూ.4 ముఖ విలువ నుంచి, కేటాయింపు సమయంలోని మార్కెట్ విలువ మధ్యలో కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. "ఎయిరిండియా, దాని అనుబంధ సంస్థల్లో ప్రస్తుతం, భవిష్యత్తులో పనిచేసే అర్హులైన ఉద్యోగుల పనితీరుకు ప్రతిఫలం ఇవ్వడం, సంస్థ వృద్ధికి, లాభదాయకతకు దోహదపడేలా వారిని ప్రేరేపించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ప్రతిభావంతులను ఆకర్షించడం, నిలుపుకోవడం కూడా దీని లక్ష్యం" అని సమావేశ తీర్మానంలో పేర్కొన్నారు. ఏప్రిల్ 6న కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించిన వివరాల ప్రకారం ఈ పథకం కింద కంపెనీ మొత్తం షేర్ క్యాపిటల్‌లో 0.25 శాతానికి సమానమైన సుమారు 22.71 కోట్ల స్టాక్ ఆప్షన్లను కొత్త షేర్లుగా జారీ చేయనున్నారు. ఈ పథకంలో షేర్ల కేటాయింపునకు 1 నుంచి 5 సంవత్సరాల వెస్టింగ్ పీరియడ్ ఉంటుంది. అంటే ఉద్యోగులు దీర్ఘకాలం సంస్థతో కొనసాగేలా టాటా ప్రోత్సహిస్తోంది. అయితే, పనితీరు ఆధారంగానే షేర్ల కేటాయింపు ఉంటుంది. సంస్థ నిర్దేశించుకున్న అంతర్గత లక్ష్యాలలో 85 శాతం కంటే తక్కువ సాధిస్తే, ఉద్యోగులు కేవలం సగం షేర్లను మాత్రమే పొందే అవకాశం ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. ఎవరికి, ఎన్ని షేర్లు, ఏ ధరకు కేటాయించాలనేది నామినేషన్, రెమ్యూనరేషన్ కమిటీ నిర్ణయిస్తుంది. ఇప్పటికే దేశంలోని లిస్టెడ్ ఎయిర్‌లైన్స్ అయిన ఇండిగో, స్పైస్‌జెట్, అలాగే ప్రైవేటు సంస్థ ఆకాశ ఎయిర్‌లలో ఇలాంటి ఉద్యోగుల స్టాక్ ఆప్షన్ పథకాలు అమల్లో ఉన్నాయి. 2022 జనవరిలో ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను టాటా గ్రూప్ కొనుగోలు చేసినప్పుడు కూడా దాదాపు 8,000 మంది ఉద్యోగులకు షేర్లను కేటాయించారు. ఇదిలా ఉంటే... ఎయిరిండియా సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ మార్చి 30న తన పదవికి రాజీనామా చేసినా, కొత్త వ్యక్తి బాధ్యతలు చేపట్టే వరకు కొనసాగనున్నారు. ఈ నాయకత్వ మార్పు సమయంలోనే కంపెనీ ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

## 2027 నుంచి కొత్త 'కేఫ్' నిబంధనలు..

### ఆటోమొబైల్ రంగానికి కేంద్రం భారీ ఊరట




**న్యూఢిల్లీ:** దేశీయ ఆటోమొబైల్ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. 2027 నుంచి 2032 మధ్య కాలానికి వర్తించే కార్పొరేట్ యావరేజ్ ఫ్యూయల్ ఎఫిషియెన్సీ (జూఫీజు) నిబంధనలను సడలిస్తూ కొత్త ముసాయిదాను విడుదల చేసింది. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ)తో సంప్రదింపులు జరిపి విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ సవరించిన ముసాయిదాను సిద్ధం చేసింది. గతంలో ప్రతిపాదించిన కఠినమైన లక్ష్యాల స్థానంలో దశలవారీగా నిబంధనలను కఠినతరం చేసే విధానాన్ని ప్రభుత్వం ఎంచుకుంది.

'కేఫ్-2027'గా పిలిచే ఈ కొత్త నిబంధనలు 2027 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. 2032 ఆర్థిక సంవత్సరం వరకు క్రమంగా వీటిని కఠినతరం చేస్తారు. దేశ వాతావరణ, ఇంధన లక్ష్యాలకు అనుగుణంగా ఆటోమొబైల్ రంగాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలో ఇది మూడో దశ. గతంలో 2025 సెప్టెంబర్‌లో విడుదల చేసిన ముసాయిదాతో పోలిస్తే తాజా ఫ్రేమ్‌వర్క్‌లో కంపెనీలకు మంచి వెసులుబాటు కల్పించారు.

కొత్త ముసాయిదాలో ఉద్గారాల లెక్కింపునకు సంబంధించిన ఫార్ములాను మార్చారు. దీనివల్ల గతంలో ప్రతిపాదించిన దానికంటే వాహనాలు కొంచెం ఎక్కువ ఇంధనాన్ని వినియోగించుకోవడానికి వీలు కలుగుతుంది. బరువైన వాహనాలకు గతంలో ఉన్న ప్రయోజనాన్ని తగ్గిస్తూ, అన్ని రకాల వాహనాలకు దాదాపు ఒకే విధమైన నిబంధనలను తీసుకురావడం ఈ ముసాయిదాలోని మరో ముఖ్యమైన అంశం.

ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు పెద్దపీట

ఈ కొత్త నిబంధనల్లో ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు ప్రభుత్వం భారీగా ప్రోత్సాహం కల్పించింది. ఈ వాహనాలకు సూపర్ క్రెడిట్స్ ఇచ్చారు. దీని ప్రకారం ఒక కంపెనీ ఫ్లీట్ ఉద్గారాలను లెక్కించేటప్పుడు ఒక ఎలక్ట్రిక్ లేదా హైబ్రిడ్ కారును ఒకటి కంటే ఎక్కువ వాహనంగా పరిగణిస్తారు. ప్లగ్-ఇన్ హైబ్రిడ్, ఫ్లెక్స్-ఫ్యూయల్ హైబ్రిడ్ వాహనాలకు ఇంకా అధిక మల్టిప్లయర్‌లు లభించనున్నాయి.

## సన్‌రైజర్స్ కొత్త బౌలర్ల

# వికెట్ల జాతర...

### రాజస్థాన్‌పై అద్భుత విజయం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి, రాజస్థాన్ రాయల్స్‌పై 57 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌లో కెప్టెన్ ఇషాన్ కిషన్ మెరుపులు, ఆ తర్వాత బౌలింగ్‌లో కొత్త ముఖాలు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ మాయాజాలంతో సన్‌రైజర్స్ అద్భుత ప్రదర్శన చేసింది.

సన్‌రైజర్స్ నిర్దేశించిన 217 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ వేసిన ప్రఫుల్ హింగే... రెండో బంతికి వైభవ్ సూర్యవంశీ (0), నాలుగో బంతికి ధ్రువ్ జురెల్ (0), ఆరో బంతికి ప్రిటోరియస్‌ను (0) పెవిలియన్‌కు పంపాడు. ఒకే ఓవర్లో మూడు వికెట్లు తీసి రాజస్థాన్‌ను





కోలుకోలేని దెబ్బ తీశాడు.

ఆ వెంటనే రెండో ఓవర్లో యశస్వి జైస్వాల్ (1)ను సాకిబ్ హుస్సేన్ ఔట్ చేయగా, తన తర్వాతి ఓవర్లో కెప్టెన్ రియాన్ పరాగ్ (4)ను కూడా హింగే పెవిలియన్ చేర్చాడు. దీంతో రాజస్థాన్ కేవలం 9 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

ఈ దశలో డోనోవాన్ ఫెరీరా (44 బంతుల్లో 69; 7 ఫోర్లు, 3 సిక్సర్లు), రవీంద్ర జడేజా (32 బంతుల్లో 45; 5 ఫోర్లు) అద్భుతంగా పోరాడారు. ఆరో వికెట్‌కు 118 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరి పోరాటంతో రాజస్థాన్ గెలుపుపై కొద్దిసేపు ఆశలు రేకెత్తాయి.

అయితే, ఈ జోడీని సాకిబ్ హుస్సేన్ విడదీయడంతో రాజస్థాన్ పతనం మళ్లీ మొదలైంది. చివర్లో తుషార్ దేశ్‌పాండే (11 బంతుల్లో 25; 3 సిక్సర్లు) మెరుపులు మెరిపించినా, అప్పటికే ఆలస్యమైంది. ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో 4 వికెట్లతో రాజస్థాన్ పతనాన్ని శాసించారు. ఎషాన్ మలింగ 2 వికెట్లు పడగొట్టాడు. చివరకు రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయింది.

అంతకుముందు, టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ ప్రారంభించింది. తొలి ఓవర్లోనే అభిషేక్ శర్మ (0) డకౌట్‌గా వెనుదిరిగినా, కెప్టెన్ ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగాడు. రాజస్థాన్ బౌలర్లను లక్ష్యంగా చేసుకుని బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు. శతకానికి చేరువలో అతను ఔటయ్యాడు.

ఆ తర్వాత హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (13 బంతుల్లో 28; 4 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. ముఖ్యంగా నితీశ్ తన చిన్న ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. చివర్లో సలీల్ అరోరా (13 బంతుల్లో 24) కూడా రాణించడంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించింది. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు తీశాడు. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్ ను ఈ నెల 18న చెన్నై సూపర్ కింగ్స్ తో సొంతగడ్డపై ఆడనుంది.



## డగౌట్‌లో సెల్‌ఫోన్.. రాజస్థాన్ రాయల్స్

# టీమ్ మేనేజర్‌కు బీసీసీఐ నోటీసులు



**గౌహతి:** రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజర్ రోమి బిందర్ చిక్కుల్లో పడ్డారు. గత శుక్రవారం ఆర్సీబీతో మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఆయన డగౌట్‌లో సెల్‌ఫోన్‌తో కనిపించారు. ఈ ఘటన పట్ల బీసీసీఐ సీరియస్‌గా ఉంది. రోమి బిందర్‌కు ఇవాళ బీసీసీఐ నోటీసులు జారీ చేసింది. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడినట్లు బిందర్‌పై ఆరోపణలు వస్తున్నాయి. టీమ్ డగౌట్‌లో ప్లేయర్లు ఉండే ప్రదేశంలో మేనేజర్ రోమి బిందర్ సెల్‌ఫోన్ చూస్తున్నట్లు దృశ్యాలు రిలీజ్ అయ్యాయి. పక్కనే కూర్చుకున్న వైభవ్ సూర్యవంశీ .. అతని ఫోన్‌ను తీక్షణంగా చూస్తున్నట్లు ఆ వీడియోలో ఉన్నది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో వివాదం ముదిరింది. దీనిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఐపీఎల్ చైర్మన్ లలిత్ మోదీ కూడా డిమాండ్ చేశారు.

బీసీసీఐకి చెందిన యాంటీ కరప్షన్ అండ్ సెక్యూర్టీ యూనిట్(ఏసీఎస్‌యూ) రోమి బిందర్‌కు నోటీసులు జారీ చేసింది. దర్యాప్తులో భాగంగా ఈ చర్యకు పాల్పడింది. అయితే 48 గంటల్లో ఆయన తన వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. దేని కోసం రోమి బిందర్ డగౌట్ ఏరియాలో ఫోన్ పట్టుకున్నారో తన వివరణలో చెప్పాల్సి ఉంటుంది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాలని ఏసీఎస్‌యూ విభాగాన్ని ఆదేశించామని, దీనిపై నివేదికను ఇవ్వాలని కోరినట్లు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మెన్ అరుణ్ ధుమాల్ ఓ మీడియాతో తెలిపారు. అయితే ఆరోగ్య కారణాల కోసం బిందర్ ఫోన్ వాడి ఉంటారని భావిసత్‌ఉన్నారు.

గతంలో ఆర్‌ఆర్ టీమ్ మేనేజర్‌కు ఆరోగ్య సమస్యలు ఎదరయ్యాయి. నాగపూర్‌లో ఓసారి ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించారు. మెడికల్ కారణాల చేత ఆయన తన ఫోన్‌కు డగౌట్‌కు తీసుకెళ్లే వీలు ఉంది, కానీ అక్కడ కూర్చుని ఫోన్‌ను వాడరాదు అని నియమావళి ఉన్నట్లు తెలుస్తోంది. రోమి ఇటీవల 10 కిలోల బరువు తగ్గినట్లు కొన్ని రిపోర్టుల ద్వారా తెలిసింది. అయితే రోమి మెడికల్ కండీషన్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ అధికారులు చర్యలు తీసుకుంటారని చెబుతున్నారు.

## భారత క్రికెట్‌ను గ్యారీ కిర్‌స్టెన్ మార్చేశాడు..

### అతని కోచింగ్ వల్లే టీమిండియా దశ తిరిగింది: యువీ



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్, భారత క్రికెట్ జట్టు మాజీ కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. 2008 నుంచి 2011 మధ్య కాలంలో భారత జట్టు సాధించిన విజయాల్లో కిర్‌స్టెన్ కీలక పాత్ర పోషించాడని, అతని కోచింగ్ విధానం జట్టు రూపురేఖలనే మార్చేసిందని యువీ గుర్తుచేసుకున్నాడు. ముఖ్యంగా ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపి, వారిని నడిపించిన తీరు అద్భుతమని కొనియాడాడు.

ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్‌తో 'స్టిక్ టు క్రికెట్' అనే పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ యువరాజ్ ఈ విషయాలను పంచుకున్నాడు. కిర్‌స్టెన్ కోచింగ్‌లో భారత జట్టు ఎదిగిన తీరును వివరిస్తూ... "ఆ సమయంలో గ్యారీ కిర్‌స్టెన్ ప్రభావం చాలా ఉంది. మాకు అప్పుడు కావాల్సింది ఒక మంచి వ్యక్తి. మైదానంలో జట్టుగా మెలగాలని చెప్పే వ్యక్తి అవసరం. గ్యారీ ఆ పాత్రను సంపూర్ణంగా పోషించాడు. అతను చాలా కష్టపడి పనిచేసేవాడు" అని తెలిపాడు.

కిర్‌స్టెన్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజునే తమతో చెప్పిన మాటలను యువరాజ్ గుర్తుచేసుకున్నాడు. "కోచ్‌గా వచ్చిన తొలిరోజే, రాబోయే నాలుగేళ్లలో టెస్టులు, వన్డేలు, టీ20లు.. ఇలా మూడు ఫార్మాట్లలోనూ మనం నంబర్ వన్ స్థానానికి చేరుకుంటామని గ్యారీ చెప్పాడు. ఆయన మాటలు విని కొందరు ఆటగాళ్లు ఒకరినొకరు చూసుకున్నారు. 'ఏంటి ఈయన చెప్పేది?' అని ఆశ్చర్యపోయారు. కానీ, ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగుతున్న రోజుల్లోనే, అతను చెప్పినట్లు నాలుగేళ్లలో మేము ఆ ఘనత సాధించాం. అతని ఉద్దేశం చాలా గొప్పది. భారత క్రికెట్‌ను కిర్‌స్టెన్ మరో స్థాయికి తీసుకెళ్లాడు" అని యువరాజ్ వివరించాడు.

కోచ్ ఇచ్చే భరోసా ఆటగాళ్లపై ఎంత ప్రభావం చూపుతుందో యువీ తన సొంత అనుభవంతో చెప్పాడు. "గ్యారీ ఎప్పుడూ నాతో, 'నువ్వొక గేమ్ ఛేంజర్. నా మ్యాచ్ విన్నర్ నువ్వే. నువ్వు ఎన్నిసార్లు విఫలమయ్యావన్నది నాకు అనవసరం. వెళ్లి మన కోసం మ్యాచ్ గెలిపించు' అని చెప్పేవాడు. ఈ మాటలు నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేశాయి. జట్టు, కోచ్ నాపై నమ్మకం ఉంచారని అర్థమైంది. 'నువ్వు 20-25 ఓవర్లు బ్యాటింగ్ చేస్తే ఆట స్వరూపమే మారిపోతుంది. వెళ్లి నీ సహజమైన ఆట ఆడు' అని ప్రోత్సహించేవాడు. అతను ఇచ్చిన ఆత్మవిశ్వాసంతోనే నేను స్వేచ్ఛగా ఆడగలిగాను" అని యువీ పేర్కొన్నాడు.

## మహిళల టీ20 వరల్డ్‌కప్..

# 82 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించిన ఐసీసీ

**దుబాయ్:** ఈ ఏడాది జూన్‌లో మహిళల టీ20 వరల్డ్‌కప్ జరగనున్నది. దీని కోసం ఇవాళ ఐసీసీ ప్రైజ్‌మనీ ప్రకటించింది. వరల్డ్‌కప్‌లో విజేతలకు అందజేసే ప్రైజ్‌మనీని రికార్డు స్థాయిలో పెంచేసింది. రెండు నెలల పాటు ఇంగ్లండ్, వేల్స్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం సుమారు 82 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించింది ఐసీసీ. గత ఎడిషన్‌తో పోలిస్తే సుమారు 10 శాతం ప్రైజ్‌మనీ పెంచారు. ఈసారి ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొననున్నాయి. 2024లో కేవలం 10 జట్లు మాత్రమే పాల్గొన్నాయి. జూన్ 12 నుంచి జూలై 5వ తేదీ వరకు ఏడు వేదికల్లో టోర్నీ జరగనున్నది. లార్డ్స్ మైదానంలో ఫైనల్ మ్యాచ్ ఆడుతారు. గత వరల్డ్‌కప్‌లో ప్రైజ్‌మనీ 74 కోట్లు కాగా, ఈసారి 82 కోట్లు ఇవ్వనున్నారు. వరల్డ్‌కప్ విజేతలు ఈసారి 21.8 కోట్ల ప్రైజ్‌మనీ గెలుచుకుంటారు. ఇక రన్నరప్‌కు 10 కోట్లు ఇవ్వనున్నారు. సెమీఫైనల్లోకి ఎంటరైన జట్లకు 6.29 కోట్లు ఇవ్వనున్నారు. ఇక గ్రూపు మ్యాచ్ ఆడిన ప్రతి జట్టుకు 29 లక్షలు ఇవ్వనున్నారు. ప్రతి జట్టుకు కనీసం రెండు కోట్లు దక్కే అవకాశాలు ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో పేర్కొన్నది. జూన్ 12వ తేదీన బర్మింగ్‌హామ్‌లో శ్రీలంక, ఇంగ్లండ్ మధ్య ఫస్ట్ మ్యాచ్ జరుగుతుంది. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇండియా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్ , స్కాట్‌ల్యాండ్, దక్షిణాఫ్రికా, వెస్ట్ ఇండీస్ కూడా టోర్నీలో ఉన్నాయి. 24 రోజుల్లో మొత్తం 33 మ్యాచ్‌లు ఆడనున్నారు.




## కండలు పెంచి..
# కొత్త లుక్‌లో ఎన్టీఆర్

డ్రాగన్ కోసం ఎన్టీఆర్ కసరత్తులు



**టాకీస్:** జూనియర్ ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న డ్రాగన్‌పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ న్యూ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. తాజాగా బయటకు వచ్చిన లుక్‌లో ఎన్టీఆర్ కండలు తిరిగిన దేహంతో, బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. సన్నని నడుముతో క్లాసిక్ బ్యాక్ డబుల్ బైసెప్స్ పోజ్‌లో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవర్‌ఫుల్ యాక్షన్ పాత్ర కోసం ఎన్టీఆర్ కఠినమైన ట్రైనింగ్, ప్రత్యేక డైట్‌ను ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోను షేర్ చేస్తూ ఇది కష్టపడి తెచ్చుకున్న కండలు..కొన్నవి కావు.. అని ఆయన రాసిన క్యాప్షన్ కూడా వైరల్ అవుతోంది. ఇటీవల ఎన్టీఆర్ లుక్‌పై కొంత అసంతృప్తి ఏర్పడిందని, దాని వలన షూటింగ్ నిలిచిపోయిందంటూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే దీనిపై చిత్ర నిర్మాతలు స్పష్టత ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇది కేవలం రెగ్యులర్ షెడ్యూల్ బ్రేక్ మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ అనుకున్న ప్రణాళిక ప్రకారమే కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జోర్డాన్‌లో ఒక షెడ్యూల్ పూర్తయినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ప్రాంతంలో కూడా కీలక సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలుస్తోంది.


## ఏ పర్ఫెక్ట్ మ్యాచ్ సిరీస్‌లో
## ఆకట్టుకుంటున్న సారా అర్జున్ -ఇషాన్ ఖట్టర్



**టాకీస్:** ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఒకే జంట గురించి చర్చించుకుంటోంది. అదే సారా అర్జున్ -ఇషాన్ ఖట్టర్. వీరిద్దరూ కలిసి నటించిన మైక్రో సిరీస్ 'ఏ పర్ఫెక్ట్ మ్యాచ్' ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది. కేవలం కొన్ని ఎపిసోడ్లతోనే ఈ జంట ఇంటర్నెట్‌లో మోస్ట్ ఫేవరెట్ జోడీగా మారిపోవడం విశేషం. ప్రముఖ దర్శకురాలు జోయా అక్తర్ సహకారంతో రూపొందిన ఈ సిరీస్‌లో ప్రేమకథను ఒక కొత్త కోణంలో చూపించారు. నిత్యజీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సంఘటనలను సెర్చ్ ఇంజిన్ కాన్సెప్ట్‌తో మేళవిస్తూ కథను నడిపించడం ఈ సిరీస్ ప్రత్యేకత. ఇప్పటివరకు విడుదలైన ఎపిసోడ్లు మంచి స్పందనను రాబట్టగా? ప్రతి ఎపిసోడ్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది. ముఖ్యంగా సారా -ఇషాన్ మధ్య ఉన్న నేచురల్ కెమిస్ట్రీ ఈ సిరీస్‌కు ప్రధాన బలం.

## సమ్మర్‌లో మూడు కొత్త సినిమాలు

**టాకీస్:** ఈ వేసవి వేడిలో ప్రేక్షకులకు కూల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు టాలీవుడ్‌లో చిన్న సినిమాలు సిద్ధమవుతున్నాయి. విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్స్ నుంచి ప్రేమ కథల వరకు విభిన్న జానర్లతో థియేటర్లలో సందడి చేసేందుకు కొన్ని ఆసక్తికర చిత్రాలు ఏప్రిల్ మూడో వారంలో విడుదలకు రెడీ అయ్యాయి.



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మాతగా పరిచయం అవుతున్న తొలి చిత్రం తిమ్మరాజుపల్లి టివి. 90ల నాటి నేపథ్యంలో రూపొందిన ఈ విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్ అప్పటి జీవనశైలిని, గ్రామీణ వాతావరణాన్ని గుర్తు చేసేలా ఉండబోతోంది. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దాదాపు కొత్త నటీనటులతో ఈ సినిమాను తెరకెక్కించారు. సాయితేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతుండగా, దర్శకుడు వి. మునిరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో తిరువీర్ నటిస్తున్న తాజా చిత్రం పాపం ప్రతాప్. ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట జీవితంలో కేవలం నాలుగు రోజుల్లోనే ఎదురయ్యే సమస్యల చుట్టూ కథ తిరుగుతుందని సమాచారం. దర్శకుడు ఎస్పీ దుర్గా నరేశ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అజయ్ ఘోష్, రఘుబాబు, ప్రసాద్ బెహర వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా కూడా ఏప్రిల్ 17న విడుదల కానుంది. యువ హీరో నాగశౌర్య నటించిన 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రం ఈ వారం ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు రామ్ దేశినా తెరకెక్కించిన ఈ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో హీరోయిన్‌గా విధి నటించింది. దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా చివరికి విడుదలకు సిద్ధమైంది. ఏప్రిల్ 17న థియేటర్లలో రిలీజ్ కానుండగా, యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అంశాలతో రూపొందిన ఈ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇదే రోజున 'తెరచాప' అనే మరో చిన్న సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం పెద్ద సినిమాల మధ్య చిన్న సినిమాలకు అవకాశాలు తగ్గుతున్నప్పటికీ, మంచి కథ, సహజమైన నటన ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారని మేకర్స్ నమ్ముతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, యూత్‌ను టార్గెట్ చేస్తూ ఈ సినిమాలు తెరకెక్కడం విశేషం. ఏప్రిల్ మూడో వారం థియేటర్లలో చిన్న సినిమాల సందడి మొదలవుతుండగా, వీటిలో ఏ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.



# మనసుకు నచ్చిందే చేస్తున్నా..: తమన్నా


టాకీస్: తమన్నా ఇప్పుడేం చేస్తున్నారు? పెద్దగా కనిపించడం లేదే.. అని సౌత్ ఆడియన్స్ అనుకునేలోపు... నేనొచ్చేశా అంటూ స్పెషల్ స్టేట్‌మెంట్స్ తో వార్తల్లో తళుక్కుమంటున్నారు మిల్కీబ్యూట. సినిమా పతప్ప నాకు వేరే యావ లేదంటున్నారు. కెరీర్‌లో గ్యాప్ వచ్చిన వాళ్లో, కావాలని స్పేస్ తీసుకుని మళ్లీ రీస్టార్ట్ చేసిన వాళ్లో... కెరీర్‌ని మళ్లీ ప్రారంభిస్తున్నట్టుగా ఉంది అని అంటారు. కానీ, ఇప్పుడు ఈ మాటను తమన్నా చెబుతున్నారు. సినిమా కెరీర్ స్టార్ట్ అయిన తర్వాత ఆమె ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. నేను నటించిన సినిమాలన్నీ వరుసగా రిలీజ్ అవుతున్నాయి. ఏ నటికైనా కెరీర్ స్టార్ట్ అయిన 21 ఏళ్ల తర్వాత ఇంత బిజీగా ఉండటం అదృష్టం. నేను ఆ విషయంలో చాలా లక్కీ ఫెలో... దక్షిణాది పరిశ్రమలో నాకు లభిస్తున్న ఆదరణ చూసి ఆనందంగా ఉంది. అందుకే నేను కూడా సరికొత్త కథలకు, ప్రయోగాత్మక చిత్రాలకు నో చెప్పకుండా ఓకే చేస్తున్నా అని అంటున్నారు తమన్నా. ఎప్పటికప్పుడు కెరీర్‌ని షేప్ చేసుకోవడంలో తమన్నా సూపర్ సక్సెస్ అవుతున్నారన్నది క్రిటిక్స్ మాట. తమన్నా చెప్పినట్టే రెండు దశాబ్దాలుగా ఆమెను సౌత్ ఆడియన్సే ఆదరించారు. సౌత్ ఫ్యామిలీస్‌లో నేనో మెంబర్‌ని అని మిల్కీ బ్యూటీ చెప్పడంలో తప్పేమీ లేదు అన్నది అబ్జర్వర్స్ మాట. ఓ వైపు లేడీ ఓరియంటెడ్ సినిమాలు, స్పెషల్ సాంగులు, ఓటీటీ కథలతో బంపర్ గర్ల్ అనిపించుకుంటున్నారీ లేడీ. ఆ మధ్య ప్రేమ వ్యవహారంతో కాస్త డీవియేట్ అయినట్టు అనిపించినా, ఇప్పుడు రెట్టింపు ఫోకస్‌తో కెరీర్ ని మలచుకుంటున్నారు. ఇదే కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటే గనుక, సౌత్‌లో నయన్‌కి తమన్న మంచి పోటీ అవుతారనే మాట కూడా ఉంది.

## రణబాలి సెట్స్‌లోకి అడుగుపెట్టిన
# విజయ్ దేవరకొండ, రష్మిక



**టాకీస్:** 'రణబాలి' చిత్రంతో జంటగా ప్రేక్షకుల్ని అలరించనున్నారు విజయ్ దేవరకొండ - రష్మిక. వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న ఈ సినిమాని రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కోసం విజయ్ - రష్మిక తిరిగి సెట్‌లోకి అడుగు పెట్టారు. ఈ ఇద్దరూ వైవాహిక బంధంలోకి అడుగు పెట్టాక కలిసి సెట్‌లోకి రావడం ఇదే తొలిసారి కావడంతో చిత్ర బృందం వారికి స్వాగతం పలికి.. కేక్ కట్ చేయించింది. 1854 - 1978 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని ముస్తాబు చేస్తున్నారు. విజయ్ దీంట్లో టైటిల్ పాత్ర పోషిస్తుండగా.. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక నటిస్తోంది. ఈ సినిమా సెప్టెంబరు 11న థియేటర్లలోకి రానుంది.
ఈ చిత్రానికి సంగీతం: అజయ్ - అతుల్, ఛాయాగ్రహణం: నీరవ్ షా.

## భరతవర్ష్ మూవీతో
# వస్తోన్న గోపీచంద్




**టాకీస్:** యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి. 'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతదేశాన్ని సూచిస్తుంది. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో సినిమా దేశభక్తి, చరిత్ర, మైథాలజీ అంశాలను మేళవించి రూపొందుతున్నట్టు తెలుస్తోంది. ఇండిపెండెన్స్‌కు ముందు జరిగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కథలో మైథాలజీ టచ్ కూడా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ కలయికతో సినిమా మరింత ఆసక్తికరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందట. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారని, మేకర్స్ ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. గోపీచంద్ కెరీర్‌లో ఇది ఒక టర్నింగ్ పాయింట్ మూవీ అవుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటివరకు వచ్చిన గ్లింప్స్, టైటిల్ ప్రభావం చూస్తే 'భరతవర్ష'తో ఆయన బలమైన కంబ్యాక్ ఇవ్వడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సినిమా విడుదల తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341